# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



విలేకర్లు కావలెను

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాప్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గలలో,మండలలో రిపోర్టర్లు కావలెను.

అసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :450 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12బుధవారం 11 సెప్టెంబర్ 2024

Digital Edition


## సమాజంలో తిరిగే అర్హత జగన్ కు లేదు



### హెూంమంత్రి అనిత సంచలనవ్యాఖ్యలు

ప్రజా గొంతుక డెస్క్

విజయవాడలో వరదల ముంపునకు కూటమి ప్రభుత్వమే కారణమంటూ వైసీపీ నేతలు చేసిన వ్యాఖ్యలపై ఏపీ హెూంమంత్రి వంగలపూడి అనిత మండిపడ్డారు. జగన్ రెండుసార్లు బయటకొచ్చి తమ ప్రభుత్వంపై బురద జల్లి వెల్లారనివిమర్శించారు.విజయవాడలో వరదల ముంపునకు కూటమి ప్రభుత్వమే కారణమంటూ వైసీపీ నేతలు చేసిన వ్యాఖ్యలపై ఏపీ హెూంమంత్రి వంగలపూడి అనిత మండిపడ్డారు. జగన్ రెండుసార్లు బయటకొచ్చి తమ ప్రభుత్వంపై బురద జల్లి వెల్లారని విమర్శించారు. ప్రకాశం బ్యారేజీకి పూర్తిస్థాయిలో వరద చుట్టు ముడుతుంటే, దానిని కూడా డిస్ట్రబ్ చేయడానికి, విధ్వంసం చేయడానికి జగన్, వైసీపీ నేతలు ప్రయత్నించారని మండిపడ్డారు.విశాఖపట్నంలో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో హెూంమంత్రి వంగలపూడి అనిత మాట్లాడారు. ఏపీలో విధ్వంసం సృష్టించడానికి బోట్లను, వదిలిపెట్టారని ఇరిగేషన్ అధికారులే చెబుతున్నారని తెలిపారు. పిల్లర్లను ఢీకొట్టి ప్రమాదం జరిగితే, కొన్ని వేల మంది ప్రాణాలు గాల్లో కలిసిపోయేవని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు.ఉద్దండరాయపురంలోఉన్న బోట్లు ప్రకాశం బ్యారేజికి ఎలా వచ్చాయని ప్రశ్నించారు. బోట్లు పోయాయని ఈరోజు వరకు ఎవరూ ఎందుకు ఫిర్యాదు చేయలేదని నిలదీశారు. వైసీపీ నేతలు నందిగామ సురేశ్, తలశిల రఘురాం అనుచరులకు చెందిన బోట్లతోనే ఈ కుట్రలకు పాల్పడ్డారని ఆరోపించారు. క్రిమినల్ మైండ్ ఉన్న నాయకుడు ప్రజల కోసం ఆలోచించరనడానికి ఇదే ఒక ఉదాహరణ అని పేర్కొన్నారు. జగన్ రెడ్డి ఎన్ని వేషాలు వేసినా అవి వర్కవుట్ కాలేదని విమర్శించారు. విపత్కర సమయంలో ప్రజలను ఇబ్బంది పెట్టాలని చూడటం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు.సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీకి ప్రజలు 11 సీట్లు ఇచ్చినప్పటికీ జగన్కు ఇంకా బుద్ధి రావడం లేదని వంగలపూడి అనిత విమర్శించారు. జగన్మోహన్రెడ్డిపై దేశ ద్రోహం కేసు పెట్టాలని డిమాండ్ చేశారు. సమాజంలో తిరిగే అర్హత ఆయనకు లేదని విమర్శించారు.

## యూట్యూబ్ ఛానెళ్లను తక్కువ చేసి మాట్లాడటం విడ్డూరం


ప్రజా గొంతుక డెస్క్




కాంగ్రెస్ ప్రభుత్వం మోసాలను ఎండగడుతున్నందుకే యూట్యూబ్ చానెళ్లపై సీఎం రేవంత్ రెడ్డి అక్కసు వెళ్లగక్కుతున్నారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్రావు మండిపడ్డారు. రేవంత్ రెడ్డి యూట్యూబ్ చానెళ్లను తక్కువ చేసి మాట్లాడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు హరీశ్రావు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం మోసాలను ఎండగడుతున్నందుకే యూట్యూబ్ చానెళ్లపై సీఎం రేవంత్ రెడ్డి అక్కసు వెళ్లగక్కుతున్నారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్రావు మండిపడ్డారు. రేవంత్ రెడ్డి యూట్యూబ్ చానెళ్లను తక్కువ చేసి మాట్లాడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు హరీశ్రావు తెలిపారు. జడ్చర్లలో హరీశ్రావు మీడియాతో మాట్లాడారు.య్యూట్యూబ్ ఛానెళ్లను తక్కువ చేసి మాట్లాడటం విడ్డూరం.. వారిని నమ్ముకొని అధికారంలోకి వచ్చి ఇప్పుడు విమర్శలు చేస్తున్నవు. ఇప్పుడు మీ అక్రమాలను, మాట తప్పిన తీరును, మీ మోసాలను ఎండగడుతుంటే.. యూట్యూబ్ చానెళ్లను తక్కువ చేసి మాట్లాడం చాలా విడ్డూరంగా ఉంది. రేవంత్ రెడ్డి అవసరానికి తగ్గట్టు ప్రవర్తిస్తున్నారు అని హరీశ్రావు ధ్వజమెత్తారు.ఓడ దాటెదాక ఓడ మల్లన్న ఓడ దాటినంక బోడి మల్లన్న అన్న చందంగా రేవంత్ తీరు ఉంది. ఈ యూట్యూబ్లను నమ్ముకునే గత ప్రభుత్వం మీద ఆరోపణలు చేశావు కదా..? గత ప్రభుత్వం మీద అబద్దాలు చెప్పించి అధికారంలోకి వచ్చావు కదా..? అవే యూట్యూబ్ చానెళ్లు నీ భండారాన్ని, నీ అక్రమాలను, నీ అవినీతిని, నీ డొల్ల తనాన్ని, నువ్వు మాట తప్పిన తీరును, ప్రజలకు చేసిన మోసాలను బయటపెడతుంటే ఇవాళనీవుతట్టుకోలేకపోతున్నావు. తట్టుకోలేక నీ అక్కసును యూట్యూబ్ చానెళ్లను ఎండగడుతున్నావు. నీ గురించి ప్రజలకు అర్థమైపోయింది. బిడ్డా నిన్ను గద్దె దించడానికి ఈ రాష్ట్రంలోని యూట్యూబ్ ఛానళ్ళు ఒక్కటైతయి. నీ భండారాన్ని బయట పెడుతయి జాగ్రత్త అని రేవంత్ రెడ్డిని హరీశ్రావు హెచ్చరించారు.

## గణేష్ విగ్రహాల నిమజ్జనానికి హైకోర్టు గ్రీన్ సిగ్నల్

ప్రజా గొంతుక డెస్క్




ట్యాంక్ బండ్ హుస్సేన్ సాగర్ లో గణేష్ విగ్రహాల నిమజ్జనానికి హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.. హుస్సేన్ సాగర్లో గణేష్ నిమజ్జనాలను నిషేధించాలంటూ మరోసారి హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ మేరకు ఆ పిటిషన్పై మంగళవారం విచారణ చేపట్టిన ధర్మాసనం ముందు హుస్సేన్ సాగర్లో నిమజ్జనాలు వద్దని పిటిషనర్ తన వాదనలు వినిపించారు.గతేడాది ఇచ్చిన తీర్పునే ఈసారి కొనసాగించాలని రిక్వెస్ట్ చేశారు. అదేవిధంగా 'హైడ్రా'ను కూడా ఇందులో ప్రతివాదిగా చేర్చాలని కోరారు. పూర్తి వాదనలు విన్న ధర్మాసనం 'హైడ్రా'ను ప్రతివాదిగా చేర్చేందుకు నిరాకరించింది. చివరి నిమిషంలో కోర్టు ధిక్కరణ పిటిషన్ సరికాదని కోర్టు తప్పుబట్టింది. అదేవిధంగా ఆ పిటిషనన్ను ధర్మాసనం తోసిపుచ్చింది.

## నిధుల వాటాను

### 50శాతానికి పెంచాలి

ప్రజా గొంతుక డెస్క్




కేంద్ర పన్నుల్లో రాష్ట్రాల నిధుల వాటాను 50శాతానికి పెంచాలని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఆర్థిక సంఘాన్ని కోరారు. మంగళవారం ప్రజాభవన్లో 16వ ఆర్థిక సంఘం సమావేశం జరిగింది. ఆర్థిక సంఘానికి సీఎం రేవంత్రెడ్డి రాష్ట్ర పరిస్థితిని వివరించారు. తెలంగాణను 'ఫ్యూచర్ స్టేట్గా'గా పిలుస్తున్నామన్నారు. బలమైనా పునాదులున్నా.. రాష్ట్రం ఆర్థిక సవాళ్లు ఎదుర్కొంటోందని చెప్పారు. భారీ రుణభారం రూ.6.85 లక్షల కోట్లకు చేరుకుందన్నారు.గత పదేళ్లలో మౌలిక ప్రాజెక్టులకు భారీగా అప్పులు చేశారు. ఆదాయంలో అధికంగా రుణాల చెల్లింపులకే వెచ్చించాల్సిన పరిస్థితి నెలకొంది. రుణాలు, వడ్డీ చెల్లింపులు సక్రమంగా నిర్వహించాల్సి ఉంది. నిర్వహణ సరిగా లేకపోతే రాష్ట్ర పురోగతిపై ప్రభావం పడుతుంది. రుణ సమస్య పరిష్కారానికి తగిన సహాయం, మద్దతు ఇవ్వాలి. రుణాల్ని రీస్ట్రక్చర్ చేసే అవకాశం ఇవ్వాలి. రీస్ట్రక్చర్ చేయకపోతే అదనపు ఆర్థిక సాయం చేయాలి తెలంగాణను ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దుతాం. దేశాన్ని మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మార్చడంలో మా వంతు బాధ్యత నెరవేరుస్తాం"అని సీఎం రేవంత్ తెలిపారు.

## ఏపీపై కేంద్ర ప్రభుత్వానికి చిన్న చూపు

### చంద్రబాబు ఢిల్లీ కి వెళ్లి సాయం తేవాలి

ప్రజా గొంతుక డెస్క్




ఆంధ్రప్రదేశ్ను అన్ని విధాలా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మోసం చేశారని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆరోపణలు చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఢిల్లీ వెళ్లి సాయం తేవాలని.. కాదంటే బీజేపీ నుంచి బయటకు రావాలని సూచించారు. విజయవాడలోని పాత రాజరాజేశ్వరి పేటలో(మంగళవారం) వరద ప్రభావిత ప్రాంతాల్లో షర్మిల పర్యటించారు. బాధితులను పరామర్శించి అండగా ఉంటానని షర్మిల ధైర్యం చెప్పారు.ఆంధ్రప్రదేశ్ను అన్ని విధాలా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మోసం చేశారని ఏపీ కాంగ్రెస్ ఆరోపణలు చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఢిల్లీ వెళ్లి సాయం తేవాలని.. కాదంటే బీజేపీ నుంచి బయటకు రావాలని సూచించారు. విజయవాడలోని పాత రాజరాజేశ్వరి పేటలో (మంగళవారం) వరద ప్రభావిత ప్రాంతాల్లో షర్మిల పర్యటించారు. బాధితులను పరామర్శించి అండగా ఉంటానని షర్మిల ధైర్యం చెప్పారు. వరద బాధితులను పరామర్శించి, వస్త్రాలను షర్మిల పంపిణీ చేశారు.ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ... విజయవాడలో వరద. బీభత్సం అందరం చూశామని అన్నారు. బుడమేరు ముంపుతో ఏడు లక్షల మంది ప్రభావితం అయ్యారని చెప్పారు. 50 మంది వరదలతో ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. అపారమైన ఆస్తి నష్టంతో ప్రజలు దెబ్బతిన్నారని అన్నారు. విజయవాడకు సమీపంలోనే రాజధాని అమరావతి ఉందని చెప్పారు. ఒక్క విజయవాడలో ఇంత నష్టం జరిగితే ప్రభుత్వం ఏం చేస్తోందని షర్మిల ప్రశ్నించారు. రూ.6,888 కోట్ల నష్టం జరిగిందని సీఎం చంద్రబాబు చెప్పారని గుర్తుచేశారు. కేంద్ర బృందాలు ఏపీకి వచ్చి, చూసి పరిశీలించి వెళ్లాయని.. మరీ సాయం ఎందుకు చేయలేదని షర్మిల ప్రశ్నించారు.. ఏపీపై కేంద్ర ప్రభుత్వానికి అంత చిన్న చూపు ఎందుకని షర్మిల నిలదీశారు.

## సాయి ప్రతాప్ నగర్ గణనాధుడిని దర్శించుకున్న నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోములభగత్ కుమార్

(ప్రజా గొంతుక న్యూస్) నాగార్జున సాగర్ నియోజక వర్గం ప్రతినిధి// షేక్ షాకీర్ హాలియా//





నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా లోని సాయి ప్రతాప్ నగర్ మొదటి బజారులోని గణనాధుడిని దర్శించుకున్న బి ఆర్ ఎస్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ మరియు ఆప్కాబ్ చైర్మన్ యడవెల్లి విజేందర్ రెడ్డి ,మాజీ ఎంపీటీసీ వెంకటేశ్వర్లు, మాజీ మార్కెట్ డైరెక్టర్ సురభి రాంబాబు, కో ఆప్షన్ నెంబర్ సైదులు, మొదటి వార్డ్ కౌన్సిలర్ నల్లబోతు వెంకటయ్య , హాలియ మున్సిపాలిటీ బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు వడ్డే సతీష్ రెడ్డి,గణేష్ కమిటీ సభ్యుడు లోకసాని వెంకటయ్య,బి ఆర్ ఎస్ సోషల్ మీడియా ఇన్చార్జ్ సురభి మహేష్ కుమార్,పాతనబోయిన కోటేష్ ,తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ సాయుధ పోరాట వీరనారి "చాకలి ఐలమ్మ"

చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు

వరంగల్, సెప్టెంబర్ 10 (ప్రజా గొంతుక):



తెలంగాణ ధిక్కార స్వరానికి నిలువుదట్టం మహిళా లోకానికి స్ఫూర్తిధీర వనిత తెలంగాణ సాయుధ పోరాట వీరనారి చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి సందర్భంగా హనుమకొండ న్యూ శాయంపేట లోని చాకలి ఐలమ్మ విగ్రహనికి పూలమాల వేసి నివాళులర్పించి ఆమె చేసిన సేవలను స్మరించుకున్న వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ఈ కార్యక్రమంలో శాసనమండలి వైస్ చైర్మన్ బండ ప్రకాష్, వరంగల్ ఎంపి కడియం కావ్య, వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు సత్యశారద దేవి, పి ప్రావీణ్య మరియు అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలోని దండు మల్కాపూర్ గ్రామ బస్టాండ్ ఆవరణలో రజక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ గారి 39 వ వర్ధంతి కార్యక్రమం సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన దండు మల్కాపూర్ గ్రామ మాజీ వార్డు సభ్యులు నేతాజీ యువజన సంఘం అధ్యక్షులు దేప శ్యాంసుందర్ ముదిరాజ్ ఈ కార్యక్రమంలో ముదిగొండ వేంకటేష్,పగిళ్ళ కోండయ్య,ముదిగొండ లక్ష్మయ్య,పగిళ్ళ రాజు,ముదిగొండ జంగయ్య,సిగ కృష్ణ,ఎలకరాజు లింగస్వామి, చందుపట్ల సాయి నేత,పగిళ్ళ మహేందర్ రజక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జిట్టా మరణం అభిమానులకు తీరని లోటు

జిట్టా అభిమాని మహమ్మద్ అబ్దుల్ రావుఫ్.
యాదాద్రి భువనగిరి సెప్టెంబర్ 10 ప్రజా గొంతుక ప్రతినిధి



.తెలంగాణ ఉద్యమకారుడు తెలంగాణ రాష్ట్రంలోనే తెలంగాణ ఉద్యమాన్ని భువనగిరి నియోజకవర్గంలో ఉద్యమానీ. ఉధృతం చేసి . ముందుండి పోరాడిన యోధుడు జుట్ట బాలకృష్ణ రెడ్డి మరణం అభిమానులకు తీరని లోటు అని మండల పరిధిలోని గోకారం గ్రామానికి చెందిన జిట్ట అభిమాని కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ నాయకులు మహమ్మద్ అబ్దుల్ రావూఫ్అన్నారు మంగళవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా యువజన సంఘాలను ఐక్యం చేసి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం విశేష కృషిచేసిన వ్యక్తి అని కొనియాడారు తన ఆస్తులను అమ్మి తెలంగాణ ఉద్యమం కోసం పోరాటం చేసిన ఘనత జిట్టా బాలకృష్ణ రెడ్డికే దక్కిందని అన్నారు జిట్టా రాజకీయ ఎదుగుదలను చూసి ఓర్వలేని నాయకులే జిట్టా బాలకృష్ణారెడ్డిని నిలువెల్లా మోసం చేశారని రాజకీయ మోసాన్ని భరించలేకనే జిట్టా బాలకృష్ణారెడ్డి మృతి చెందారని ఆయన తెలిపారు జిట్టా బాలకృష్ణారెడ్డి పేరును యాదాద్రి భువనగిరి జిల్లాలో ఏదైనా ప్రభుత్వ కార్యాలయానికి పెట్టాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు శాంతిస్తుందని ఆయన తెలిపారు అంతేకాకుండా గత ప్రభుత్వంలో జిట్టా బాలకృష్ణారెడ్డికి అన్యాయం జరిగిందని ఈ ప్రభుత్వంలో జిట్టా బాలకృష్ణారెడ్డి కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని ఆయన కోరారు

# పెద్దపల్లి లో వినాయక మండపాలను సందర్శించిన పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్.

ప్రజా గొంతుక న్యూస్/పెద్దపల్లి





వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన గణేశ్ మండపాల వద్ద నిర్వాహకులు నిబంధనలు పాటించాలని, అన్ని మతాల ప్రజలు ఐక్యతతో సామరస్యంగా పండుగలు జరుపుకోవాలని రామగుండం పోలీస్ కమీషనర్ ఎం శ్రీనివాస్ సూచించారు. పెద్దపల్లి జోన్ పెద్దపల్లి పట్టణ కేంద్రం జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన గణేశ్ మండపాన్ని సోమవారం రాత్రి సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించి నిర్వహకులకు పలు సూచనలు చేశారు. రామగుండం పోలీస్ కమిషనర్ పరిధిలో హెూంగార్డ్ స్థాయి అధికారులు నుండి ఉన్నత అధికారుల వరకు వినాయక చవితి రోజు నుండి వినాయక నిమజ్జనం శోభయాత్ర రోజు చివరి విగ్రహం నిమజ్జనం చేసి అందరూ క్షేమంగా ఇంటికి వెళ్లే వరకు రాత్రి పగలు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజలందరూ అన్ని మతాలవారు సామరస్యంగా ఉండి ఒకరి మతాన్ని ఒకరు గౌరవించుకుంటూ ఐక్యతతో ఉంటూ అందరు కలిసి ప్రశాంతమైన వాతావరణంలో పండుగలు జరుపుకోవాలని అన్నారు. నిమజ్జనం రోజు తీసుకోవాల్సిన నిబంధనలు, ఆంక్షలు పాటించాలని, ఏలాంటి గొడవలు, అవాంఛనీయ సంఘటనలు, ప్రమాదాలు జరగకుండా శాంతియుత వాతావరణంలో శోభయాత్ర సాగేలా పోలీసులకు సహకరించాలని కోరారు. అధికారులకు బందోబస్తు, పెట్రోలింగ్ పకడ్బందీగా నిర్వహించాలని సూచించారుఈ కార్యక్రమంలో పెద్దపల్లి డీసీపీ చేతన ఐపిఎస్., పెద్దపల్లి ఏసీపీ కృష్ణ , పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్, పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్, పెద్దపల్లి ఎస్ఐ లక్ష్మణ్ రావు పాల్గొన్నారు.

## మత్స్య సహకార సంఘం కార్మికులకు అండగా ఉంటుంది

మత్స్య సహకార సంఘం అధ్యక్షులు అనంతయ్య



కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం ముజాహిద్ పూర్ గ్రామానికి చెందిన వేముల ఎల్లయ్య అనారోగ్యంతో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న మత్స్య సహకార సంఘం సభ్యులు ఆపద సమయంలో ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం 5,000 వేలు అందించిన గ్రామ మత్స్య సహకార సంఘం అధ్యక్షులు పి.అనంతయ్య,కార్యదర్శి భీమయ్య ఆధ్వర్యంలో సంఘ సభ్యుల సమక్షంలో వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు ఆంజనేయులు,కృష్ణయ్య,రాములు, రాతి కిందిరాజు,సందని బిచ్చయ్య,ముసలిభీమయ్య కాకి బిచ్చయ్య, తదితరులు ఉన్నారు.

## కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన



నాగార్జున సాగర్ ఎమ్మెల్యే- కుందూరు జై వీర్ రెడ్డి
(ప్రజా గొంతుక న్యూస్) నాగార్జున సాగర్ నియోజక వర్గం ప్రతినిధి //షేక్ షాకీర్//

నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం నిడమనూరు మండలం నిడమనూరు పట్టణ కేంద్రంలో షాది ముబారక్%ు% కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## అంగన్వాడి కేంద్రాల్లో పోషణ్ భి పడాయి భి.

ఐసీడీఎస్ శివ్వంపేట మండల సూపర్వైజర్ సంతోష.
శివంపేట. ప్రజాగొంతుక న్యూస్, సెప్టెంబర్ 10:



మెదక్ జిల్లా. శివంపేట మండలం ప్రతి అంగన్వాడి కేంద్రాల్లో పిల్లల అభివృద్ధికి పోషణ్ భి పడాయి భి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని ఐసీడీఎస్ శివ్వంపేట మండల సూపర్వైజర్ సంతోష తెలిపారు. మంగళవారం కొంతంపల్లి అంగన్వాడి సెంటర్ లోపోషణ మాసోత్సవంలో భాగంగా రెండవ వారం అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు కథలు చెప్పడం ద్వారా వినడం, భాషా పరిజ్ఞానం, కథలోని నీతిని నేర్పించడం తదితర కార్యక్రమాలు వివరంగా చెపుతూ నేర్పిస్తున్నట్లు తెలిపారు. దీనివల్ల పిల్లలకు వినడం, మాట్లాడడం, చదివే పరిజ్ఞానం నేర్చుకుంటారని తెలిపారు. దీంతో పిల్లల్లో మేధాశక్తి, భాషా నైపుణ్యం అభివృద్ధి పిల్లలో పెరుగుతుందన్నారు. ప్రతి అంగన్వాడీ కేంద్రాల్లో టీచర్ తప్పనిసరిగా పిల్లలకు నేర్పించాలని చెప్పారు. పిల్లల ఆరోగ్యం కోసం పోషకాహారం అవసరమన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో పోషకాహారాన్ని పంపిణీ చేయడంతో పాటు మానసిక, శారీరక అభివృద్ధి, సృజనాత్మకత వెలికి తీసి ఆటపాటలతో విద్య నేర్పడం జరుగుతుందన్నారు. అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు సబిత, సులోచన మరియు తల్లులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# చర్ల మండల తెలుగు జాతి కీర్తిశిఖరం శంకరా చారి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ చర్ల మండలం




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం ఐ ఎస్ ఓ గుర్తింపు పొందిన అంతర్జాతీయ సాహితీ సాంస్కృతిక సామాజిక సేవా సంస్థ శ్రీ శ్రీ కళావేదికలో ప్రముఖులు శ్రీ శ్రీ కళావేదిక చైర్మన్ కత్తిమండ ప్రతాప్ సారధ్యంలో నిర్వహించిన ఎన్టీఆర్ తెలుగు జాతి కీర్తి కిరీటం అనే అంశం పై నిర్వహించిన కవితల పోటీలో టాప్ 10 విజేత గా నిలిచి ఎంతో మంది కవులతో పోటీ పడి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలానికి చెందిన తెలుగు ఉపన్యాసాకులు ప్రముఖ కవి తంగెళ్ళపల్లి శంకరా చారి ప్రశంస పత్రాన్ని అందుకున్నారు.వివిధ ప్రాంతల నుండి ఎంతోమంది సీనియర్ కవులతో పోటీపడి ఎన్నో సార్లు తన హవా నిరూపించినందుకు జిల్లా ప్రజలు ప్రశంసలజల్లు కురుపిస్తున్నారు.మా చర్ల మండల ప్రముఖ కవి తంగెళ్ళపల్లి శంకరా చారి అంతర్జాతీయ స్థాయిలో పేరు తెచ్చిపెడుతునందుకు ఎంతోమంది ప్రముఖులు ఆనందాన్ని వ్యక్తపరుస్తున్నారు.

## ఓదెల లో ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :



మండలంలోని ఓదెల గ్రామంలో రజక సంఘం ఆధ్వర్యంలో తొలితరం తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి మంగళవారం రోజున రజక సంఘం నాయకుడు పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో రజక సంగం అధ్యక్షులు మెడిచాలీమెల చంద్రయ్య. ఉపాధ్యక్షులు రామడుగు వెంకటేష్. సభ్యులు శతల్ల కుమార్. శతల్ల విష్ణు. శతల్ల రవి. శతల్ల శ్రీనివాస్. రామడుగు శ్రీనివాస్. మాచర్ల కిరణ్. మడికొండ కానుకమ్మా. రామడుగు శ్రీను. మడికొండ వెంకటేష్. వాడ్డురి రాయమల్లు. రెడ్డిరాజుల రాజేశం. రామడుగు రాజకుమార్. రామడుగు చెంద్రయ. శతల్ల శేఖర్. తదితరులు పాల్గొన్నారు.

# మండల పరిషత్ ప్రభుత్వ పాఠశాల ప్రారంభోత్సవం

కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి వెన్నెల గడ్డ లో గ్లాండ్ ఫార్మా లిమిటెడ్ మేనేజింగ్ ట్రస్ట్ వారి సహాయ సహకారాలతో 2 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన మండల పరిషత్ ప్రభుత్వ పాఠశాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి రిబ్బన్ కట్ చేసి మండల పరిషద్ ప్రభుత్వ పాఠశాల ను ప్రారంభించిన బీజేపీ 132 జీడిమెట్ల డివిజన్ కార్పొరేటర్ చెరుకుపల్లి తారా చంద్రారెడ్డి. ఈ కార్యక్రమం లో బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి, బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు కొరిమిళ్ల సంజీవ్ రెడ్డి, నార్లకంటి దుర్గయ్య, నార్లకంటి ప్రతాప్, కృష్ణ, బీరప్ప, బాల మల్లేష్, యశ్వంత్, మహేష్, శ్రావణ్ గౌడ్, సందీప్ గౌడ్,మహేష్ గౌడ్, మహేష్, శ్యామ్, శివ తదితరులు పాల్గొన్నారు.

# బెస్ట్ అవైలబుల్ స్కీమ్ నిధులు విడుదల చేయాలి

హన్మకొండ జిల్లా సాంఘిక సంక్షేమ అధికారికి వినతి సమర్పించినఎబిఎస్ఎఫ్, స్వేరోస్ ఇంటర్నేషనల్, బిఎస్ఎఫ్ సంఘాలుఫోటో రైటప్: వినతి సమర్పిస్తున్న దృశ్యం వరంగల్, సెప్టెంబర్ 10 (ప్రజా గొంతుక):



బిఎస్ఎఫ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కాడాపాక రాజేందర్, ఎబిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బోట్ల నరేష్ స్వేరోస్ హన్మకొండ జిల్లా అధ్యక్షుడు శనిగరపు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ... హన్మకొండ జిల్లా లోని, ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వివిధ ప్రవేట్ పాఠశాలలో ఎస్సి విద్యార్థులకు బెస్ట్ అవైలబుల్ స్కీం ద్వారా 3వ 5వ తరగతి విద్యార్థులకు లక్కీ డ్రా ద్వారా ప్రవేట్ పాఠశాలలో అడ్మిషన్ అవకాశం కల్పించిన సాంఘిక సంక్షేమ శాఖ అధికారుల అధికారులు. అట్టి ఎంపికైన బెస్ట్ అవైలబుల్ స్కీం ద్వారా విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు గత రెండు సంవత్సరాల కాలం నుండి నిధులు రాలేకపోవడంతో సంబంధిత ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారు. విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు మరియు డ్రస్సులు పంపిన విషయంలో చొరవ తీసుకోవడం లేదు కావున సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి పెండింగ్ లో ఉన్న బెస్ట్ అవైలబుల్ స్కీం నిధులు మంజూరు చేసి అర్హులైన ఎస్సీ విద్యార్థులను ఆదుకోవాల్సిందిగా కోరారు.

# విద్యార్థులకు షీ టీం పై అవగాహన సదస్సు

షీ టీం ఇన్చార్జి ఏఎస్ఐ. మల్లన్న ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి:



పెద్దపల్లి,రంగపల్లి లోని మైనార్టీ జూనియర్ కళాశాల విద్యార్థులకు షీ టీం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. అందులో భాగంగా షీ టీం ఇన్చార్జి ఏఎస్ఐ మల్లన్న మాట్లాడుతూ,, మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు ఆంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని , ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు. మరియు ఆకతాయిల నుండి ఎలా రక్షణగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో షీ టీం సిబ్బంది స్నేహాలత , సురేష్ తో పాటు భరోసా టీమ్ వారు మరియు డిహెచ్ఈ డబ్ల్యు టీమ్ వారు మరియు ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలోనే బిసిలకు సముచిత స్థానం

టిపిసిసి నాయకులు బట్టు జగన్ యాదవ్



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి :- తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల బి.సి కమిషన్ చైర్మన్ గా జీ.నిరంజన్ సభ్యులుగా రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్,రంగు బాలలక్ష్మి లు పదవి బాధ్యతలు చేపట్టిన సంధర్భంగా ఖైరతాబాద్ లోని బీసీ కమిషన్ కార్యాలయంలో టిపిసిసి నాయకులు జగన్ యాదవ్ వారిని కలసి శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు.ఈ సంధర్భంగా జగన్ యాదవ్ మాట్లాడుతూ సామజిక న్యాయానికి అత్యంత ప్రాధన్యత ఇచ్చేది కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని దానికి అనుగుణంగా బిసిలకు ప్రాధాన్యత ఇస్తుంది.కుల గణనకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని బిసి కమిషన్ ద్వార కుల గణన చేపట్టబోతుందనీ తెలిపారు.బిసిలకు ప్రధాన్యత ఇచ్చేందుకు బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ ని పీసీసీగా కాంగ్రెస్ అధిష్ఠానం ప్రకటించిందని దేశంలో కుల గణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వంతో రాహుల్ గాంధీ పోరదుతున్నారన్నారు.అదే విధంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులూ జీ.నిరంజన్,తిరుమలగిరి సురేందర్, ఉస్మానియా యూనివర్సిటీ జాయింట్ యాక్షన్ కమిటీ తెలంగాణ విద్యార్థి ఉద్యమ నాయకురాలు రంగు బాలలక్ష్మిని మునుగోడు అసెంబ్లీ సెగ్మెంట్ కు చెందిన రాపోలు జయప్రకాష్, ఎన్.ఎస్.యు.ఐ యూత్ కాంగ్రెస్, కాంగ్రెస్ పార్టీ లో వివిధ హోదాల్లో పార్టీ కోసం అనునిత్యం కష్టపడి పని చేసిన వారిని గుర్తించి బీసీ కమిషన్ సభ్యులుగా నియమించడం పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రివర్గానికి, ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. కలిసిన వారిలో టిపిసిసి ఓబీసీ ఉపధ్యక్షుడు టి రవీందర్,యూత్ కాంగ్రెస్ నాయకులూ శ్రీకాంత్ గౌడ్, రమేష్ నాయక్,రాము, రఘునందన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు మట్టి గణపతి విగ్రహాలను పూజించాలి

48 వ వార్డు కౌన్సిలర్ వెలుగు వెంకన్న

కూరగాయల మార్కెట్ లో కమిషన్ వ్యాపారస్తుల సంఘం ఆధ్వర్యంలో అన్నదానం



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని పరిరక్షించాలని 48వ వార్డు కౌన్సిలర్ వెలుగు వెంకన్న అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కూరగాయల మార్కెట్లో కిసాన్ గంజ్ కమిషన్ వ్యాపారస్తుల సంఘం ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ప్రథమ వార్షికోత్సవమును పురస్కరించుకొని మట్టి గణపతి విగ్రహం వద్ద అన్నదానం దాత బత్తిని నాగరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. పిఓపి గణపతి గ్రహాలను ఏర్పాటు చేయడం వలన పర్యావరణానికి హాని కలిగి నీటి కాలుష్యం ఏర్పడుతుందని తెలిపారు. వినాయకుని ఆశీస్సులతో ప్రతి ఒక్కరు ఆయుర్ ఆరోగ్యాలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ గంజ్ కమిషన్ వ్యాపారస్తుల సంఘం అధ్యక్షుడు గుగులోతు కాల్ రామ్, రెడ్యా నాయక్, గోగుల సతీష్, ఎం, వెంకటరెడ్డి, దొంత శైలేందర్, శ్రీనివాస్, లింగస్వామి, కట్టెల నరేష్, టి, సైదులు, గోగుల సైదులు, సతీష్, గుండ గాని శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి నివాళులర్పించిన బి ఆర్ ఎస్ వి రాష్ట్ర కార్యదర్శి ఎం డి షోయబ్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి//షేక్ షాకీర్// మిర్యాలగూడ// నల్లగొండ జిల్లా



తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా వారికివే మా ఘన నివాళు లు.నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో సాగర్ రోడ్ లో చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన బి ఆర్ ఎస్ వి రాష్ట్ర కార్యదర్శి ఎం డి షోయబ్ పాల్గొన్నారు

# వ్యవసాయ మార్కెట్ ముందు గుర్తు తెలియని మృతదేహం

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :



మంగళవారం రోజున పెద్దపెల్లి వ్యవసాయ మార్కెట్ ముందర రోడ్ పై ఒక గుర్తు తెలియని 30 నుండి 40 సంవత్సరాల మగ వ్యక్తి అనారోగ్యం కు గురై అపస్మారక స్థితిలో రోడ్ పై పడి ఉండగా అట్టి వ్యక్తిని చికిత్స కోసం 108 అంబులెన్స్ లో పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొని వెళ్లి, అక్కడ నుండి కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా, చికిత్స పొందుతూ కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రి లో చనిపోయాడు, మృతిని శవము కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీ నందు భద్రపరచనైనది గుర్తించిన వారు పెద్దపల్లి పోలీస్ స్టేషన్ లో గాని ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.ఎస్సై, పెద్దపల్లి : 8712656506, 8712656507.

# వెన్నెలగడ్డ లో పర్యటించిన కార్పొరేటర్ చెరుకుపల్లి తారా చంద్రారెడ్డి.

కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి వెన్నెలగడ్డ లో దుర్వాసన,గుర్రపు డెక్క, రోడ్డు సమస్యలతో ఇబ్బంది పడుతున్నామని స్థానికులు తెలియజేయడంతో అక్కడికి వెళ్లి స్థానికులతో కలిసి పర్యటించి స్థానికులను సమస్యల యొక్క వివరాలను అడిగి తెలుసుకొని సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను కోరిన బీజేపీ 132 జీడిమెట్ల డివిజన్ కార్పొరేటర్ చెరుకుపల్లి తారా చంద్రారెడ్డి .ఈ కార్యక్రమం లో బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి,బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు కోర్మిల్ల సంజీవ్ రెడ్డి,నార్లకంటి దుర్గయ్య,నార్లకంటి ప్రతాప్,కృష్ణ,బీరప్ప,బాల మల్లేష్,యశ్వంత్,మహేష్,శ్రావణ్ గౌడ్,సందీప్ గౌడ్,మహేష్ గౌడ్,మహేష్,శ్యామ్,శివ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి// షేక్ షాకీర్// నల్లగొండ జిల్లా



తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ 39 వర్ధంతి నల్లగొండ పట్టణ కేంద్రంలో ఐద్వా ఆధ్వర్యంలో జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఐద్వాజిల్లా ఉపాధ్యక్షురాలు,తుమ్మల పద్మ పట్టణ కార్యదర్శి భూతం అరుణ కుమారి మాట్లాడుతూ.వీరనారి ఐలమ్మ తెలంగాణలో భూస్వాములు ,పటేల్, పట్వారిలకు దీటుగా నిలబడింది ఆత్మగౌరాన్ని పోరాట రణ నినాదాన్ని వినిపించింది దొరలను గడీల నుంచి వూరి కించిన వీర వనిత. రజాకార్ల గుండెల్లో గుబులు పుట్టించిన ధీర వనిత. చిట్యాల చాకలి. ఐలమ్మ భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన.గొప్ప వనిత గకొనసాగింపు తెలంగాణ సాయుధ పోరాటం చేసి పేదలకు 4 వేల ఎకరాల భూమిని పంచిన వీరనారి చాకలి ఐలమ్మ గారి జీవితం ఎంతోమందికి ఆదర్శం స్ఫూర్తిదాయకం.వారి స్ఫూర్తితో ప్రతి మహిళ ఒక యోధురాలిగా ఈ సమాజంలో ఎదగాలని అన్నారు కులమతాలకతీతంగా ప్రాంతీయ విభేదాలు లేకుండా పేద ప్రజల కోసం నిత్యం పోరాడే వారు.వారి మార్గంలోని ప్రతి ఒక్కరు నడుచుకొని కులమత ప్రాంతీయ భేదాలు లేకుండా పేద ప్రజల సంక్షేమం కోసం కృషి చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు లక్ష్మి, బుచ్చమ్మ, ఇందిరా, స్వరూప, క్రాంతి, మమత, తదితరులు పాల్గొన్నారు.

# ఫిరాయింపులపై హరీశ్ సుద్దపూస ముచ్చట్లు

పదేండ్లు ప్రజాస్వామ్యాన్ని చెరబట్టి.. ఇప్పుడు నీతులా....?

కాంగ్రెస్ పార్టీ బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి అచ్చంపేట :- పార్టీ ఫిరాయింపులపై బీఆర్ఎస్? నేత హరీశ్ రావు సుద్దపూస ముచ్చట్లు చెప్తున్నారని కాంగ్రెస్ పార్టీ బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్ ఫైర్ అయ్యారు. మంగళవారం ఆయన మీడియాకు ఒక ప్రకటనలో తెలిపారు.పార్టీ ఫిరాయింపులపైన హైకోర్టు తీర్పును గౌరవిస్తామని, దీనిపై స్పీకర్ కచ్చితమైన నిర్ణయం తీసుకుంటారని అయన అన్నారు. అయితే తెలంగాణలో పదేండ్ల పాటు ప్రజాస్వామ్యాన్ని చెరబట్టి హరీశ్ ఇప్పుడు నీతులు బోధిస్తున్నాడని అయన మండిపడ్డారు. రాజ్యాంగాన్ని అపహాస్యం చేసిన మామా, అల్లుడు ఇప్పుడు వేమన శతకాలు వల్లెవేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్ దుయ్యబట్టారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేలను సంతలో పశువుల్లా బేరసారాలు చేసిన హరీశ్ రావుకు ఇప్పుడు ప్రజాస్వామ్యం, రాజ్యాంగం గుర్తుకు వచ్చిందా అని ప్రశ్నించారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేల ఇండ్లకు వెళ్లి ప్రలోభాలు పెట్టి, బెదిరించి బీఆర్ఎస్ లో చేర్చుకున్న రోజులను హరీశ్ రావు మర్చిపోయినట్లున్నాడని అయన అన్నారు. రాజ్ భవన్ లో ప్రతిపక్ష ఎమ్మెల్యేల చేత మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేయించినప్పుడు రాజ్యాంగ స్ఫూర్తి ఎటు పోయిందని నిలదీశారు. అప్రజాస్వామ్యం అంటు ఇప్పుడు గగ్గోలు పెడుతున్న హరీశ్.. అప్పుడు మీ మామ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుంటే ఏం చేశావని ప్రశ్నించారు. రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీల గొంతు కోస్తుంటే చప్పట్లు కొట్టింది నువ్వు కాదా అని మండిపడ్డారు. అక్రమ కేసులు పెట్టి వేధిస్తుంటే వెకిలి నవ్వులు నవ్వింది నువ్వు కాదా హరీశ్.. సిగ్గు, లజ్జా లేకుండా పార్టీ ఫిరాయింపుల గురించి, కోర్టు తీర్పుల గురించి మాట్లాడుతావా అని ఫైర్ అయ్యారు. ఉప ఎన్నికలు వస్తాయని ఆనందపడుతున్నవా.. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పినా నీకు, నీ మామకు సిగ్గు రాలేదా అని అన్నారు. మళ్లీ నీకు ఉప ఎన్నికలు కావాలా.. తెలంగాణ ప్రజలు మరోసారి కర్రు కాల్చివాత పెట్టారు జాగ్రత్త అంటూ కాంగ్రెస్ పార్టీ బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్ హెచ్చరించారు.

# సోలార్ విద్యుత్ పైలట్ ప్రాజెక్టుగా కొండారెడ్డిపల్లి

## టీజిఎస్‌పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ అలీ ఫరూఖీ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-





సోలార్ విద్యుత్ పైలట్ ప్రాజెక్టుగా కొండారెడ్డిపల్లి టీజిఎస్‌పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ అలీ ఫరూఖీ కొండా రెడ్డి పల్లి గ్రామాన్ని పూర్తిగా సోలార్ విద్యుత్ గ్రామంగా తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు.కొండారెడ్డిపల్లి లోని 33 /11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ లో మొక్కలు నాటిన విద్యుత్ శాఖ సిఎండి ముషారఫ్ అలీ ఫరూఖీ, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మంగళవారం నాగర్ కర్నూలు జిల్లా వంగూరు మండలంలోని కొండారెడ్డిపల్లెలో సోలార్ విద్యుత్ పైలట్ ప్రాజెక్టు ద్వారా సోలార్ విద్యుత్ ప్లాంట్లు నెలకొల్పాలి గృహ, వాణిజ్య విద్యుత్ అవసరాలతో పాటు రైతులకు ఉచితంగా సోలార్ పంప్ సెట్‌లు అందించాలనే ప్రణాళిక రూపొందించనున్నట్లు రాష్ట్ర విద్యుత్ శాఖ సిఎండి ముషారఫ్ అలీ ఫరూఖీ, తెలిపారు. సోలార్ విద్యుత్ పైలట్ ప్రాజెక్టు పరిశీలనలో భాగంగా, జిల్లా కలెక్టర్ బాదవత్ సంతోష్, అధికారులతో కలిసి సిఎండి ముషారఫ్ అలీ ఫరూఖీ, కొండారెడ్డిపల్లెలో పైలట్ ప్రాజెక్టు చేపట్టేందుకు అవసరమైన కార్యచరణ ప్రణాళికను గ్రామంలో అధికారులు గ్రామ ప్రజలతో చర్చించారు. అనంతరం ఆయన కొండారెడ్డిపల్లి గ్రామంలోని ప్రజలు రైతుల అభిప్రాయాలను ఆయన సేకరించారు. గ్రామస్తులు సౌర విద్యుత్ కు సంబంధించిన సందేహాలను విద్యుత్ శాఖ సిఎండి ముషారఫ్ అలీ ఫరూఖీ, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ దృష్టికి తీసుకురాగా అధికారులు వారి సందేహాలను నివృత్తి చేశారు.ఈ సందర్భంగా కొండా రెడ్డి పల్లి 33/11 కె.వి. సబ్ స్టేషన్ లో నిర్వహించిన విద్యుత్ శాఖ సమీక్ష సమావేశం లో రాష్ట్ర విద్యుత్ శాఖ సీఎండి ముషారఫ్ అలీ ఫారూఖి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం సోలార్ విద్యుత్ ను వినియోగించుకునే ప్రయత్నంలో భాగంగా, గ్రామాలుగా సోలార్ విద్యుత్ కు మార్చే ప్రయత్నంలో పైలెట్ ప్రాజెక్టు కింద రెండు గ్రామాలను ఎంపిక చేసినట్లు, మొదటిది ముఖ్యమంత్రి స్వగ్రామమైన కొండారెడ్డిపల్లి గ్రామం, రెండవ గ్రామాన్ని ఖమ్మం జిల్లాలో గుర్తించామని తెలిపారు. దీని కొరకు గ్రామంలో వారం రోజుల పాటు సోలార్ విద్యుత్కు సంబంధించిన బృందాలు పర్యటిస్తాయని, రైతులను, గ్రామస్తులను,వ్యాపారస్తులను కలిసి వారి యొక్క అభిప్రాయాలను సేకరించనున్నట్లు,వారికి గ్రామస్తులు సహకరించాలని కోరారు. సోలార్ విద్యుత్తు ఏర్పాటు చేయడం కోసం అధ్యయన బృందాలు గ్రామాల్లో పర్యటించి అవగాహన కలిగిస్తాయని తెలిపారు.సోలార్ విద్యుదీకరణగా మారునున్న కొండారెడ్డి పల్లి గ్రామం,నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూనాగర్ కర్నూలు జిల్లా కొండారెడ్డిపల్లి గ్రామంలో పైలెట్ ప్రాజెక్టు ద్వారా ఏర్పాటు చేయనున్న సోలార్ విద్యుత్ ద్వారా గ్రామంలోని ప్రతి ఇల్లు, వ్యవసాయ పొలాలు, వాణిజ్య అవసరాల కోసం వినియోగించే విద్యుత్ సరఫరాను సోలార్ ద్వారా వినియోగించేల ప్రథమంగా కొండారెడ్డి పల్లెలో ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. దీని ద్వారా భవిష్యత్తులో రైతులకు విద్యుత్ సమస్యలు ఎదురుకాకుండా చూడవచ్చని, నాణ్యమైన విద్యుత్తును పొందవచ్చని ఆయన అన్నారు. సోలార్ విద్యుత్ వినియోగాన్ని విస్తృతం చేయడంలో భాగంగా గ్రామంలో ప్రతి ఒక్కరికి ఈ అంశంపై పూర్తిస్థాయి లో అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.అనంతరం విద్యుత్ శాఖ సిఎండి ముషారఫ్ అలీ ఫరూఖీ, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ కొండారెడ్డిపల్లి గ్రామంలో పర్యటించి వ్యాపారస్తులు లక్ష్మమ్మ తో మాట్లాడిన సిఎండి సోలార్ విద్యుత్ వినియోగించడం ద్వారా అనేక లాభాలు ఉన్నాయనీ తెలిపారు .రైతు లింగయ్య కు సోలార్ విద్యుత్ వల్ల కలిగే ఉపయోగాలు,మరియు ఇతర ఆదాయ మార్గాలను వివరించారు. గ్రామ మహిళ జ్యోతి మహిళా సంఘం సభ్యురాలు లచ్చమ్మ ను గృహ అవసరాలకు సరిపడా విద్యుత్ సూర్యుని ఎండ ద్వారా తయారు చేసుకోవచ్చని, మిగులు విద్యుత్ ను ప్రభుత్వానికి అమ్ముకోవచ్చని ఆమెకు వివరించారు. అనంతరం ఊరి బయట వ్యవసాయ పొలంలోని ట్రాన్స్ఫార్మర్ దగ్గరకు వెళ్లి పరిశీలించి దగ్గర లోని యువ రైతు కుమార్ ను పలకరించి లో వోల్టేజ్ సమస్యలు ఏమైనా ఉన్నాయా, కరెంటు నిరంతరాయంగా అందుబాటులో ఉన్నదా అని అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ శాఖ సిఎండి ముషారఫ్ అలీ ఫరూఖీ, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్. కల్వకుర్తి తహసిల్దార్ ఆఫీస్ లో సంబంధిత శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడుతూ కొండారెడ్డిపల్లి గ్రామంలోని గృహ అవసరాలకు సంబంధించి 499 సర్వీస్ కనెక్షన్లు ఉన్నాయని, వాణిజ్య అవసరాలకు సంబంధించి 66 సర్వీస్ కనెక్షన్లు, పరిశ్రమలకు సంబంధించి 10 సర్వీస్ కనెక్షన్లు, వ్యవసాయ కనెక్షన్లు 867 ఉన్నాయని, విద్యుత్ దీపాలకు సంబంధించి ఏడు కనెక్షన్లు ఉన్నాయని, విద్యకు సంబంధించి రెండు కనెక్షన్లు ఉన్నాయని వీటన్నిటికీ కావాల్సిన ఓల్టేజ్. దానికి తగ్గ ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అధికారులకు సూచించారు. దసరా నాటికి సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో రెడ్ కో మేనేజింగ్ డైరెక్టర్ అనిలా, సెర్ఫ్ డైరెక్టర్ కృష్ణ, డైరెక్టర్ రాములు, అదనపు కలెక్టర్ దేవ సహాయం, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ జివి రమేష్, వివిధ శాఖల అధికారులు వంగూరు మాజీ జెడ్పీటిసి కెవియన్ రెడ్డి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ పోరాట స్ఫూర్తికి ప్రతీక వీర వనిత చాకలి ఐలమ్మ

అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :



తెలంగాణ పోరాట స్ఫూర్తికి ప్రత్యేకగా వీరవనిత చాకలి ఐలమ్మ నిలుస్తుందని అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ అన్నారు.మంగళవారం అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ,చాకలి ఐలమ్మ మహిళా శక్తికి ప్రతీక అని, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం చేసి వీర వనితగా చరిత్రలో నిలిచి పోయారని, అటువంటి వీరవనితను స్మరించు కోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.సంఘ సేవకురాలుగా, భూమి, భుక్తి కోసం, సాయుధ రైతాంగ పోరాటంలో ప్రదర్శించిన పోరాట పటిమ స్ఫూర్తిదాయకం అని, ప్రతి ఒక్కరికి స్ఫూర్తిగా నిలిచారని, ఆమె ఆశయాలను నేటి తరం వారు కొనసాగించా లని తెలిపారు. ప్రజలు గురవుతున్న ఇబ్బందులకు వ్యతిరేకంగా, సమాజహితం కొరకు పోరాడిన మహనీయుల స్ఫూర్తి, వారి త్యాగాలు, గొప్పతనం ప్రజలకు తెలిసేందుకు రాష్ట్ర ప్రభుత్వం మహనీయుల జయంతి, వర్ధంతిని అధికారికంగా నిర్వహిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి అనిల్ కుమార్, రజక సంఘ నాయకులు,జిల్లా అధికారులు, బి.సి. కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# సీకేఎం ప్రభుత్వ కళాశాలలో ఎన్సిసి విద్యార్థుల "ఎంపిక ప్రక్రియ"

పిన్సిపాల్ డాక్టర్ జి శశిధర్ రావు ఫోటో రైటప్: ఎంపిక ప్రక్రియలో భాగంగా దృశ్యం

వరంగల్, సెప్టెంబర్ 10 (ప్రజా గొంతుక):



సీకేఎం గవర్నమెంట్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు మంగళవారం పదవ బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కర్నాల్ రామదురై ఆదేశాల మేరకు ఎన్సిసి ప్రవేశాల ఎంపిక జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి శశిధర్ రావు హాజరై విద్యార్థులను ఉద్దేశించి ఎన్సిసి లో సీటు సంపాదించడం ద్వారా ముఖ్యంగా మానసిక దృఢత్వం మరియు శారీరక దృఢత్వం మెరుగుపడి చదువు మీద ధ్యాస పెడతారని అలాగే బి మరియు సి సర్టిఫికెట్ ఎన్సిసి ద్వారా పొందడం వలన మీరు పోలీస్ వ్యవస్థకు సంబంధించిన బిఎస్ఎఫ్, సిఆర్పిఎఫ్, సిఐఎస్ఎఫ్, ఏ ఆర్, ఎన్ ఎస్ జి, ఎస్ ఎస్ బి వివిధ కాంపిటీటివ్ ఎగ్జామ్స్ లో ప్రత్యేక రిజర్వేషన్లు ఉంటాయని ఆర్మీలో అయితే రాత పరీక్ష లేకుండానే ఉద్యోగాలు పొందవచ్చని కాబట్టి మీ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని కళాశాలకు విధిగా వచ్చి ఎన్సిసి లో జరిగే కార్యక్రమాలకు హాజరు కావలసిందిగా విద్యార్థులకు చెప్పడం జరిగింది. ఈ ఎన్సిసి ఎంపిక ప్రక్రియలో భాగంగా 100 మంది విద్యార్థులు హాజరు కాగా అందులో 42 మందిని సెలెక్ట్ చేయడం జరిగింది. వీరికి రన్నింగ్, ఫిజికల్ టెస్ట్ మరియు రాత పరీక్ష ద్వారా స్క్రీనింగ్ చేసి ఎంపిక చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ధర్మారెడ్డి, లైబ్రరీ అనిల్, కెప్టెన్ డాక్టర్ పి సతీష్ కుమార్, సూపరిండెంట్ శ్రీనివాస్, పదవ బెటాలియన్ బిహెచ్ఎం ప్రదీప్ మానే, హవల్దార్ భాష, హవల్దార్ డీజీ కుమార్ మరియు సీనియర్ క్యాడెట్స్ సూర్య, ఉదయ్, నిహిత్, సాయి, భాను తదితరులు పాల్గొన్నారు.

# అంతర్గాం, రామగిరి మండలాల్లోని భూసేకరణ సమస్యల క్షేత్రస్థాయిలో పరిశీలించిన...

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :





భూ సేకరణ పై వచ్చే అభ్యంతరాలను పారదర్శకంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సింగరేణి, ఎన్టిపిసి భూ సేకరణ అంశంలో ఉన్న ఇబ్బందులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అంతర్గాం మండలం మొగల్ పహాడ్ గ్రామంలో ఎన్టిపిసి సంస్థ యాష్ పౌండ్ నిర్మాణానికి అవసరమైన 606 ఎకరాలను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. భూ సేకరణ పై రైతుల నుంచి వస్తున్న అభ్యంతరాలను పారదర్శకంగా పరిష్కరించాలని, అభ్యంతరాల పై పూర్తిస్థాయిలో విచారణ జరపాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అనంతరం రామగిరి మండలంలోని సుందిళ్ల గ్రామంలో సింగరేణి భూసేకరణ సంస్థ సంబంధించి పెండింగ్ ఉన్న ప్రాంతాన్ని జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి పరిశీలించారు.సింగరేణి కోసం ఆర్జి1 లో 49 ఎకరాల పట్టా భూమి సేకరించాల్సి ఉందని, ఇదే గ్రామంలో ఉన్న 269 ఎకరాల ప్రభుత్వ సింగరేణికు లిజ్ ఇచ్చామని తెలిపారు. ఈ భూముల్లో పొజిషన్ లో ఉంటూ సాగు చేసుకుంటున్నట్లు కొందరు రైతులు అందించిన దరఖాస్తుల మేరకు ఎంజాయ్మెంట్ సర్వేను కలెక్టర్ ఆదేశించారు. ఈ ఎంజాయ్మెంట్ సర్వే క్షేత్రస్థాయిలో కట్టుదిట్టంగా నిర్వహించి వాటి ఫలితాలు నోటీసు బోర్డుపై అతికించాలని, దానిపై కూడా ఏదైనా అభ్యంతరాలు ఉంటే స్వీకరించి పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి గంగయ్య, మందని రెవెన్యూ డివిజన్ అధికారి వి.హనుమా నాయక్, అంతర్గం తహసిల్దార్ రమేష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రజక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి

ప్రజా గొంతుకు న్యూస్ చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ ఆవరణంలో తెలంగాణ సాయుధ పోరాట వీరనారి చాకలి ఐలమ్మ 39వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా తెలంగాణ సాయుధ పోరాట వీరనారి ఐలమ్మ చేసిన సేవలను కొనియాడారు. ఆమెను స్ఫూర్తిగా భవిష్యత్తు తరాలు తీసుకోవాలని అన్నారు ఐలమ్మ వర్ధంతి జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సింగిల్ విండో చైర్మన్ చింత దామోదర్ రెడ్డి మాజీ జెడ్పీటిసి పెద్దింటి బుచ్చిరెడ్డి చౌటుప్పల్ మున్సి పల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు సుర్వి నరసింహ గౌడ్ పాల్గొని నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రజక సభ్యులు బాతరాజు యాదగిరి బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఢిల్లీ మాధవరెడ్డి రజక సంఘం మండల ప్రధాన కార్యదర్శి సామకూర యాదయ్య మలిగే నరసింహ జంగయ్య కృష్ణ బాలకృష్ణ బాతరాజు వెంకటయ్య సామకూర నర్సింగ్ కృష్ణ కానుగు శేఖర్ సతీష్ శివకుమార్ బాతరాజు ధనుంజయ రావుల ముత్యాలు కేతరాజు మహేష్ మలిగే ఫకీరు బాలరాజు జంగయ్య బాతురాజు అశోకు పెద్ద లింగస్వామి పెద్ద నరసింహ వెంకటేశం బస్వమయ్య మధు రాజు కానుగు పాండు బాతరాజు ముత్యాలు వెంకటయ్య నాగరాజు వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# డీ అడిక్షన్ సెంటర్ ను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అక్టోబర్ నాటికి అభివృద్ధి పనులను పూర్తిగా గ్రౌండ్ చేయాలి రూడా ఏర్పాటుకు సాధ్యాసాధ్యాల పై నివేదిక రూపకల్పన ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి:



గోదావరిఖని లోని జనరల్ ఆసుపత్రిలో మత్తు పదార్థాలకు బానిసైనా వారికి విముక్తి కలిగించేందుకు ఏర్పాటు చేసిన 10 పడకల డీ –అడిక్షన్ సెంటర్ ను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగుండం నగర కార్పొరేషన్ పరిధిలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ తో కలిసి విస్తృతంగా పర్యటించారు. రామగుండం లోనే సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ రికార్డులను పరిశీలించారు. భవిత సెంటర్ ను కలెక్టర్ సందర్శించి దివ్యాంగ పిల్లలకు అందుతున్న సేవల వివరాలను తెలుసుకున్నారు.గోదావరిఖని లోని జనరల్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన 10 పడకల డీ అడిక్షన్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించి, అక్కడ అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. మత్తు పదార్థాలకు బానిసనిలైన వారికి 15 రోజుల పాటు ప్రత్యేకంగా చికిత్స చేసి ఆ మత్తు నుంచి శాశ్వత విముక్తి కలిగేలా చికిత్స అందించడం జరుగుతుందని , దీనిని అవసరమైన వారు పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.అనంతరం రామగుండం పురపాలక కార్యాలయంలో టీ.యూ.ఎఫ్.ఐ.డి.సి ద్వారా 100 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులు, అమృత్ 2.0 క్రింద చేపట్టిన పనుల పురోగతి పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.నగరంలో ప్రారంభమైన సెంట్రల్ లైటింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కలెక్టర్ పేర్కొన్నారు. రోడ్లు , డ్రైయిన్ల , జంక్షన్ ల అభివృద్ధి మొదలగు పనులను అక్టోబర్ నాటికి గ్రౌండ్ చేయాలని కలెక్టర్ సూచించారు.అమృత్ 2.0 క్రింద శంకుస్థాపన జరిగిన పనులు త్వరితగతిన క్షేత్రస్థాయిలో ప్రారంభించాలని కలెక్టర్ పేర్కొన్నారు. రామగుండం నగరపాలక సంస్థ పన్నుల వసూలు మరింత మెరుగు పర్చుకోవాలని కలెక్టర్ సూచించారు. కార్పొరేషన్ పరిధిలోని అనుమతి లేని నిర్మాణాలను గుర్తించి నివేదిక సిద్ధం చేయాలని, చట్ట ప్రకారం వాటిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. రామగుండం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఏర్పాటుకు గల అవకాశాలపై చర్చించిన కలెక్టర్ దీని సాధ్యసాధ్యాల పై నివేదిక అందించాలని సూచించారు. ఈ పర్యటనలు జిల్లా కలెక్టర్ వెంట రామగుండం మున్సిపల్ కమిషనర్, సీఈ శివానంద, గోదావరిఖని జనరల్ ఆస్పత్రి ప్రిన్సిపాల్ డాక్టర్ హిమబిందు సింగ్, జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్ , సిడిపీఓ అలేఖ్య, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జపాన్ దేశంలోఉద్యోగం సాధించిన శిరీషకుఆర్థిక

# సహాయం అందించిన...

## గద్వాలసోషల్,రెస్పాన్సిబిలిటీ టీం సభ్యులు.

ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జోగులాంబ గద్వాల జిల్లా.



నిజామాబాద్ జిల్లాటౌన్ లోఅద్దెఇంటిలోనివాసంఉంటున్న సుజాత కు ఇద్దరు కూతుళ్లు.వారిది నిరుపేదకుటుంబం. పెద్ద కూతురుశిరీష అతి కష్టంతో(జిఎన్ఎమ్) నర్సింగ్ పూర్తి చేసింది. ఎంతో కష్టపడి చదివి ఇంటర్వ్యూ లొ సెలెక్ట్ అయి జపాన్ దేశంలో ఉద్యోగానికి ఎంపిక కావడం జరిగింది. కానీ ఆ దేశానికి వెళ్లాలంటే జపనీష్ లాంగ్వేజ్ పై ట్రైనింగ్ అవసరమని దానికై కోచింగ్ ఫీజు రూ 150000/– రూపాయలు అవసరమని అలాగే ఆ దేశానికి,వెళ్లాలంటే,కూడాడ్డబ్బు,అవసరమనీముందేఆర్థిక,పరిస్థితితో కొట్టుమిట్టాడుతున్నకుటుంబ నేపథ్యంలోఉన్న వారు ఆర్థిక సహాయం కోసం గద్వాల సోషల్ రెస్పాన్సిబిలిటీ,టీంసభ్యులనుఆశ్రయించగా, టీం సభ్యులు సామాజిక బాధ్యతగా భావించి, శిరీషకుటుంబసభ్యులకు, పాత కలెక్టర్ ఆఫీస్ నందుమాటీమ్ సభ్యుల చేతుల మీదుగా రూ 30000/– రూపాయలు అందజేయడం జరిగింద నీ టి ఎస్ ఎస్ పి డి సి ఎల్ ఆఫీస్ సీనియర్ అసిస్టెంట్,అశోక్,న్యూస్,టుడేకుతెలియజేశారు. ఈ కార్యక్రమంలో షావుకారినరసింహులు, ఆనంద్, ఈశ్వర్,నర్మద, అనిల్, టి ఎస్ ఎస్ పి డి సిఎల్ఆఫీస్,సిబ్బంది తదితరులుపాల్గొన్నారు

## సాయిరాం యూత్ గణపతి దగ్గర ప్రత్యేక పూజలు

యాదాద్రి భువనగిరి సెప్టెంబర్ 10 ప్రజా గొంతుక ప్రతినిధి



యాదాద్రి భువనగిరి జిల్లాలోని.రామన్నపేట మండలం నీర్నెముల గ్రామంలో సాయి బాబా మందిరంలో సాయిరాం యూత్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణపతి విగ్రహం వద్ద విగ్రహ విగ్రహ ధాత చిప్పలపల్లి ఉపేందర్ కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ ప్రజలు,రైతులు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలంటూ వేడుకున్నారు. నిత్యం ప్రత్యేకపూజలు జరిగేలా నిర్వాహకులు ఎప్పటికప్పుడు ఒక ప్రణాళిక ప్రకారం వ్యవహారించాలని సూచించరు.ఈ కార్యక్రమంలో భక్తులు ముత్యాల రమేష్, నోముల విష్ణు, నోముల కృష్ణ, నోముల యాదగిరి,ముత్యాల శివ కుమార్,చిప్పలపల్లి పరశు రాములు,నోముల శివ కుమార్, చిప్పలపల్లి సంతోష్ తదితర భక్తులు పాల్గొన్నారు.

# వీర వనిత చాకలి ఐలమ్మకు నివాళు లర్పించిన రజక సంఘం నాయకులు..

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి:



పెద్దపల్లి పట్టణంలోని, తిలక్ నగర్ లో, చాకలి ఐలమ్మ విగ్రహానికి, పూలమాలలు వేసి, కొబ్బరికాయలు కొట్టి, నివాళు లర్పించిన, ప్రజా ప్రతినిధులు, కుల సంఘ నాయకులు, అనంతరం బొడ్డుపల్లి శ్రీనివాస్, తాడూరి శ్రీమన్, భూషణ వేణు సురేష్ గౌడ్, మాట్లాడుతూ, భూమికోసం, భూక్తి కోసం, విముక్తి కోసం, పోరాటం చేసిన, గొప్ప తెలంగాణ యోధురాలు, చాకలి ఐలమ్మ, నిజం దేశముఖలదోని పోరాటం చేసిన, వీర వనిత చాకలి ఐలమ్మ, హైదరాబాదు ట్యాంక్బండ్ పైన, ఏర్పాటు చేయాలని, ముఖ్యమంత్రి, రేవంత్ రెడ్డి కి విజ్ఞప్తిచేనది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ భూత గడ్డ సంపత్, సీనియర్ జర్నలిస్ట్, నరేంద్ర చారి. భీమజీ సురేందర్, రజక సంఘం నాయకులు, బొడ్డుపల్లి అశోక్, దొడ్డుపల్లి జగదీష్, గుడికందుల మల్లయ్య, కంది మారయ్య, పవనూరి లక్ష్మణ్, రాచమల్ల సతీష్, బొడ్డుపల్లి కృష్ణ, రమేష్, కుమారస్వామి, గుడికందుల శ్రీనివాస్, బొడ్డుపల్లి లక్ష్మణ్, సంపత్, ఎల్లబదారం మొగిలి, చిట్టి శ్రీనివాస్,ముక్కరలక్ష్మయ్య,శ్రీనివాస్, రాజేశం తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ

భూమి కోసం,భూక్తి కోసం వెట్టిచాకిరీ విముక్తి కోసం రజాకార్ల పై పోరాటం చేసిన గొప్ప నారిమని ఐలమ్మ జిల్లా రజక సంఘం ప్రధాన కార్యదర్శి మోత్కూర్ వెంకటేష్



కుల్కచర్ల, ప్రజా గొంతుక న్యూస్ : వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయం ముందు తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 39వ వర్ధంతిని స్థానిక రజక సంఘం మండల అధ్యక్షులు రాములు,జిల్లా ప్రధాన కార్యదర్శి మోత్కూర్ వెంకటేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమి కోసం, భూక్తి కోసం వెట్టిచాకిరీ విముక్తి కోసం రజాకార్ల పై పోరాటం చేసిన గొప్ప నారిమని ఐలమ్మ అన్నారు.తెలంగాణ సాయుధ పోరాట వీర వనిత,సబ్బండ జాతి వర్గాల ఆత్మగౌరవ ప్రతీక,బహుజన ముద్దు బిడ్డ,చాకలి చిట్యాల ఐలమ్మ ,39వ వర్ధంతి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులు సొసైటీ చైర్మన్ కానుకం మొగులయ్య,రైస్ మిల్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొలుసని శ్రీధర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బిఎస్ ఆంజనేయులు మాజీ ఎంపీపీ పరమటి అంజిలయ్య గౌడ్,బిజెపి జిల్లా నాయకులు కాటన్ పల్లి ఆంజనేయులు,మాజీ ఎంపీటీసీ చిలిమిల్ల ఆనందం,బొంరెడ్డిపల్లి మాజీ సర్పంచ్ చాకలి ఆంజనేయులు,మాజీ సర్పంచ్ జోగు వెంకటయ్య గౌడ్,బిజెపి జిల్లా నాయకులు గదే మహేపాల్, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు చిలిమిల్ల చంద్రలింగం,బారాస పార్టీ జిల్లా నాయకులు గుండుమూల నరసింహులు,మాజీ కో ఆప్షన్ సభ్యులు జలీల్,ఘనపూర్ రాంచెంద్రయ్య,డైరెక్టర్ కొండయ్య, దళిత సంఘం నాయకులు నాగని వెంకట్ రాములు,రజక సంఘం నాయకులు గ్రామ అధ్యక్షులు లక్ష్మయ్య,ఉపాధ్యక్షులు కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి వెంకటయ్య, కార్యదర్శులు గోపి,శ్రీనివాస్, భీమయ్య,రాజు,గోపి,రాములు, మహేపాల్,హనుమంతు, ఆంజనేయులు,బాలరాజు, మహిపాల్,గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుల ఫోరమ్ చైతన్య యాత్రను జయప్రదం చేయాలి

వలిగొండ సెప్టెంబర్ 10 ప్రజా గొంతుక ప్రతినిధి.



ఈనెల 15వ తేదీ ఆదివారం రోజు కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ నల్లగొండ, సూర్యపేట జిల్లాలలో జరిగే తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ చైతన్య యాత్రను జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం కు తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి అనంతరం విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీల ప్రకారం వెంటనే ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి, 25 వేల రూపాయల పెన్షన్ తో పాటు 250 గజాల ఇంటి స్థలాన్ని కేటాయిస్తూ, ప్రభుత్వమే ఇంటి నిర్మాణం చేపట్టి ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ మండల అధ్యక్షులు మారగొని శ్రీనివాస్ గౌడ్, భువనగిరి నియోజకవర్గ అధ్యక్షులు జోగు అంజయ్య శీలం.స్వామి,. గంధమల్ల బాలయ్య, గంధమల్ల మల్లమ్మ, కదిరేని స్వామి, ఐటిపాముల పుష్ప, కన్నకంటి శ్రీనివాసాచారి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూర్ (ఎం) ఆత్మకూరు మండల కేంద్రంలో



తెలంగాణ వీర వనిత తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు శ్రీ చిట్యాల (చాకలి) ఐలమ్మ 39వ వర్ధంతి సందర్భంగా ఆదర్శ రజక సహకార సంఘం వారి ఆధ్వర్యంలో ఆత్మకూరు పట్టణంలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రజక సహకార సంఘం అధ్యక్షులు ఎలిమినేటి మురళీకృష్ణ ,మాజీ సర్పంచ్ జన్నాయికోడే. నగేష్, బీసు. చందర్ గౌడ్ ,అఖిలపక్ష నాయకులు రచ్చ .గోవర్ధన్ ,గజరాజు .కాశీనాథ్, నల్ల .చంద్ర స్వామి ,మాజీ అధ్యక్షులు ఎలిమినేటి. బుచ్చయ్య, ఎలిమినేటి. నరసింహ, వెల్మకన్నే. సత్యనారాయణ, పాలకమండలి పైళ్ల. ప్రశాంత్, ఎలిమినేటి. నరేష్, అంబోజు. శ్రీనివాస్ ,ఎలిమినేటి. ఎలేందర్, ఎలిమినేటి .నగేష్ , వెల్మకన్నే. స్వామి, ఎలిమినేటి. సత్తయ్య , పోతుగంటి .ఉప్పలయ్య, బాసాని. శంకర్ , వెల్మకన్నె .ప్రశాంత్, ఎలిమినేటి. రామస్వామి , ఎలిమినేటి. కనకయ్య ,పైళ్ల. యాదయ్య, ఎలిమినేటి .వెంకటేష్, ఎలిమినేటి. సత్తయ్య ,ఎలిమినేటి. పుల్లయ్య, ఎలిమినేటి .రవి ,వెల్మకన్నె. మత్స్యగిరి , పైళ్ల రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఐలమ్మ స్ఫూర్తితో ముందుకు సాగాలి.

కల్వకుర్తి నియోజకవర్గం ప్రజా గొంతుక ప్రతినిధి బివి పార్థు మాడుగుల మండల కేంద్రంలోని ఇర్విన్ గ్రామం



భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ అని మాజీ జడ్పిటీసీ పగడాల రవితేజ మాట్లాడారు కాంగ్రెస్ నాయకులు సూదిని శ్రీనివాస్ రెడ్డి,రజక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి బొడ్డు శంకర్ అన్నారు.ఇర్విన్ గ్రామ రజక సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి నిర్వహించారు. ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బాంచన్ నీ కాళ్ళు మొక్కుతా అని బతుకుతున్న రోజుల్లో రజాకారులకు ఎదురు నిలిచి దొరల గుండెల్లో గుబులు లేపి దొరల గడీలను గడగడలాడించి భూస్వాముల గుండెల్లో సింహ స్వప్నమై పేదల గుండెల్లో పెన్నిధి అయి ప్రపంచానికి పోరాటపటిమ చూపిన తెలంగాణ తల్లి చాకలి ఐలమ్మని అన్నారు.అణగారిన వర్గాల హక్కుల సాధనకు తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ స్ఫూర్తితో బహుజనులు ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు బొడ్డు యాదయ్య,పగడాల కొండయ్య, పగడాల నరేష్, పగడాల వెంకట్ నారి,డా. వెంకటేష్, చెంగోలు నరేష్ బహుజన నాయకులు పాలకూర్ల శ్రీనివాస్ గౌడ్,గాదెమాని దళపతి గౌడ్,కొప్పు శ్రీను,గుండె వెంకటేష్ గౌడ్,ఎరుకలి శివ కుమార్ గౌడ్,హరీష్ రెడ్డి, కంచుకట్ల రాము,దామర్ల శ్రీను,శేఖర్, కొప్పుల శ్రీను అధిక సంఖ్యలో బహుజనులు పాల్గొని ఐలమ్మకు ఘన నివాళులు అర్పించారు

# వీరనారి చిట్టి సాకలి ఐలమ్మ 139 వ వర్ధంతి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి//షేక్ షాకీర్// మిర్యాలగూడ :నల్లగొండ జిల్లా



నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో హనుమాన్ పేట చౌరస్తా నందు వీరనారి చిట్టి సాకలి ఐలమ్మ 139 వ వర్ధంతి సందర్భంగా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ,మరియు డిసిసి అధ్యక్షుడు శంకర్ నాయక్ ,మిర్యాలగూడ బీసీ జేఏసీ నాయకులు చిలుమర్తి కృష్ణయ్య, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, రజకుల నాయకులు బిసి జేఏసీ కో కన్వీనర్ దాసరాజు జయరాజ్, చేగొండి మురళి యాదవ్,సిహెచ్ వెంకటేశ్వర్లు ,రజకుల మాజీ అధ్యక్షుడు దుర్గయ్య ,సుధాకర్ , నాగభూషణం, రాజశేఖర్, హనుమాన్ పేట గోవర్ధన చారి, వార్డు కౌన్సిలర్ శ్యామ్ సుందర్ ,మరియు శేఖర్ రెడ్డి,తదుపరులు పాల్గొన్నారు

# సాయుధ పోరాట యోధురాలు ఐలమ్మ విగ్రహం ట్యాంక్ బండ్ పై పెట్టాలని.

ప్రజా గొంతుక న్యూస్/సుల్తానాబాద్





తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తినిచ్చిన వీరనారి చాకలి ఐలమ్మ అని రజక సంఘ మండలాధ్యక్షుడు నిట్టూర్ శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆయన ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా స్థానిక పోస్టాఫీస్ కూడలిలో ని ఐలమ్మ విగ్రహం వద్ద ఘన నివాళులు అర్పించారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తినిచ్చిన వీరనారి చాకలి ఐలమ్మ (చిట్యాల ఐలమ్మ) అన్నారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సుల్తానాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీరాజమల్లు హాజరై మాట్లాడుతూ,నిజాం నవాబుకూ,ఆయన తొత్తులైన భూస్వాములకూ వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ సాయుధ పోరాటంలో తన ఇల్లునే కార్యాలయంగా మార్చిందామె.1895 సెప్టెంబర్ 26న సద్దుల బతుకమ్మ నాడు వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కిష్టాపురంలో ఆమె జన్మించింది.చిన్న వయస్సులోనే పాలకుర్తికి చెందిన నర్సయ్యతో వివాహం అయింది.పాలకుర్తి పరిసరాల్లో మల్లంపల్లి దొరవద్ద కొంత భూమిని ఐలమ్మ కుటుంబం కౌలుకు తీసుకొని సాగు చేసింది. ఇది పాలకుర్తి పొరుగునే ఉన్న విస్నూర్ గ్రామానికి చెందిన దేశ్‌ముఖ్ రేపాక రామచంద్రారెడ్డికి కోపం తెప్పించింది. దొర గడీల్లో వంతుల వారీగా వెట్టి చేసే ఐలమ్మ కుటుంబం సొంతంగా భూమిని కౌలుకు తీసుకొని సాగు చేసుకోవడం సహించలేక పోయాడు. ఐలమ్మ భూమిని కాజేయాలనీ,ఆమె పండించిన పంటను గూండాలతో కొల్లగొట్టించాలని చూశాడు. ఐలమ్మ 'ఆంధ్ర మహాసభ' నాయకత్వంలో ఎర్రజెండా పట్టింది.పోరాడింది.'గుత్పల సంఘం' సభ్యులు,గ్రామస్థుల సహకారంతో పంటను తరలించుకు పోవడానికి వచ్చిన గూండాలను తరిమి కొట్టింది.ఐలమ్మ సాధించిన ఈ విజయం తెలంగాణలో భూపోరాటానికి నాంది అయింది.చివరకు రైతాంగ సాయుధ పోరాటం సాగి వేలాది ఎకరాలు సాగు చేసుకునే రైతుల పరం అయ్యాయి.ఐలమ్మ 1985 సెప్టెంబర్ 10న తుది శ్వాస విడిచిందని వివరించారు.నిట్టూరి శ్రీనివాస్ మాట్లాడుతూ,చిట్యాల ఐలమ్మను 'తెలంగాణ తల్లి'గా గుర్తించి 2021 సెప్టెంబర్ 26 నుండి ఆమె జయంతి ఉత్సవాలను నిర్వహిస్తున్నారని అన్నారు.ట్యాంక్ బండ్ పై విగ్రహం పెట్టాలని, వరంగల్ జిల్లాని చాకలి ఐలమ్మ జిల్లాగా పేరు పెట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు బిరుదు సమతా కృష్ణ,సూర శ్యామ్,రజక సంఘ పట్టణ అధ్యక్షుడు నిట్టూరి రాజేశం,మాజీ పట్టణ అధ్యక్షులు నిట్టూరి మైసయ్య,నిట్టూరి అంజయ్య,తోటపల్లి సంతోష్,నిట్టూరి కృష్ణ, నిట్టూరి ఓదెలు,మైలారం మధురయ్య,నిట్టూరి ఆనంద్,కొత్త కొండ శ్రీనివాస్,నిట్టూరి దీపక్,శంకర్,శీను,ప్రశాంత్,శ్రీనివాస్,శంకర్,హరీష్,మహేష్,రజక సంఘ నాయకులు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ వర్ధంతిని జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి

/తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు గట్టు సుధాకర్

ప్రజా గొంతుక న్యూస్ చౌటుప్పల్



తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు సబ్బండ వర్గాల కు పోరాట స్ఫూర్తినిచ్చిన తెలంగాణ సాయుధ పోరాట వీరనారి చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం కేంద్రంలో ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చౌటుప్పల్ మండల్ అధ్యక్షులు గట్టు సుధాకర్. ఐలమ్మ చేసిన సేవలను ఆయన కొనియాడారు.ఆమెను స్ఫూర్తిగా భవిష్యత్ తరాలు తీసుకోవాలని అన్నారు.ఐలమ్మ వర్ధంతిని జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం మండల ప్రధాన కార్యదర్శి ఎండి ఖలీల్ కార్యదర్శి చీమకండ్ల శ్రీనివాస్ కొయ్యిగూర బాబు ఆదర్శ యూత్ అధ్యక్షులు ఊదరి రమేష్ జూపల్లి శ్రీశైలం బాతరాజు ముత్యాలు చిలుకూరి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు

# బిజెపి నూతన సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం.

ప్రజా గొంతుక న్యూస్/పెద్దపల్లి





పెద్దపల్లి జిల్లా కేంద్రం స్థానిక అమర్ చంద్ కళ్యాణ మండపంలో బిజెపి జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి అధ్యక్షతన బిజెపి నూతన సభ్యత్వ నమోదు ప్రారంభ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ పార్లమెంట్ సభ్యులు బోర్లకుంట వెంకటేష్ ,బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ ,గోమాస శ్రీనివాస్ , పాల్గొన్నారు. నాయకులు మాట్లాడుతూ, సెప్టెంబర్ 2 వ తేదీన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ బిజెపి నూతన సభ్యత్వ నమోదు కార్యక్రమం మొదలు చేయడం జరిగినదని,సెప్టెంబర్ 8 వ తేదిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి ప్రారంభించారని సెప్టెంబర్ 10వ తేదిన పెద్దపల్లి జిల్లా సభ్యత్వ కార్యక్రమం నిర్వహించామని అన్నారు. భారతీయ జనతా పార్టీ నరేంద్ర మోడీ నాయకత్వంలో ప్రపంచంలోనే అత్యధిక సభ్యత్వం గల పార్టీ గా కొనసాగుతుంది అన్నారు. మోడీ నాయకత్వంలోని బిజెపి పార్టీ ఇదివరకు ఏ పార్టీలు సాధించని అభ్యున్నతిని భారతదేశం ప్రపంచంలోనే అగ్రగామిగా నిలిచిందిని ,బిజెపి సభ్యత్వాన్ని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలే ధ్యేయంగా కంకనాబద్ధులై ప్రతి బూతు నుండి 200 కు తగ్గకుండా నూతన సభ్యత్వాన్ని నమోదు చేయాలని కార్యకర్తలకు సూచించారు. పది సంవత్సరాల కాలంలో నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం సాధించిన విజయాలను సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ సభ్యత్వాన్ని ప్రజలతో చేయించాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలలు గడిచిన 6 గ్యారంటీలు కావచ్చు,విద్యార్థులకు, నిరుద్యోగులకు, రైతులకు, మహిళలకు, అన్యాయం జరిగిందని, కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతం చేయాలని కార్యకర్తలకు సూచించారు .ఈ కార్యక్రమంలో ఆర్మూర్ల పోశం ,చల్ల నారాయణరెడ్డి, కందుల సంధ్యారాణి, సోమవరపు లావణ్య, అరుణ్ కుమార్ ,కాజీపేట శివాజీ, శిలారం పర్వతాలు, క్యాతం వెంకటరమణ, పొల్సాని సంపత్ రావు, మచ్చుగిరి రాము తంగేడ రాజేశ్వరరావు ఉప్పు కిరణ్ ఎర్రోళ్ల శ్రీకాంత్ ,లక్ష్మణ్ యాదవ్ మండల అధ్యక్షులు, బూత్ అధ్యక్షులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# వినాయకుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై వుండాలి

45 వ వార్డు కౌన్సిలర్ గందూరి పావని కృపాకర్

గందూరి జానకమ్మ వాటర్ ప్లాంట్ వద్ద గందూరి యువసేన గణేష్ ఉత్సవ కమిటి పదవ వార్షికోత్సవం



కౌన్సిలర్ గందూరి పావని కృపాకర్ ఆధ్వర్యంలో 3000 మందికి అన్నదాన ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: గణేష్ ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని, వినాయకుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై వుండాలని 45 వ వార్డు కౌన్సిలర్ గందూరి పావని క్రపాకర్ అన్నారు. విద్యానగర్ 45 వ వార్డులో లో గందూరి జానకమ్మ వాటర్ ప్లాంట్ వద్ద గందూరి యువసేన గణేష్ ఉత్సవ కమిటీ పదవ వార్షికోత్సవం సందర్భంగా కౌన్సిలర్ గందూరి పావని కృపాకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షులు గందూరి కృపాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినాయక చవితి వేడుకలలో భాగంగా నాలుగు చోట్ల తాము విగ్రహాలు నెలకొల్పి అన్నదానం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వార్డులో ఏడు చోట్ల జరుగుతున్న గణేష్ ఉత్సవాలలో ప్రతి రోజు ఉదయం పూజలు, హోమం, అభిషేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గణేష్ ఉత్సవాలలో అందరూ కలిసి మెలిసి ఎంతో సంతోషంగా వార్డు ప్రజలు పాల్గొనడం హర్షణీయమని అన్నారు. వాటర్ ప్లాంట్ వద్ద 3000మంది భక్తులకు కౌన్సిలర్ గందూరి పావని కృపాకర్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారులి. ఈ కార్యక్రమంలో వార్డు ప్రముఖులు నూకల వెంకటరెడ్డి, పిశిక వీరయ్య, రాచకొండ శ్రీనివాస్, చెన్ను సుధాకర్ రెడ్డి, వాంకుడోతు వెంకన్న, కలకోట లక్ష్మయ్య, మీలా వంశి, వెంపటి శభరినాధ్, ముప్పారపు విద్యాసాగర్, తల్లాడ శేషగిరిరావు, తల్లాడ రామచంద్రయ్య, కొత్త శివ, బెజగం ఫణి, జూలకంటి నాగరాజు, యాదా కిరణ్, మంచాల శ్రీనివాస్, మిట్టపల్లి రమేష్, వంగవేటి రమేష్, మురారి శెట్టి జోగయ్య, సందీప్, భిక్షం, ఇస్మాయిల్, మహేష్, ఉపేందర్, పోకల శ్రీను, అనంతుల నవనీత, మేడిగ ఉమ, నల్లపాటి సునీత, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ నేత్రదాన పక్షోత్సవాల పోస్టర్లు ఆవిష్కరణ.

ప్రజా గొంతుక న్యూస్/సుల్తానాబాద్





జాతీయ నేత్రదాన పక్షోత్సవాల సందర్భంగా మంగళవారం లయన్స్ క్లబ్ ఆఫ్ సుల్తానాబాద్ ఆధ్వర్యంలో నేత్రదానంపై అవగాహన కల్పించడం కొరకు పట్టణంలోని స్థానిక విశ్రాంతి భవన ఆవరణలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక పోలీసు స్టేషన్ సీఐ సుబ్బారెడ్డి, ఎస్సైలు శ్రవణ్ కుమార్, వేణుగోపాల్ లు నేత్రదాన పక్షోత్సవాల పోస్టర్ ను విడుదల చేశారు. అనంతరం క్లబ్ సభ్యులచే సుమారు 100 ఆటోలకు నేత్రదాన అవగాహన స్టిక్కర్లను అంటించారు.ఈ సందర్భంగా క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ... జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు ప్రతి సంవత్సరం ఆగస్టు 25 నుండి సెప్టెంబర్ 8 వరకు దేశవ్యాప్తంగా జరుపుకుంటారని ఒక్కరి నేత్రదానం వలన ఇద్దరు అందులకు చూపును అందించవచ్చని దేశవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలు అనారోగ్యంతో సుమారు కోటి మంది మరణిస్తున్నారని అందులో 2 శాతం మంది నేత్రదానం చేసిన అందత్వ నివారణ చేయవచ్చని కనుక మనిషి నేత్రాలు మట్టిలో కలవకుండా మంటలో ఖాళీ బూడిద అవ్వకుండా నేత్రదానం చేస్తే మరణానంతరం కూడా అతని నేత్రాలు మరో ఇద్దరు వ్యక్తులు ఈ అందమైన ప్రపంచాన్ని చూడగలుగుతారని అందువలన అందత్వ నివారణలో భాగంగా ప్రతి ఒక్కరూ మరణానంతరం "నేత్రదానం చేయండి - మరో ఇద్దరికి కంటి చూపును అందించండి" అనే నినాదంతో నేత్రదానం యొక్క ఆవశ్యకతను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు మాటేటి సంజీవ్ కుమార్ జిల్లా చీఫ్ కో-ఆర్డినేటర్ వలస నీలయ్య, మాటేటి శ్రీనివాస్, జూలూరి అశోక్ సభ్యులు పూసాల సాంబమూర్తి, చకిలం వెంకటేశ్వర్లు, నాగమల్ల ప్రశాంత్ కుమార్, ఏనుగు నరేందర్ రెడ్డి, దేవల్ల నరేందర్, ఎర్రబెల్లి సుధీర్ రావు పోలీస్ సిబ్బంది , ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు

# విఘ్నాలు తొలగించే సిద్ధి వినాయకుడి ఆశీస్సులు అందరికి ఉండాలి.

మెదక్ జిల్లా కాంగ్రెస్ నాయకులు బుడ్డ భాగ్యరాజ్.తాజామాజీ సర్పంచ్ స్వర్ణలత భాగ్యరాజ్ దంపతులు.

టాటా కాఫీ వెంచర్ లో ప్రత్యక్ష పూజలుశివంపేట.ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 10:



గణనాథుడు ప్రజల సర్వ విఘ్నాలను తొలగించి సర్వ శుభాలను ప్రసాదించాలని జిల్లా కాంగ్రెస్ నాయకులు బుడ్డ స్వర్ణలతభాగ్యరాజ్ దంపతులు అన్నారు, వినాయక చవితి వేడుకలను పురస్కరించుకొని సోమవారం రాత్రి టాటా కాఫీ వెంచర్ లో తూప్రాన్ మున్సిపల్ పరిధిలో వినాయకుడిని దర్శించుకుని ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. తూప్రాన్ మున్సిపల్ మండల ప్రజలు మరియు చందాయిపేట గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోరిన కోరికలు తీర్చే గణపతి, విఘ్నాధిపతి అయిన ఆ లంబోదరుడి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. గణనాథుడి ఆశీస్సులతో ప్రకృతి వైపరీత్యాలు తొలిగి ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలని కోరుకున్నారు. ఈ పూజా కార్యక్రమంలో విగ్రహ కమిటీ నిర్వాహకులు,బుడ్డ భాగ్యరాజ్, దశరథ్,గడ్డమీది రాజుయాదవ్,మహేందర్,మల్లేష్ యాదవ్,శంకర్,తదితరులు పాల్గొన్నారు.

# గణనాధునికి ఘనంగా షోడశ మహా హారతుల పూజ.

సర్వ విఘ్నాలను తొలగించు సిద్ది వినాయక

బాలదండు ఉత్సవ సమితి ఆధ్వర్యంలో గణపతి పూజ

ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్



సిద్ధి బుద్ధి గణపతి ప్రజల సర్వ విఘ్నాలను తొలగించి సర్వ శుభాలను ప్రసాదించాలని జమ్మికుంట లోని బాలదండు ఉత్సవ సమితి ఆధ్వర్యంలో వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని బాలదండు ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణేష్ మండపంలో నాలుగవ రోజు పూజ ఘనంగా నిర్వహించడం జరిగింది గణపతి నవరాత్రోత్సవాల్లో భాగంగా ఈ రోజు బాలదండు గణపతి ఉత్సవ సమితి వారి గణపతి మండపంలో షోడశ మహా హారతులపూజా(21రకాలు) నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో మహిళలందరూ పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.ఈ పూజ ఆధ్వర్యంలో జరిగినటువంటి బాలదండు గణేష్ ఉత్సవ సమితి ఈ సందర్భంగా ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు సుఖ సంతోషాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించారు. సకల విఘ్నాలను తొలగించే దేవుడిగా దేవతలందరిలో తొలి పూజలు అందుకునే విఘ్నేశ్వరుడిగా, గణాలన్నింటికీ అధిపతి గణపతిగా గణనాథుడ్ని కొలుస్తారు కనుక భక్తులు పాల్గొని భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించడం జరిగింది.

# చాకలి ఐలమ్మే తెలంగాణ తల్లి

**చాకలి ఐలమ్మ రూపాన్నే తెలంగాణ తల్లీ విగ్రహ రూపంగా ప్రకటించాలి ఎమ్మార్పీయస్ రాష్ట్ర నాయకులు - యం యస్ పీ జిల్లా అధ్యక్షులు**

నల్ల చంద్ర స్వామి మాదిగా. ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూర్ ( ఎం)



ఆత్మకూర్ మండల కేంద్రం లో చాకలి ఐలమ్మ 39 వ వర్థంతి సందర్భంగా గురువారం రజక సంఘం ఆధ్వర్యంలో రజక సంఘం పెద్దలు ,అఖిల పక్ష నాయకులు , ప్రజా సంఘాల నాయకులు , జర్నలిస్ట్ నాయకులు, ఉద్యోగులతో కలసి ఘనంగా నిర్వహించి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీయ పక్షాన ఎమ్మార్పీయస్ రాష్ట్ర నాయకులు - యం యస్ పీ జిల్లా అధ్యక్షులు నల్ల. చంద్ర స్వామి మాదిగ, పట్టణ నాయకులు గట్టు జ్ఞానేశ్వర్ మాదిగ లు భాగస్వామ్యం అయ్యి ఐలమ్మ గారి విగ్రహానికి ఘన నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం ప్రత్యేకంగా మీడియా తో మాట్లాడుతూ ఎమ్మార్పీయస్ రాష్ట్ర నాయకులు - యం యస్ పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ ఆధిపత్య పెత్తందారీ విధానాలకు వ్యతిరేకంగా ఆత్మగౌరవ పోరాట రణ నినాదాన్ని మోస్తూ భూమి కోసం,భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంతో దొరల గుండెల్లో సింహ స్వప్నమై నిజాం నిరంకుశత్వాన్ని ఎదిరిస్తూ దొరలను గడీలనుంచి ఉరికించిన వీరవనిత, తెలంగాణ పౌరుషాన్ని, త్యాగాన్ని,పోరాటాన్ని, భావి తరాలకు అందించి ఉద్యమ స్ఫూర్తిని రగిల్చిన పోరాట యోధురాలు, తెలంగాణ ప్రజల అస్థిత్వాన్ని,ఆత్మగౌరవాన్ని కాపాడిన ఈస్వరాష్ట్ర ఆకాంక్షకు ఆయుషు పోసిన తెలంగాణతల్లి చాకలి ఐలమ్మ నే అని అందుకే ఎమ్మార్పీయస్ సూత్రప్రాయంగా చాకలి ఐలమ్మ త్యాగాన్ని,పోరాటాన్ని గుర్తిస్తూ ఈ తరానికి తన చరిత్రను చాటిచెప్పేందుకు మొట్టమొదటి సారిగా ఐలమ్మ గారి రూపమే సరిగ్గా లేని తరుణంలో చరిత్ర విస్మరణకు గురై ఆమె భౌతికరూపం కనుమరుగైన స్థితిలో ఏరూపంలో ఉన్నదో ఎవ్వరికీ కూడా తెల్వని సమయంలో "ఐలమ్మ పోరాట రూపాన్ని" సమాజానికి పరిచయం చేసింది దండోర ఉద్యమమే అని అన్నారు.తెలంగాణ ఉద్యమానికి ఆతల్లి స్ఫూర్తివంతమైన పాత్రను తెలియపరిచేలా 2003లోనే 'తల్లి తెలంగాణ' పుస్తకాన్ని రాసి చాకలి ఐలమ్మే మాకు తెలంగాణ తల్లి అని సగర్వంగా చాటిన చరిత్ర మందకృష్ణ మాదిగదే అని . మన మహనీయురాలి పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించింది, సిద్ధాంతాపరంగా తల్లి రూపాన్ని పీడితవర్గాల ఆత్మగౌరవ చైతన్య పోరాట ప్రతీకగా భావిస్తూ దండోరోద్యమ ఫ్లెక్సీలో ఐలమ్మ గారి చిత్రపటాన్ని పెట్టుకొని స్ఫూర్తిని ఇచ్చిన సంఘం దండోరే అని అన్నారు. చాకలి ఐలమ్మ ని ప్రస్తుత ప్రభుత్వం "తెలంగాణ తల్లిగా" ప్రకటించి గౌరవించాలని,చాకలి ఐలమ్మ రూపాన్నే తెలంగాణ తల్లీ రూపంగా ప్రజల ముందుకు అధికారికంగా తీసుకురావాలని అన్నారు.చాకలి ఐలమ్మ జయంతి,వర్ధంతిలను అధికారికంగా అన్నీ గ్రామాల్లో నిర్వహిస్తూ ఆమె పోరాట చరిత్రను భవిష్యత్తు తరాలకు తెలియజేసేలా ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేయాలని, ట్యాంక్ బండ్ పై ఐలమ్మ విగ్రహాన్ని నెలకొల్పుతూ ఆమె చరితను తెలంగాణ పోరాట చరిత్రగా లిఖిస్తూ కీర్తించాలని అదే అసలైన నివాళి అని గుర్తుచేస్తున్నామని అన్నారు.వీరనారి చాకలి ఐలమ్మ ఆశయాలను కొనసాగిస్తాం అని ఆధిపత్యం,అణిచివేతలతో దొరల చేతుల్లో బందీగా మారిన తెలంగాణను విముక్తి చేసేందుకు దొరల గుండెల్లో సింహ స్వప్నమై నిలిచి తన ధైర్య సహసాలతో పోరాట పటిమతో దొరలను గడిల నుంచి ఉరికించిన చాకలి ఐలమ్మ గారిని స్ఫూర్తిగా తీసుకుంటాం.. అందుకు అణగారిన కులాలు ఆధిపత్యానికి వ్యతిరేకంగా ఐక్యంగా ఉద్యమిస్తూ తెలంగాణలోని అన్నివర్గాలకు మేలు చేసే రాజ్యాన్ని ఆకాంక్షిస్తూ ఐలమ్మ త్యాగాన్ని స్మరిస్తూ..పోరాటాన్ని గుర్తుచేస్తూ సామాజిక ఉద్యమ జోహార్లు ప్రకటిస్తున్నాం..!! అని అన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి కి పాల అభిషేకం చేసిన చేనేత కార్మికులు

వలిగొండ సెప్టెంబర్ 10 ప్రజా గొంతుక ప్రతినిధి.



తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చేనేతలకు అభయ హస్తం పథకం ద్వారా వివిధ సంక్షేమ పథకాలను ప్రకటించినందుకు సీఎం రేవంత్ రెడ్డికి వలిగొండ మండల చేనేత కార్మికులు క్షీరాభిషేకం చేశారు.. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు రాపోలు శ్రీనివాస్ మాట్లాడుతూతెలంగాణ ప్రభుత్వం చేనేతల కోసం ఇండియన్ ఇనిస్టిట్యూట్ అఫ్ హ్యాండ్ లూం టెక్నాలజీ ద్వారా శిక్షణ ఇస్తూ ప్రతి విద్యార్థికి నెలకు 2500 స్టైఫండ్, చేనేతల అభివృద్ధి కోసం రూ" 200 కోట్లు, త్రిఫ్ట్ సేవింగ్ బకాయిల కోసం రూ" 90 కోట్లు, నేతన్నల రుణమాఫీ కోసం రూ" 30 కోట్లు ప్రకటించినందుకు సీఎం రేవంత్ రెడ్డికి చేనేత మినిస్టర్ తుమ్మల నాగేశ్వరరావుకి స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు మరియు బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు సాయిని యాదగిరి ఐ ఐ హెచ్ టి ఇనిస్టిట్యూట్ కు కొండా లక్ష్మణ్ బాపూజీ పేరుని పెట్టినందుకు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కంకల కిష్టయ్య కొండూరు భాస్కర్, గంజి నారాయణ, జెల్ల నందయ్య, ఆటిపాముల కుమార్, గంజి బాలనరసింహ, మిర్యాల వెంకటేశం, జెల్ల నరహరి, ఐటి పాముల మీనయ్య, దొంత శ్యాంసుందర్, పారిపెల్లి నరసింహ, విగ్నేష్, ఆంజనేయులు, రాజు, లింగస్వామి, ఈశ్వర్ మరియు తదితర చేనేత కార్మికులు పాల్గొన్నారు

## హైటెక్ వ్యభిచార ముఠా గుట్టు రట్టు "ఇద్దరు అరెస్ట్"

గోపాలపురం శివసాయి కాలనీలో ఇల్లు కిరాయికి తీసుకొని వ్యభిచారం


వరంగల్ సెప్టెంబర్ 10 (ప్రజా గొంతుక):

నమ్మదగిన సమాచారం మేరకు శివసాయి కాలనీ, గోపాలపురం హనుమకొండలో ఒక ఇంట్లో వ్యభిచారం నిర్వహిస్తున్న మహిళను మరియు విటుడును టాస్క్ ఫోర్స్ మరియు కేయుసీ పోలీసులు సంయుక్తంగా రైడ్ నిర్వహించి అరెస్టు చేశారు. వివరాల లోకి వెళ్ళగా హనుమకొండ జిల్లా శివ సాయి కాలనీ, గోపాలపురం కు చెందిన ఒక మహిళ ఇల్లు కిరాయికి తీసుకొని ఇతర రాష్ట్రాల నుండి మహిళలను రప్పించి గత సంవత్సరం నుండి అత్యంత రహస్యంగా ఎవరికి అనుమానం రాకుండా సులభంగా డబ్బులు సంపాదిచలని వ్యభిచారం చేయిస్తుంది. ఈ క్రమంలో మంగళవారం కందికొండ గ్రామం, మహబూబాబాద్ జిల్లాకి చెందిన విటుడు1. వంగనూరి పవన్ తండ్రి పర్శరాములు వయస్సు 26 కులం మాదిగ ప్రైవేట్ ఉద్యోగి అనే అతను మహిళతో ఒప్పందము కుదిర్చి వ్యభిచారం చేస్తుండగా టాస్క్ ఫోర్స్ మరియు కేయూసి పోలీసులు రైడ్ చేసి బాధిత మహిళను కాపాడి, నిర్వాహకురాలు అయిన . 1.తిమ్మాపురం లలిత భర్త లింగమూర్తి వయస్సు 40 సం.లు కులం వడ్రంగి హౌస్ వైఫ్ షోడశపల్లి వేలేరు మండలం హనమకొండ ను తదుపరి విచారణ నిమిత్తం కేయుసి పోలీసులకు అప్పగించడమైనది. ఏ.మధుసూదన్, ఎసిపి, టాస్క్ ఫోర్స్ ఆఫ్ పోలీస్, వరంగల్ మాట్లాడుతూ.. ఎవరైనా ఆర్గనైజ్ గా ఏర్పడి మహిళలతో వ్యభిచారం చేయించినట్లయితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోబడునని, ఇదే వృత్తిగా చేసుకొని రూములు తీసుకొని వ్యభిచారం చేస్తూ.. పదే పదే దొరికిన నిర్వాహకులపై పీడీ చట్టము అమలు చేయబడునని హెచ్చరించినారు. హైటెక్ వ్యభిచార ముఠా గుట్టు రట్టు చేసినందుకు సార్ల రాజు, ఇన్స్పెక్టర్, భాను ప్రకాష్, ఆర్ఎస్ఐ మరియు మిగితా సిబ్బంది ని ఏసిపి అభినందించారు.

## పి డి ఎస్ ఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో

సీఎం సహాయ నిధికి, ఎమ్మెల్యే మురళి నాయక్ చేతుల మీదుగా పదివేల రూపాయల విరాళం,,

ప్రజా గొంతుక/ కేసముద్రం/ సెప్టెంబర్ /10



కేసముద్రం మండల కేంద్రంలో మంగళవారం పిడిఎస్ఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సీఎం సహాయ నిధికి పదివేల రూపాయల ఎస్బిఐ బ్యాంకు చెక్కును మహబూబాద్ శాసనసభ్యులు భూక్య మురళి నాయక్ చేతుల మీదుగా అందజేయడం జరిగినది ఈ కార్యక్రమాన్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరావు అధ్యక్షతన జరగగా ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ మాట్లాడుతూ సీఎం సహాయనిధికి చిరు వ్యాపారి బనిశెట్టి విజయ వెంకటేశులు ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ తన కు కలిగిన దాంట్లో కొంచెం కొంచెం దాచుకుని ఈ రీతిగా 10000, రూపాయలు అందజేయడం అభినందనీయమని తుఫాను ఉధృతికి నీటిలో కొట్టుకుపోయి ఆస్తి నష్టం జరిగిన కుటుంబాలకు ఈ సహాయనిధి వెళ్తుందని ప్రతి ఒక్కరూ తమకున్న దాంట్లో కొంచెం సహాయం చేసేందుకు ముందుకు రావాలని నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు, అధ్యక్షులు అల్లం నాగేశ్వరావు మాట్లాడుతూ బనిశెట్టి వెంకటేష్ దంపతులు పిడిఎస్ఎస్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు 10 సంవత్సరాలకు పైగా చేస్తున్నారని ప్రతి ఒక్కరూ సేవ దాతృత్వం కలిగి ఉండాలని వారు పిలుపునిచ్చారు, గనిశెట్టి విజయ వెంకటేష్ సంస్థ నిర్వాహకులు మాట్లాడుతూ మాకు ఉన్న దాంట్లో కొంచెం ఇతరులకు పెట్టాలని మా తండ్రిగారు చక్రపాణి గారు చెప్పారని ఆయన చెప్పే మాటలను మేము ఆచరిస్తామని ఆ దేవుని దయ మీ అందరి ఆశీర్వాదాల తో భవిష్యత్తులో ఎన్నో గొప్ప కార్యాలు సేవ కార్యక్రమాలు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు సీఎం సలహాదారులు వేం నరేందర్ రెడ్డి గారు రాష్ట్రంలో మంచి పరిపాలన చేస్తున్నారని అందుకు సహాయంగా మేము ఈ చిన్న కార్యక్రమం చేస్తున్నామని వారు తెలిపారు, ఈ కార్యక్రమంలో

## హెచ్ ఐ వి ఎయిడ్స్ పై విస్తృత ప్రచారం

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి



వరంగల్ జిల్లా నెక్కొండ మండలం గ్రామ స్థాయి నుండి మండల జిల్లా రాష్ట్రం లోని ప్రతి ఒక్క పౌరులు ఎయిడ్స్ పట్ల పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ మండలి సహకారంతో వరంగల్ జిల్లా దిశ ఆదేశాల మేరకు నెక్కొండ మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ లో ఆశ డే సందర్భంగా సంస్థ అవుట్ రిచ్ వర్కర్ రేణుక అధ్యక్షతన అవగాహన కార్యక్రమం నిర్వహించారు స్థానిక డాక్టర్ రాహేల తన్వీర్ , మాట్లాడుతూ హెచ్ఐవి / ఎయిడ్స్ పై అపోహలు తొలగిపోవాలని ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్ష చూపకూడదని వివరించారు ఎయిడ్స్ పై రాష్ట్ర వ్యాప్తంగా విస్తృత ప్రచారంలో భాగంగానే పోస్టర్ల ద్వారా గ్రామ స్థాయి నుండి రాష్ట్ర%శీ% నలుమూలల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు ఈ కార్యక్రమంలో, డా మౌనిక, హెల్త్ సూపర్ వైసర్, ఏఎన్ ఏ. లు, సంస్థ సిబ్బంది లక్ష్మి, విజయ్, సరిత తదితరులు పాల్గొన్నారు

## జిల్లా ఎస్పీ ని కలిసిన రాయికల్ ప్రెస్ క్లబ్ జేఏసీ సభ్యులు

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ టౌన్



జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ను రాయికల్ ప్రెస్ క్లబ్ జేఏసీ సభ్యులు మంగళ వారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా రాయికల్ ప్రెస్ క్లబ్ జేఏసీ ఆధ్వర్యంలో సమాజంలో జరుగుతున్న పలు అసాంఘిక కార్యకలాపాలు,సైబర్ నేరాలు,మాదకద్రవ్యాల నిర్మూలన,రక్షణ చట్టాలు వంటి అంశాలపై విద్యార్థిని,విద్యార్థులకు, యువతి,యువకులకు అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేయనున్న సదస్సుకు ఎస్పీ నీ హాజరు కావాలని కోరడం జరిగిందనీ ప్రెస్ క్లబ్ జేఏసీ అధ్యక్షులు వాసరి రవి, ప్రధాన కార్యదర్శి కడకుంట్ల జగదీశ్వర్ తెలిపారు.ఇట్టి అంశాలపై జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సానుకూలంగా స్పందించారని,వినాయక నిమజ్జనం అనంతరం ఇట్టి సదస్సు ఏర్పాటు చేయాలని ఎస్పీ సూచించినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమం లో ప్రెస్ క్లబ్ జేఏసీ నిజ నిర్ధారణ కమిటీ సభ్యులు సింగిడి శంకరయ్య,బొంగొని శ్రీనివాస్,కార్య వర్గ సభ్యులు కళ్లెం శ్రీనివాస్,ఇమ్మడి విజయ్ జేఏసీ సభ్యులు రమాపతి రావు,అనీల్,రాజు, గంగాధర్ రాయికల్ ప్రెస్ క్లబ్ జేఏసీ సభ్యులు పాల్గొన్నారు.

## కామారెడ్డి బీసీ సంక్షేమ సంఘము ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి.

ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి. సెప్టెంబర్. 10.24.



మంగళవారం రోజున మధ్యాహ్నం 12 గంటలకు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ కామారెడ్డి లో చాకలి ఐలమ్మ.36. వ వర్ధంతి బీసీ సంక్షేమ సంఘం కామారెడ్డి జిల్లా విశాఖ ఆధ్వర్యంలో ఇట్టి కార్యక్రమానికి బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు సాప శివ రాములు నేత మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల ఎగువను పోరాట స్ఫూర్తి ప్రపంచానికి చాటి చెప్పిన నిప్పు కనిక మన తెలంగాణ వీర వనిత అని అన్నారు చాకలి ఐలమ్మ తెలంగాణ ప్రజల ఎగువను పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన మన తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ పదివేల ఎకరాల భూమిని పేద ప్రజలకు పంచిన ఘనత దొరలను ఎదిరించి భూస్వాములపై గర్జించిన వీరవనిత నిజాం దొరలను గడగడలాడించిన చిట్యాల చాకలి ఐలమ్మ దున్నేవాడిదే భూమి అన్న పోరాట తో ఆమె చిన్నతనం నుండి దొరల గడిల పైన నే ఆమె కన్నం కొట్టాలని అనుకునే ఆమె. 10 సెప్టెంబర్ 1985 లో ఆమె యుద్ధంలో మరణించెను ఆమె మరణం వార్తను ప్రజలు జీర్ణించుకోలేక చాలామంది మరణించినారు ఇట్టి కార్యక్రమం కి వచ్చిన బహుజన కుల సంఘాలు బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సాప శివరాములు నేత బీసీ జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ రాజయ్య ఎం మోహన చారి ఎన్ నారాయణరావు జిల్లా సహాయ కార్యదర్శి పి ప్రవీణ్ కుమార్ టౌన్ అధ్యక్షులు జే నరసయ్య అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు కే గంగారం లంబాడి హక్కుల పోరాట సమితి అధ్యక్షులు గణేష్ నాయక్ మందుల సంఘం అధ్యక్షులు శ్రీనివాసులు వడ్డెర సంఘం అధ్యక్షులు శ్రీను రజక సంఘం జిల్లా అధ్యక్షులు పట్టణ అధ్యక్షులు బహుజన కుల బాంధవులు పాల్గొన్నారు

# ప్రజా సేవామార్గంలో 'మద్దుల' అడుగులు

**ప్రజాసేవకే ప్రశాంత్ ప్రథమ ప్రాధాన్యత  శక్తి మేరకు ఊరి బాగు కోసం పనులు  సమస్యల పరిష్కారానికి ముందుకొస్తూ.. తన వంతుగా కృషి రెండు పదుల వయసులోనే సమాజశ్రేయస్సు కోసం ఆలోచన**



కరోనా విపత్కర పరిస్థితుల్లో నిత్యావసర వస్తువుల అందజేత నుంచి మొదలుకుని సీజనల్ డిసీజెస్ నేపథ్యంలో ఇటీవల ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు వరకు తన వంతుగా పలు కార్యక్రమాలు చేపట్టారు ఆ యువకుడు. ఉన్న ఊరికి సేవ చేయడంలో ముందుంటున్న సదరు యువకుడు గ్రామస్తుల ప్రశంసలు అందుకుంటున్నారు. ఆ యువకుడు వీణవంక మండల పరిధిలోని లస్మక్కపల్లి గ్రామానికి చెందిన మద్దుల ప్రశాంత్ పటేల్..రెండు పదుల వయసులోనే తోచినంతలో గ్రామం బాగుండాలనే ఆలోచనతో తన వంతుగా కార్యక్రమాలు చేపడుతున్నారు. ప్రస్తుత సమాజంలో సామాజిక స్పృహతో ఉండటం గొప్ప విషయమే అని ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఉరుకుల పరుగుల జీవనంలో.. స్వార్థపూరిత ప్రపంచంలో తమ మేలు, అభివృద్ధి కోసం మాత్రమే ఆలోచనలు, పనులు చేస్తుంటారు. అలాంటి పరిస్థితుల్లో తనతో పాటు తన ఊరు బాగుండాలని ఆలోచనతో తన శక్తి మేరకు ప్రశాంత్ మద్దుల పలు పనులు చేస్తున్నారు. ఉన్న ఊరికి సేవ చేయడమంటే కన్నతల్లికి సేవ చేయడమనే భావనతో ప్రశాంత్.. ఆది నుంచి ప్రజాసేవలో ముందుంటున్నారు. కరోనా కష్టకాలంలో నిత్యావసరాల అంజేత

ప్రపంచాన్నే గడగడలాడించి.. అతలాకుతలం చేసిన కొవిడ్ విపత్కర పరిస్థితుల్లో ఊరు, ప్రజల శ్రేయస్సు కోసం ప్రశాంత్ పటేల్ మద్దుల..నాడు పలువురికి నిత్యావసర వస్తువులను అందజేశారు. తన సొంత ఖర్చుతో సామగ్రి అందజేయడానికి ముందుకొచ్చి శభాష్ అనిపించుకున్నారు. దానితో పాటు గ్రామంలో చనిపోయిన పేదవారి కుటుంబాలకు ఆర్థిక సాయం చేసి..పలు కుటుంబాలకు అండగా నిలిచారు. సేవాగుణాన్ని చాటుకున్న ప్రశాంత్"మానవసేవ-మాధవసేవ" అని మాటల్లో చెప్పకుండా ఆచరణలో చేసి చూపించారు.. చూపిస్తున్నారు ప్రశాంత్ మద్దుల. లస్మక్కపల్లి గ్రామ పరిధిలో ప్రజల కోసం ఇటీవల సీజనల్ డిసీజెస్ నేపథ్యంలో 'ఉచిత వైద్య శిబిరం' ఏర్పాటు చేశారు. సుమారు 200 మందికి పైగా గ్రామస్తులు ఈ హెల్త్ క్యాంపులో పాల్గొన్నారు. 'ఆదిత్య ఆస్పత్రి' వారి సహకారంతో గ్రామస్తుల కోసం హెల్త్ క్యాంపు ఏర్పాటు చేసి సక్సెస్ చేసిన ప్రశాంత్‌ను ఊరి ప్రజలు అభినందిస్తున్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి

మద్దుల ప్రశాంత్ తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి గళం వినిపిస్తున్నారు. ఈ క్రమంలోనే తన శక్తి మేరకు కొన్ని పనులు సైతం చేస్తుండటం విశేషం. లస్మక్కపల్లి చెక్ డ్యామ్ కు మరమ్మతులు చేసి..నీటి వృథాను అరికట్టాలని ప్రశాంత్ ఆఫీసర్ల దృష్టికి తీసుకెళ్లారు. వర్షాల నేపథ్యంలో దారికి అడ్డుగా ఉన్న భారీ చెట్లు తొలగించేందుకు ప్రశాంత్ ముందుకొచ్చి.. తన సొంత ఖర్చుతో వాటిని క్లియర్ చేశారు. లస్మక్కపల్లి-నర్సింగాపూర్ ప్రధాన రహదారిపై రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెట్లు రోడ్డుకు ఆనుకుని ఇబ్బందికరంగా మారిన క్రమంలో..ప్రశాంత్ జేసీబీ సాయంతో వాటిని తొలగించారు. ప్రధాన రహదారిపై రోడ్డు బురదమయంగా మారడంతో..మొరం పోయించారు. స్వయంగా ఆయనే పారతో మొరం చదును చేసి రోడ్డు బాగు చేశారు. రెండు పదుల వయసులోనే నలుగురికి ఉపయోగపడే పనులు చేస్తూ 'సేవా మార్గంలో ప్రశాంత్' ముందుకు సాగుతుండటం పట్ల గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తూ.. ఆయన్ను అభినందిస్తున్నారు. సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ నాయకుడిగా పలు విషయాలను హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్ దృష్టికి తీసుకెళ్తూనే.. పలు పనులు ఆయన శక్తి మేరకు ప్రశాంత్ చేస్తుండటం అభినందనీయమని పలువురు అభిప్రాయపడుతున్నారు. ప్రజా సమస్యలను గుర్తిస్తూ..పరిష్కారానికి ముందుకు సాగుతున్న ప్రశాంత్.. భవిష్యత్తులో యువనాయకుడిగా మరింత ముందుకు సాగాలని, ఉన్నతస్థాయికి ఎదగాలని ఊరి ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

## మహేష్ కుమార్ గౌడ్ కు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే విజయరమణారావు

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :





తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షులు గా నియమితులైన బి. మహేష్ కుమార్ గౌడ్ ని మంగళవారం రోజున హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్వాటర్స్ లో మర్యాదపూర్వకంగా కలిసి వారికి శుభాకాంక్షలు తెలిపిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్,కరీంనగర్ సూడా చైర్మన్ కోమటి రెడ్డి నరేందర్ రెడ్డి,అంతటి అన్నయ్య గౌడ్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సై వెంకటేష్ కీ శుభాకాంక్షలు తెలిపిన బి ఆర్ ఎస్ నాయకులు

ప్రజా గొంతుక శ్రీరాంపూర్ ప్రతినిధి :




కాల్వ శ్రీరాంపూర్ మండల ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై వెంకటేష్ ని మర్యాదపూర్వకంగా కలిసి హార్థిక శుభాకాంక్షలు తెలియజేసిన, కాల్వ శ్రీరాంపూర్,బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు నూనెటి కుమార్ యాదవ్, బి ఆర్ఎస్ యువ నాయకులు పెంట రవి యాదవ్, పందిళ్ళ గ్రామ శాఖ యువత అధ్యక్షుడు దర్మల రవి,, బిఆర్ఎస్ యూత్ నాయకుడు తాత సాయి, వోడ్నాల రాజేశ్ పాల్గొన్నారు.

## ఘనంగా సాయి కిరణ్ జన్మదిన వేడుకలు.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 10:



మెదక్ జిల్లా. శివంపేట మండలం,పిల్లుట్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు పెద్దపులి సాయికిరణ్ పుట్టినరోజు సందర్భంగా సంగారెడ్డి లోని గణేష్ గడ్డ శ్రీ గణనాథుడి ఆలయాన్ని దర్శించుకోవడం జరిగింది. అలాగే జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రముఖ సంఘ సేవకులు, జాతీయ సేవారత్న అవార్డు గ్రహీత, బీసీ నాయకులు బండారి గంగాధర్,సాయి కిరణ్ కు హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పెద్దపులి మహేష్,బోన్ సాయికిరణ్, నాయిని మహేష్, గుర్రాల భూపాల్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,సెప్టెంబర్ 10:



మెదక్ జిల్లా.శివంపేట మండలం, వెంకయ్య తాండకు చెందిన బానోత్ కుమార్ అకస్మాత్తుగా మృతి చెందడం, ఆ విషయాన్ని తాండవాసుల ద్వారా తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకులు , తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా,బాధిత కుటుంబానికి పరామర్శించి ఆర్థిక సాయం నగదు, 5000 వేల రూపాయలు మరియు నెలకు సరిపడే నిత్యవసర సరుకులు అందజేశరు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్, ఆంజనేయులు, విఠల్ కోళ్ల రాజు, కిస్టు, తాండవాసులు తదితరులుపాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుని సన్మానించిన కొడకాంచి శ్రీనివాస్ గౌడ్.

శివంపేట.ప్రజాగొంతుక న్యూస్,సెప్టెంబర్ 10:



మెదక్ జిల్లా.శివంపేట మండల నూతన ప్రెస్ క్లబ్ షేక్ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్ ను ఘనంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సన్మానించిన శాలవలతో ఘనంగా సన్మానించిన వారిలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొడకంచి శ్రీనివాస్ గౌడ్, బాసంపల్లి శ్రీనివాస్ గౌడ్, చాకరి మెట్ల మాజీ దేవస్థానం డైరెక్టర్ హరి శంకర్ గౌడ్, మాజీ సర్పంచ్ హంస బాయ్, హరి సింగ్, ఎస్. నారాయణరావు, డి. కృష్ణ,కొడకంచి లింగం గౌడ్,పాండ్యా నాయక్, ముద్దగల్ల నర్సింలు ఘనంగా సన్మానించి అభినందించారు.

## ఫరీదుపేట గ్రామం లో ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి.

ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి. సెప్టెంబర్ 10.24.




తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీర వనిత చాకలి ఐలమ్మ.వర్ధంతి సందర్భంగా ఫరీద్ పేట్ గ్రామం లో ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించడం జరిగింది, ఈ కార్యక్రమం లో రజక సంఘ సభ్యులు, అంబేద్కర్ సంఘ సభ్యులు గ్రామస్థులు పాల్గొనడం జరిగింది.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ లో భూస్వాముల మీద, పెత్తందరుల మీద మన భూముల కోసం, రైతుల కోసం పోరాటం చేసిన వీర వనిత ఐలమ్మ అని, అలాంటి వీర వనితని స్మరించుకోవడం, వారికీ నివాళ్ళు అర్పించడం మన బహుజనుల యొక్క బాధ్యత అని కొనియాడారు  ఇలాంటి కార్యక్రమాలు మున్ముందు పెద్ద ఎత్తున జరుపుకోవాలని సంఘ సభ్యులు, గ్రామస్తులు కోరడం జరిగింది.

## మృతి చెందిన స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో గల మోత్కులగూడెం నకు చెందిన నిమ్మ కుమారస్వామి నాలుగు సంవత్సరాల క్రితం అనారోగ్యానికి గురికాగా వైద్యం నిమిత్తమై లక్షల్లో ఖర్చుపెట్టిన గాని ఆగస్టు 31వ తేదీన మృతి చెందాడు వారి కుటుంబానికి చేయూత నిచ్చేందుకై 1993–94 పదవ తరగతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జమ్మికుంటలో చదివిన పదవ తరగతి మిత్రులు 16,300 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు శోక సముద్రంలో ఉన్న కుటుంబాన్ని బాల్యమిత్రులు ఓదార్చారు ఈ కార్యక్రమంలో మయూరి శ్రీధర్ ఓ ల్లాల మధు రవి సంపత్ సదానందం రాజేందర్ రాజమౌళి మల్లేష్ రఘు బాబు తదితరులు పాల్గొన్నారు.



## చాకలి ఐలమ్మ 39 వ వర్ధంతి.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 10:

మెదక్ జిల్లా. శివంపేట మండలం,గోమారం గ్రామంలో రజక సంఘం ఆధ్వర్యంలో కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నర్సాపూర్ మాజీ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు అధ్యక్షులు పెద్ద పట్లూరి మాధవరెడ్డి,రాష్ట్ర ఆరెకటిక సంఘం అధ్యక్షులు సుధాకర్, గ్రామ రజక సంఘం అధ్యక్షుడు మంచోళ్ళ పోచయ్య, సతీష్, శీను,యాదగిరి,మల్లేశా, కుంట లక్ష్మణ్,అశోక్,నరసింహులు సంఘం సభ్యులు పాల్గొన్నారు.



## చత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో మహా గణపతి నవరాత్రి ఉత్సవాలు

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి



వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని చిన్న కొర్పోల్ గ్రామం లోని చత్రపతి శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహాగణపతి నవరాత్రి ఉత్సవాల లో భాగంగా విగ్రహ దాత చింతల కవిత, వేణుగోపాల్ గౌడ్, ఆధ్వర్యంలో గణనాథుని మూడవరోజు పూజలో పాల్గొని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గై స్వరూప, సంపత్, మాజీ సర్పంచ్ కర్ర వీరలక్ష్మి, వెంకట్ రెడ్డి ,యూత్ సభ్యులు బన్నీ, గంగాపురి వరుణ్, సందేశ్, చింతల రామ్ చరణ్, చిర బోయిన అరవింద్, కొయ్యడ నాగరాజు, సిద్దు బొడ్డుపల్లి, ఎలుక జీవన్, గ్రామ కరోబార్ పిట్టల రాజు, నాగార్జున్ కాంగ్రెస్ కార్యకర్తలు గంగపురి చంద్రమౌళి, కొయ్యాడ రాజు, కొయ్యడ అయిలయ్య గౌడ్ ,తొగరు రాజు , చిరబోయిన కోమల, యాదగిరి, చిరబోయిన కవిత– ఆగయ్య తదితరులు పాల్గొన్నారు

# పెండింగ్ లో వున్న ఉపాధ్యాయుల డిఏ, పిఆర్ సి, లను విడుదల చేయాలి.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 10:



తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ టి పి టి ఎఫ్ సభ్యత్వ నమోదు లో భాగంగా ఈ రోజు శివంపేట మండలంలోని పలు పాఠశాలలను సందర్శిస్తూ, సమస్యలను సేకరించారు. అనంతరం జిల్లా కార్యదర్శులు ఎస్,సాయిబాబాఎస్ ఆర్, సురేష్ రెడ్డి , కె,సుదర్శన్ మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయులకు పెండింగ్ లో ఉన్న డి ఏ లను విడుదల చేస్తూ, పిఆర్సీని వెంటనే ప్రకటించాలని రాష్ట్రంలోని ప్రతి ప్రాథమిక పాఠశాలకు, తరగతికి ఒక ఉపాధ్యాయుడిని నియమించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అన్ని ప్రాథమిక పాఠశాలలకు పి.ఎస్.హెచ్.ఎం. పోస్టులను మంజూరు చేసి, డీఈడీతో పాటు బీఈడీ అర్హత కలిగిన ఎస్జీటీ ఉపాధ్యాయులకు కూడా పదోన్నతులు కల్పించాలని కోరారు. ఆర్థిక శాఖ వద్ద పెండింగ్లో ఉన్న అన్ని బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.సిపిఎస్ విధానం రద్దు చేసి వెంటనే ఓ పి ఎస్ ను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కేజీబీవీ మరియు యూఆర్ఎస్ ఉపాధ్యాయులు మరియు సిబ్బందికి కనీస మూలవేతనం చెల్లించాలని, మహిళా ఉపాధ్యాయుల మాదిరిగా 27 సెలవులు మంజూరు చేయాలని , సమగ్ర శిక్షా అభియాన్ లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను అందరిని రెగ్యులర్ చేసి అందరికీ మినిమం టైం స్కేల్స్ ను వర్తింపచేయాలని మరియు,317 జీవో ద్వారా మ్యూచ్ వల్ బదిలీ చేయబడిన ఉపాధ్యాయులకు బదిలీలు చేపట్టాలన్నారు. 317 జీవోలో స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులకు మరియు పెండింగ్ లో ఉన్న 13 జిల్లాల స్పౌజ్ కేటగిరి ఉపాధ్యాయులకు వెంటనే న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల బాధ్యులు ఎస్,నారాయణ్ గౌడ్వరగంటీ సంతోష్ కుమార్ మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# యువత యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదానం

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి



వరంగల్ జిల్లా నెక్కొండ మండలం గణపతి నవరాత్రులను పురస్కరించుకొని మండల కేంద్రంలోని తహసిల్దార్ సెంటర్లో యువత యూత్ ఆధ్వర్యంలో మంగళవారం రోజు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన సీఐ చంద్రమోహన్ అన్నదాన కార్యక్రమాన్ని సిఐ చంద్రమోహన్, టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ మారం రాము, లు ప్రారంభించారు అనంతరం సిఐ చంద్రమోహన్ మాట్లాడుతూ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా గొప్ప విషయమని తెలిపారు గత 30 సంవత్సరాల నుండి యువత యూత్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తూ, ప్రజల సహాయ, సహకారాలు, పొందుతున్నారనీ టిపిసిసి సభ్యులు రంజిత్ రెడ్డి అన్నారు సహజంగా అన్నదానాలు ఇతర రోజుల్లో చేస్తారు , కానీ మంగళవారం చుట్టుపక్కల గ్రామాల నుంచి సంతకు వచ్చే ప్రజలు ఉంటారు, విరందరికీ అన్నదానం పెట్టాలనే ఉద్దేశంతో అన్ని రాజకీయ పక్షాలు, అన్ని కమ్యూనిటీలను ఆహ్వానించి, వారందరి చేత సేవా కార్యక్రమాం యువత యూత్ నిర్వాహకులు జరిపిస్తారు ఈ కార్యక్రమంలో సీఐ చంద్రమోహన్, రంజిత్ రెడ్డి, మారం రాము, అన్నదాత శేఖర్ రెడ్డి దంపతులు, అన్నదానానికి ముందుగా మహాగణపతిని దర్శించుకుని ప్రత్యేక పూజలు వెద పండితులు బూరుగుపల్లి, అభి శాస్త్రి బృందం చే నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కీ అశోక్, కొల్లు సుబ్బారెడ్డి మూసిన శ్రీనివాస్, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, భారతీయ జనతా పార్టీ ఉమ్మడి జిల్లాల సోషల్ మీడియా కన్వీనర్ శ్రీరంగం సాగర్, మేరుగు విజయ్, చల్లా పాపిరెడ్డి , సత్యం ,మాజీ ఉపసర్పంచ్ వీరభద్రం ,ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు బొడా శ్రీకాంత్ నాయక్ ,కొల్లు రామచందర్, పట్టణ ఆర్యవైశ్య సంఘం బాధ్యులు తాళ్లూరి లక్ష్మయ్య, తాళ్లూరి నరసింహ స్వామి, గన్ను సత్యం ,నంగునూరీ కృష్ణమూర్తి లు , యువత యూత్ బాధ్యులు శ్రీరంగం సంపత్, మోడేం.సురేష్, శ్రీరంగం శ్రీనివాస్, గంధం సుధాకర్, కుసుమ చెన్నకేశవులు, మహమ్మద్ అన్వర్, తెరలు ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు

# చాకలి ఐలమ్మ జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకం

ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: చాకలి ఐలమ్మ జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని తెలంగాణ సాయుధ పోరాటంలో రజాకారులని ఎదిరించిన వీరవనిత, గొప్ప ధైర్యశాలి అని చాకలి ఎస్సీ సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు సట్టు నాగయ్య రజక, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు తల్లమల్ల హస్సేన్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎంజీ రోడ్ లో గల మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద చాకలి ఐలమ్మ 39వ వర్ధంతిని పురస్కరించుకుని మంగళవారం ఆమె చిత్రపటానికి చాకలి ఎస్సీ సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు సట్టు నాగయ్య ఆధ్వర్యంలో పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీర తెలంగాణ విప్లవ పోరాటం లో విసునూరి భూస్వాములను ఎదిరించి తరిమి కొట్టిన వీరవనీత చాకలి ఐలమ్మ ఆదర్శం, త్యాగం మరువలేనిదని కొనియాడారు. తన పంట పొలాలను రక్షించడమే కాకుండా, సబ్బండ కులాల పంట పొలాల రక్షించి, వారికి వేల ఎకరాల పంట పొలాలను పంచిపెట్టిన ఘనత ఐలమ్మదని తెలిపారు. ఐలమ్మ విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేయాలని, సూర్యాపేటలో జిల్లా కేంద్రంలో చాకలి ఐలమ్మ విగ్రహాన్ని నెలకొల్పాలని డిమాండ్ చేశారు. సమాజంలో కులగనన ప్రక్రియను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే చేపట్టాలని కులగనణ చేపడితే విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో బహుజన కులాలకు న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చాకలి ఎస్సీ సాధన సమితి జిల్లా అధ్యక్షులు బూతరాజు ఉపేందర్, ఏనుగంటి లింగయ్య, ఎల్లయ్య, బిక్షం, సోమయ్య, వెంకన్న, భద్రయ్య, మహిళా జిల్లా నాయకులు అన్నెపర్తి పద్మ, చెరుకు యాకలక్ష్మీ, భూతరాజు శైలజ, కోడూరు నిర్మల, ఎల్లుట్ల పద్మ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ములకలపల్లి మల్లేష్, ఆత్మకూరు మండల అధ్యక్షులు కోడి రవి, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు బోయిల్ల అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన వైద్యం అందించడానికి ప్రభుత్వ ఆసుపత్రి

ప్రజలకు సేవలు అందించడానికి సిద్ధంగా ఉన్నాం

జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రి ఇన్చార్జి సూపర్డెంట్ పారిపెల్లి శ్రీకాంత్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్



జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రి ఇంచార్జ్ సూపర్డెంట్ గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ పారిపెల్లి శ్రీకాంత్ రెడ్డి ప్రస్తుతం హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో జనరల్ సర్జన్ గా విధులు నిర్వహిస్తున్న శ్రీకాంత్ రెడ్డి ని జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రి కి ఇంచార్జ్ గా నియమించడం వల్ల జమ్మికుంట పరిసర ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అధించడానికి జిల్లా కలెక్టర్ ఆదేశాను సారం శ్రీకాంత్ రెడ్డి ని నియమించడం జరిగింది.శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ వారంలో సోమవారం మరియు గురువారం గర్భిణీ స్త్రీలకు ప్రత్యేక వైద్యులను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఆస్పత్రిలో తగిన సిబ్బంది కూడా ఉన్నారు అని అన్నారు. జమ్మికుంట పరిసర ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే నా లక్ష్యం అని ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# చాకలి ఐలమ్మ పోరాటం భావితరాలకు స్ఫూర్తి



ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ పోరాటం భావితరాలకు స్ఫూర్తి అని సిపిఎం మండల కార్యదర్శి కారం పుల్లయ్య అన్నారు. మంగళవారం దుమ్ముగూడెం మండలం ములకపాడు సెంటర్ యలమంచి సీతారామయ్య భవనంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు యలమంచి వంశీకృష్ణ అధ్యక్షతన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి సభను నిర్వహించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కారం పుల్లయ్య మాట్లాడుతూ ఎర్రజెండా ముద్దుబిడ్డ వీర వనిత చాకలి ఐలమ్మ చేసిన పోరాటం భావితరాలకు స్ఫూర్తిని అని, అదేవిధంగా భూమి, భుక్తి, వెట్టి చాకిరి విముక్తి కోసం వీరనారి చాకలి ఐలమ్మ సాయుధ పోరాటం చేశారు అని అన్నారు. నిజాం నవాబుకు భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడిన ఘనత ఐలమ్మదని గుర్తు చేశారు. కౌలు భూమిలో తను పండించిన పంటను దేశ్ముక్, రేపాక రామచంద్ర రెడ్డి తన అనుచరులతో పండించిన పంటను తరలించుకోవడానికి ప్రయత్నించగా వీర వనిత చాకలి ఐలమ్మ తిరుగుబాటు చేసి తరిమికొట్టింది అన్నారు, ఇదే వీర తెలంగాణ రైతాంగ పోరాటానికి నాంది పలికింది. బాంచన్ నీ కాళ్లు మొక్కుతా దొర అనే బతుకులను మార్చడానికి త్యాగం చేసిందన్నారు అలాంటి వీరవనిత స్ఫూర్తితో భవిష్యత్తు సమస్యలు పరిష్కారం కోసం అనేక ఉద్యమాల పోరాటాల్లో యువత పాల్గొనాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మర్మం చంద్రయ్య, మండల అధ్యక్ష కార్యదర్శులు పూనెం కనకదుర్గ, మిడియం జయ, మడకం శ్రీరాములు, వర్స చిన్నారావు, సోడి శ్రీనివాసరావు, సుజాత, కాసు, సునంద తదితరులు పాల్గొన్నారు.

# గౌడ యువజన సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్



గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటీ గౌడ యువజన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాధుని మండపం దగ్గర మంగళవారం మొగుదాల రమేష్ గౌడ్ దంపతులు, బత్తుల విప్లవ గౌడ్ దంపతులు మునుకుంట్ల సత్యనారాయణ పద్మావతి మహా అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ మహా అన్నదాన కార్యక్రమానికి సుమారుగా 2000 మంది హాజరుకాగా తొమ్మిది రకాల వంటకాల తో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు., ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.,.ఈ కార్యక్రమంలో గౌడ్ సంఘం అధ్యక్షుడు చింతకింది అంజయ్య గౌడ్ గౌవరవా అధ్యక్షుడు బత్తుల లక్ష్మయ్య గౌడ్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్ కౌన్సిలర్ సంధగాళ్ళ విజయ సతీష్ గౌడ్ బొడిగే అరుణ బాలకృష్ణ గోపాగోని లక్ష్మణ్ గౌడ్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు చెవగొని మహేష్ గౌడ్ గౌడ్ సంఘం సభ్యులు యువజన కమిటీ సభ్యులు చేర్కు లింగస్వామి తో లింగస్వామి ఉష్కగుల నాగరాజు ఉడుగు నర్సింహ పబ్బు శ్రీకాంత్ సూర్వి బాలరాజు తొర్పున్యారి రవి గౌడ్ వర్కాల జయకృష్ణ చెరకు రాజు గౌడ్ %డ%గౌడ్ సంఘం నాయకులు తొర్పునూరి వెంకటేష్ గౌడ్ చెవగొని వెంకటేష్ ఉష్కగుల రమేష్ సందగాళ్ళ నాగరాజు గౌడ్ బొంగు రమేష్ గౌడ్ నందగిరి సాయి గౌడ్ చెరకు కృష్ణ గౌడ్ గౌడ్ సంఘం నాయకులు గౌడ్ యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని కలిసిన ఎన్ ఎస్ యు ఐ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షునిగా నియమితులైన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కరీంనగర్ ఎన్ ఎస్ యు ఐ ఉపాధ్యక్షులు మొహమ్మద్ ఇమ్రాన్ మరియు ఎన్ ఎస్ యు ఐ కరీంనగర్ జిల్లా కార్యదర్శి పల్నాటి అభిలాష్ లు హృదయపూర్వక అభినందనలు తెలియజేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ డిగ్రీ చదువుతున్న సమయంలో విద్యార్థి దశలో ఎన్ఎస్యూఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడిగా, జాతీయ యువజన కాంగ్రెస్ కార్యదర్శిగా పని చేశాడు ఆ తరువాత పీసీసీ కార్యదర్శిగా, అధికార ప్రతినిధిగా, పీసీసీ ప్రధాన కార్యదర్శిగా2018 సెప్టెంబర్ 18న రాష్ట్ర ఎన్నికల కమిటీలో కాంగ్రెస్ మేనిఫెస్టో కమిటీ కన్వీనర్గా 2021 జూన్ 26న పీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా 2022 డిసెంబర్ 10న కాంగ్రెస్ రాజకీయ వ్యవహారాల కార్యనిర్వాహక కమిటీలోప్రత్యేక ఆహ్వానితుడిగా, 2023 జూన్ 20న తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీ–పీసీసీ) ఎన్నికల కమిటీలో సభ్యుడిగా నియమితులయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఎమ్మెల్సీగా ఎన్నుకోబడ్డారు. ఇలా ఎన్ ఎస్ యు ఐ నాయకుని హోదా నుండి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షునిగా నియమితులయ్యారు. ఈరోజు దాదాపుగా 35 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీకి నమ్మకంగా పార్టీ ఆదేశాలను శిరసా వహిస్తూ ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా కరుడుగట్టిన కాంగ్రెస్ పార్టీ నాయకునిగా క్రమశిక్షణతో ఎల్లప్పుడూ పార్టీ సేవా కార్యక్రమాలు చేసుకుంటూ మరియు ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల మీద ప్రజాగాళాన్ని వినిపించుకుంటూ ఎన్ని కష్టాలు వచ్చినా ఒకటే జెండా ఒకటే జెండాగా పనిచేసుకుంటూ ఉన్నందుకు మహేష్ అన్న మంచి గౌరవం దక్కిందని తెలియజేస్తున్నాము.మహేష్ అన్న కష్టాన్ని మరియు అన్న నిబద్ధత నీ దృష్టిలో ఉంచుకొని పార్టీ అధిష్టానం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షునిగా నియమించడం ఆనందదాయకంగా ఉందని మరియు పార్టీలో నిజాయితీగా కష్టపడ్డ వ్యక్తులకి ఏనాటికైనా తగిన గుర్తింపు వస్తుందని ఇదే స్ఫూర్తిగా తీసుకొని యువత అందరూ ఉత్సాహంతో పని చేయాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు మొహమ్మద్ ఇమ్రాన్, ఎన్ ఎస్ యు ఐ కరీంనగర్ జిల్లా కార్యదర్శి పల్నాటి అభిలాష్, ఎన్ ఎస్ యు ఐ హుజురాబాద్ నియోజకవర్గ నాయకులు సమీర్, రాజేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# అబుదాబిలో జరిగే ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ గ్లోబల్ సమ్మిట్ ను విజయవంతం చేయండి



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో ఈనెల 15న దుబాయిలోని అబుదాబిలో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగే గ్లోబల్ కన్వెన్షన్ సమ్మిట్ ను జయప్రదం చేయాలని ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ గ్లోబల్ కన్వెన్షన్ సమ్మిట్ మీడియా చైర్మన్, కోర్ కమిటీ ఫైనాన్స్ కమిటీ సభ్యులు, ప్రఖ్యాత చీఫ్ లైఫ్ ఇన్సూరెన్స్ అడ్వైజర్ కౌటికె విఠల్ అన్నారు. అంతర్జాతీయంగా జరుగుతున్న ఈ సదస్సు ఎంతో ప్రతిష్టాత్మ కమైనది అనిఇందులో అంతర్జాతీయ వ్యాపార సదస్సుతోపాటు, మంత్రముగ్ధం చేసే సాంస్కృతిక కార్యక్రమాలు యువతకు ఉద్యోగ అవకాశాలు, వార్తలేఖ ఆవిష్కరణ, యువజన కార్యక్రమాలు, ప్రతిష్టాత్మక అవార్డులు, స్టార్ట్ అప్ అవకాశాలు, పోటీ ప్రపంచంలో నూతన వ్యాపార అవకాశాల తోపాటు వివిధ ప్రదర్శన స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పాల్గొన్న వారికి లక్కీ డ్రా లో విలువైన బహుమతులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ గ్లోబల్ కన్వెన్షన్ కు ప్రపంచ నలుమూలల నుండి ప్రముఖులు, వీఐపీలు, వివిధ రంగాల్లో రాణిస్తున్న వ్యాపార ప్రతినిదులు ఈ సమ్మిట్ లో పాల్గొంటున్నట్లు తెలిపారు. ఎంతో అనుభవం గల శ్రేయాస్ మీడియా ద్వారా ఈ ఈవెంట్స్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అబుదాబిలో జరిగే ఈ గ్లోబల్ కన్వెన్షన్ కు అందరిని మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నామని, మీరు సన్నధమయ్యేటప్పుడు విమాన టికెట్లు, వీసా, స్థానిక కరెన్సీ ,మెడికల్ కిట్టు, పాస్పోర్టు వాం యూనిఫారం, ప్రయాణ బీమా కాఫీ, వామ్ ఐడి కార్డు తో పాటు ప్రయాణ సామాగ్రితో సన్నద్ధం కావాలని తెలిపారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా జరిగే ఈ సమ్మిట్ ను ఆర్యవైశ్యులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్



జమ్మికుంట పట్టణంలో చాకలి ఐలమ్మ 39 వ వర్ధంతి సందర్భంగా చాకలి ఐలమ్మ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన జమ్మికుంట మునిసిపల్ ఛైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆమె ఆశయాలను మనమందరం ముందుకు తీసుకుపోవాలని,ఆమె పోరాట పటిమను, ఉద్యమ స్ఫూర్తిని ఆయన గుర్తు చేశారు..ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు...

# పి డి ఎస్ యు జిల్లా జనరల్ కౌన్సిల్ ని విజయవంతం చేయండి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి

ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనరల్ కౌన్సిల్ ని సెప్టెంబరు 12వ తేదీన పాల్వంచ పట్టణంలో నిర్వహించబోతున్నట్లు ఈ కౌన్సిల్ కు విద్యార్థులు, అన్ని వర్గాల ప్రజలు సహకరించి విజయవంతం చేయాలని పి డి ఎస్ యు జిల్లా కోశాధికారి జె గణేష్ టేకులపల్లిలో తెలిపారు. టేకులపల్లి మండల పి డి ఎస్ యు ముఖ్యుల సమావేశంలో పాల్గొన్న గణేష్ మాట్లాడుతూ గత 50 సంవత్సరాలుగా ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం శాస్త్రీయ విద్య సాధనకై, సమసమాజ స్థాపన లక్ష్యంగా పోరాడుతూ విద్యారంగంలో కనీస మౌలిక సదుపాయాలపై, సమస్యల పరిష్కారం కొరకు ఉద్యమలనజ నిర్వహిస్తుందని

విద్యార్థుల పక్షాన నిలబడుతూ రాజీలేని ఉద్యమాలను నిర్వహించిందని నేడు పెరిగిపోతున్న సామ్రాజ్యవాద విష సంస్కృతి, ప్రైవేటీకరణ, కార్పొరేటికరణ వలన విద్య కూడా ఒక వ్యాపార సరుకుగా మారిందని విద్యావ్యవస్థలో పాలకులు తమ అవసరాలకు అనుగుణంగా అనేక మార్పులను చేశారని అశాస్త్రీయ భావజాలాలతో నిండిన విద్యావ్యవస్థ విద్యార్థులను బానిసలుగా తయారు చేస్తుందని ప్రభుత్వ విద్యారంగాన్ని నీరు కారుస్తూ ప్రైవేటు, కార్పోరేట్ విద్యా వ్యవస్థకు పెద్ద పీఠం వేస్తూ ప్రభుత్వ విద్యాసంస్థలను సమస్యలకు నిలయాలుగా మారుస్తున్నారని ఇలాంటి తరుణంలోని జరుగుతున్న ఈ కౌన్సిల్ లో అనేక అంశాలను చర్చించి సంస్థ భవిష్యత్ కార్యాచరణకై నిర్వహిస్తున్న కౌన్సిల్ కి అన్ని వర్గాల ప్రజలు సహాయ సహకారాలు అందించి విజయవంతం చేయాలని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు.వర్షిణి.శ్రీజ,అనుష రాజేశ్వరి.ప్రియాంక.మేఘన.భరత్. సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీటీఓ కార్యాలయంలో చాకలి ఐలమ్మ వర్ధంతి

విప్లవ ధ్రువతార ఐలమ్మ తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత ఎంపీ ఓ లక్ష్మయ్య

ప్రజా గొంతుక సెప్టెంబర్ 10 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధి



ములకలపల్లి మండలంలోని ఎంపిడిఓ కార్యాలయంలో చాకలి ఐలమ్మ వర్ధంతిని ఎంపిఓ లక్ష్మయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.చిట్యాల ఐలమ్మ చాకలి ఐలమ్మగా గుర్తింపు పొందిన తెలంగాణ ఉద్యమకారిణి వీరవనిత అని సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన స్త్రీ ధైట్కర్యశాలి చాకలి ఐలమ్మ అని కొనియాడారు.వరంగల్ జిల్లా రాయపర్తి మండలం క్రిష్టాపురం గ్రామంలో 1895 సెప్టెంబరు 26 న ఓరుగంటి మల్లమ్మ సాయిలుకు నాలుగవ సంతానంగా చాకలి ఐలమ్మ జన్మించింది.వీరిది వెనుకబడిన కుటుంబం.చాకలి కులవృత్తే వారికి జీవనాధారం.పాలకుర్తికి చెందిన చిట్యాల నర్సయ్యతో ఐలమ్మ బాల్య వివాహం జరిగింది.వీరికి ఐదుగురు కుమారులు ఒక కుమార్తె.1940–44 మధ్య కాలంలో విస్నూర్ లో దేశ్ముఖ్,రజాకర్ల అరాచకాల పై ఎదురు తిరిగి ఎర్రజెండా పట్టింది అని అగ్రకులాల స్త్రీలు,దొరసానులు తమను కూడా దొరా అని ఉత్పత్తికులాల బీసీ కులాల చేత పిలుపించుకొనే సంస్కృతికి చరమగీతం పాడినవారిలో ఐలమ్మ ముందంజలో ఉన్నారు.దొరా అని పిలువకపోతే ఉన్నతకులాలతో పాటు వారి అనుంగు ఉంపుడుకత్తెలలో కూడా ఉన్న రాక్షస ప్రవృత్తి అనేక పీడన రూపాలలో బయటకు వచ్చేది.వెనుకబడిన కులాల మీద ఆ పీడన రూపాలు విరుచుకుపడేవి.తమను దొరా అని పిలువని ఉత్పత్తి కులాల స్త్రీల మీద తమ భర్తలను ఉసిగొల్పి,దగ్గరుండి అఘాయిత్యం చేయించేవారు.ఈ భూమి నాది పండించిన పంటనాది,తీసుకెళ్లడానికి దొరెవ్వడు,నా ప్రాణం పోయాకే ఈ పంట,భూమి మీరు దక్కించుకోగలరు అంటూ మాటల్ని తూటాలుగా మల్చుకొని దొరల గుండెల్లో బడబాగ్నిలా రగిలిన తెలంగాణ రెట్కతాంగ విప్లవాగ్ని చాకలి అయిలమ్మ.ప్రజా పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచిన ఐలమ్మ సెప్టెంబర్ 10,1985 న అనారోగ్యంతో తుది శ్వాస విడిచింది అని మాట్లాడారు ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతంకు వినతి పత్రం

2024 స్థానిక ఎన్నికలు నిర్వహించి ఎస్సీ కులాలకు ప్రాధాన్యత కల్పించాలని కోరారు

ప్రజా గొంతుక న్యూస్( ప్రతినిధి )సెప్టెంబర్ 10 /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



(కొత్తగూడెం) షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాస్, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరి ప్రీతం కు హైదరాబాద్ సంక్షేమ భవన్ లో మంగళవారం కలిసి వినతి పత్రం అందజేశారు. ఏజెన్సీ ప్రాంత ఎస్సీ కులాలను ఎస్సీలుగా గుర్తించి వెనుకబాటుతనానికి గురైన ఏజెన్సీ ప్రాంత ఎస్సి కులాలను అభివృద్ధిలో ముందు ఉంచాలని చైర్మన్ కు విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినాక ఏజెన్సీ ప్రాంత ఎస్సి కులాల తొలగించిన స్థానిక రిజర్వేషన్ అమలు చేయాలి. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ఎస్సీ కులాల జనాభా పెరిగిన%శీ% దున ఎస్సీ రిజర్వేషన్ 20 శాతం పెంచాలని తెలియజేశారు.విద్య ఉద్యోగ,ఉపాధి,రాజకీయపరంగా ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంత ఎస్సి కులాలకు నామినేట్ పదవులు కేటాయించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక బిఆర్ఎస్ ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హాయంలో ఏజెన్సీ ప్రాంత సభ్యులకు తీరని అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంత ఎస్సి కులాలకు ఉమ్మడి రాష్ట్రంలో జరిగిన అభివృద్ధినీ చేయాలని తెలంగాణా రాష్ట్ర ముఖ్యమత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడే న్యాయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు రజిని అంబేద్కర్, షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట జేఏసీ నాయకులు లింగంపల్లి చంద్రయ్య, బి.సంపత్ కుమార్, కందే మహేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# గణేశ్ మండపాలకు జియో ట్యాగింగ్ ద్వారా భద్రత:

## రామగుండం కమీషనరేట్ పరిధిలో4656 గణేష్ విగ్రహాలు

## పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్





ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా రామగుండము పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి మంచిర్యాల జోన్ పరిదిలో గణేశ్ ఉత్సవాలను, నిమజ్జన శోభ యాత్ర ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా నిర్వహించేందుకు ముందస్తు పటిష్ట చర్యలలో భాగంగా ఆధునిక శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ అన్ని వినాయక మండపాల ప్రతిమలకు జియో ట్యాగింగ్ అనుసంధానం చేయడం జరుగుతుందని పోలీసు కమిషనరేట్ పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా 2405 మరియు మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా 2251 మొత్తం రామగుండం పోలీస్ కమిషనర్ వ్యాప్తంగా 4656 విగ్రహాలకు ఈ సంవత్సరం పోలీస్ నిబంధనల ప్రకారం ఆన్లైన్ లో అనుమతి తీసుకొన్నారని అని రామగుండము పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్., ఐజి ఒక ప్రకటన లో తెలిపారు. ఇందుకోసం పోలీస్ స్టేషన్ పరిధిలో పెట్రోలింగ్ నిర్వహించే బ్లూకోర్ట్స్ సిబ్బంది గణేశ్ మండపాలను క్షేత్రస్థాయిలో సందర్శించి పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లో నెలకొల్పిన వినాయక మండపాల వివరాలను పోలీసులు ఆఫ్లైన్ తో పాటు ఆన్లైన్లో తెలుసుకొని ట్యాబ్‌ల ద్వారా సంబంధిత గణేశ్ మండపాల ఫోటోలను తీసుకోవటంతో పాటు నిర్వాహకులకు సంబంధించి పూర్తి సమాచారాన్ని వెబ్ అప్లికేషన్ ద్వారా క్షేత్రస్థాయిలో జియో ట్యాగింగ్‌కు అనుసంధానం చేయడం జరుగుతుంది. ఇందులో నిర్వాహకులు పాటించాల్సిన నియమాలు, మండపం ఏర్పాటు, నిమజ్జనం ఏరోజు, ఎక్కడ చేస్తారనే వివరాలు, నిమజ్జన సమయం, రూట్ తో పాటు భద్రతా చర్యలపై పర్యవేక్షణ ఉంటుంది. మండపాలకు సంబంధిత పోలీస్ స్టేషన్ లో ఉన్న బ్లూ కోల్ట్స్, ప్యాట్రో కార్ డేటాను పోలీస్ యాప్ తో కనెక్ట్ చేశారు. ఎక్కడ ఎలాంటి సమస్యలు తలెత్తినా, సమస్యాత్మక ప్రాంతాలతో పాటు మండపాల వద్ద ఎలాంటి సెక్యూరిటీ సమస్య తలెత్తినా సమాచారం అందిన వెంటనే అప్లికేషన్ లోని లోకేషన్ ఆప్షన్ను నొక్కగానే వెంటనే మండపం ఏర్పాటు చేసిన ప్రాంతం తెలుస్తుంది క్షణాల్లో చేరుకునేందుకు అవకాశం ఉంటుంది అని సిపి తెలిపారు. పోలీస్ అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటూ, ప్యాట్రో కార్, బ్లూ క్లోట్స్ సిబ్బంది, అధికారులు, 24ళ7 పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుంది అన్నారు. భక్తికి సంబంధించిన పాటలే ఉండాలి తప్ప ఇతర మతాల వారిని, ఇతర వ్యక్తులను ఇబ్బంది పెట్టే విధంగా, కించపరిచే విధంగా, లా అండ్ ఆర్డర్ సమస్య తలెత్తే విధంగా ఎలాంటి గొడవలు జరిగిన చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఏమైనా అనుకోని సంఘటనలు జరిగితే తక్షణమే పోలీసు వారికి సమాచారం అందించాలని సూచించారు. అదేవిధంగా నిమజ్జనం రోజు తీసుకోవాల్సిన నిబంధనలు, ఆంక్షలు పాటించాలని, ఏలాంటి గొడవలు, అవాంఛనీయ సంఘటనలు, ప్రమాదాలు జరగకుండా శాంతియుత వాతావరణంలో శోభయాత్ర సాగేలా పోలీసులకు సహకరించాలని కోరారు.

# తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శిగా కందుల సదాశివు

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :



ఓదెల మండలం కనగర్తి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ,మాజీ రైతు సమన్వయ సమితి జిల్లా డైరెక్టర్ కందుల సదాశివు ని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శిగా నియమిస్తూ ఉత్తరాలు జారీ చేసిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఈ సందర్భంగా కందుల సదాశివు మాట్లాడుతూ,, తన నియామకానికి సహకరించిన చీమ శ్రీనివాస్ , గుండేటి ఐలయ్య యాదవ్ కు కృతజ్ఞతలు తెలిపారు 2001 నుండి మాలిదశ తెలంగాణ ఉద్యమంలో 2014 రాష్ట్రం ఏర్పడే వరకు తన వంతుగా పోరాడినట్టు గుర్తు చేశారు తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం కోసం తనవంతుగా కృషి చేస్తానని తెలిపారు.

# వీర వనిత చాకలి ఐలమ్మ. జిల్లా కలెక్టర్. ఆశీష్.

ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి. సెప్టెంబర్ 09.24.



కామారెడ్డి: వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన వీర వనిత చాకలి ఐలమ్మ అని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్య అన్నారు. కామారెడ్డి కలెక్టర్ కార్యాలయం ఆవరణలో మంగళవారం చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఐలమ్మ చిత్రపటానికి ఆయన పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐలమ్మ ధైర్యసాహసాలు, చైతన్యం నేటి తరానికి స్ఫూర్తిదాయకంగా ఉంటుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ మహిళా చైతన్యానికి ప్రతీకగా నిలిచిందని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సింధు శర్మ, జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ దయానంద్, వసతి గృహం సంక్షేమ అధికారులు చక్రధర్, సతీష్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# క్షణికావేశంలో ఆత్మహత్యలు చేసుకోవద్దు

ఆల్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సూర్యాపేట పాల్ టెక్నిక్ కళాశాలలో అవగాహన



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: ప్రపంచ ఆత్మహత్య నివారణ దినం సందర్భంగా సూర్యాపేట లోనిపాల్ టెక్నిక్ కళాశాల యందు ఆల్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆత్మహత్య – నివారణ పై అవగాహన సదస్సును మంగళ వారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యక్తిత్వ వికాస నిపుణులుషేక్ అలీముద్దిన్ మాట్లాడుతూ యువత క్షణికావేశంలో నిర్ణయాలు తీసుకోరాదని జీవితంలో పోరాడి సాధించాలని సూచిస్తూ ఆత్మహత్యలు లేని సమాజాన్ని నిర్మించాలని పిలుపు నిచ్చారు. “ఆత్మహత్యలు వద్దు – ఆత్మవిశ్వాసమే ముద్దు”. అని సూచించారు. కళాశాల ప్రిన్సిపల్ సుజాత మాట్లాడుతూ ఆత్మహత్యల నివారణకు ఆల్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ చేస్తున్న కృషి గొప్పదని ,ఆల్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ యువతకు ఆదర్శ ప్రాయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల విద్యార్థినులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సుజాత, ఫౌండేషన్ సభ్యులు ఇక్బాల్,భాస్కర్ , జావిద్ ,ప్రసాద్ కళాశాల సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ 39 వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు

ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల



కోరుట్ల మండలం జోగన్ పల్లి గ్రామంలో రజక సంఘం ఆధ్వర్యంలో చిట్యాల చాకలి ఐలమ్మ 39 వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఐలమ్మ చిత్ర పటానికి పూలమాలలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ నర్సు రాజ నర్సయ్య, మాజీ ఉప సర్పంచ్ బద్దం తిరుపతిరెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎలేటి మహిపాల్ రెడ్డి,రజక సంఘ అధ్యక్షుడు మరంపల్లి వెంకటేష్ ,ఉపాధ్యక్షులు సట్ట రాకేష్ ,కోశాధికారులు హరిపెల్లి దేవయ్య ,సట్ట రాజేశం, పల్లికొండ నరేష్ మరియు యువత,తదితరులు పాల్గొన్నారు.

# ఎవర్ గ్రీన్ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

ప్రారంభించిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కాటి పెల్లి శ్రీనివాస్ రెడ్డి
ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల



కోరుట్ల పట్టణం యెకీన్ పూర్ లో ఎవర్ గ్రీన్ యూత్ ఆధ్వర్యంలో గణేశ మండపం వద్ద అన్నదాన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కాటిపెల్లి శ్రీనివాస్ రెడ్డి పూజ కార్యక్రమంలో పాల్గొని గణేష్ విగ్రహం వద్ద కొబ్బరి కాయ కొట్టి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఎవర్ గ్రీన్ యూత్ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి నీ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎవర్ గ్రీన్ యూత్ సభ్యులు,భక్తులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# చేనేత కార్మికుల రుణాలు మాఫీ

## అభినందనీయం:చేనేత సహకార సంఘం డైరెక్టర్ గడ్డం రమణయ్య

(ప్రజా గొంతుక న్యూస్) నాగార్జున సాగర్ నియోజక వర్గం ప్రతినిధి// షేక్ షాకీర్



చేనేత కార్మికుల తీసుకున్న రూ.30 కోట్ల రుణాలుమాఫీ చేయడం అభినందనీయమని మిర్యాలగూడ చేనేత సహకార సంఘం డైరెక్టర్ గడ్డంరమణయ్య పేర్కొన్నారు. హైదరాబాదులో సోమవారం జరిగిన నేతన్నల సభలోసీఎం రేవంత్ రెడ్డి రుణమాఫీ ప్రకటించడం పట్ల హర్షంవ్యక్తం చేశారు. అలాగే నేత కార్మికులకు వివిధ పథకాలద్వారా బకాయి ఉన్న రూ. 290 కోట్లు విడుదలచేసేందుకు అంగీకరించడం నేతన్నల ఆర్థిక అభివృద్ధికితోడ్పాటు అవుతుందని చెప్పారు.

# రాష్ట్రంలో సింగరేణికే బొగ్గును తవ్వే హక్కు ఉండాలి.

లేదంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయి.
హెచ్చరించిన సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య.




ప్రజా గొంతుక న్యూస్( ప్రతినిధి ) సెప్టెంబర్ 10 /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల రాబోయే కాలంలో సింగరేణి కి బొగ్గు బ్లాక్లు లేకుండా ఉంటే క్రమంగా మూతపడే పరిస్థితి ఏర్పడే అవకాశం ఉందని, కార్పొరేట సంస్థలకు అనుగుణంగా వేలంపాట విధానం తీసుకోవచ్చి , సింగరేణికే ఆటంకాలు వచ్చే విధంగా ప్రయత్నం చేస్తున్న బిజెపి విధానాలకు వ్యతిరేకంగా ప్రజానీకం ఐక్యంగా ఉద్యమించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య అన్నారు. సిపిఎం కొత్తగూడెం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్లో ఏర్పాటు చేసిన సభ మరియు సంతకాల సేకరణ కార్యక్రమాల్లో అన్నవరపు కనకయ్య మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రాన్ని ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో క్రమంగా పెడుతూ ఒక్కొక్క ప్రభుత్వ సంస్థలు కార్పొరేట్ సంస్థలకు ముట్ట చెబుతూ ప్రజల్ని మోసం చేస్తూ ఉన్న కేంద్ర బిజెపి ప్రభుత్వంపై ప్రతి ఒక్కరు ఉద్యమించాలని ఆయన అన్నారు. రాష్ట్రంలో ఆర్థికంగా, అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తూ ప్రత్యక్షంగా పరోక్షంగా ఉద్యోగాలను కల్పిస్తూ ఈ రాష్ట్రానికి తలమానికంగా ఉన్న సింగరేణి ప్రైవేటు వ్యక్తులకు అప్పనంగా తాకట్టుపెట్టి ప్రజల జీవితాలతో, కార్మికుల శ్రమతో ఆటలాడే కర్కశ బీజేపీ ప్రభుత్వం పై పోరాటం చేయాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. ప్రజలకు వ్యతిరేకంగా పరిపాలన చేస్తే తీవ్ర పరిణామాలను చవిచూడక తప్పదని ఆయన హెచ్చరించారు . రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన చేస్తున్నప్పటికీ కేంద్రంలో బిజెపి పై సింగరేణి బొగ్గు బావుల విషయంలో మరింత ఉద్యమాలను ఉధృతం చేసే విధంగా పోరాటం చేయాలని ఆయన గుర్తు చేశారు. సిపిఎం పార్టీ , ప్రజా సంఘాలు ఇప్పటికే బొగ్గు బ్లాక్లను ప్రైవేటుకరణకు వ్యతిరేకంగా దశల వారి ఉద్యమాలు చేస్తున్నారని తెలిపారు. రానున్న ఆరు సంవత్సరాల కాలంలో సగం బొగ్గుబావులు మూతపడుతున్నా యని, 18 వేలమంది ఉద్యోగులు కూడా కోల్పోయే అవకాశం ఉందని, ఇటువంటి పరిస్థితుల్లో ప్రైవేటు వారికి అప్పజెప్పితే ఉన్న ఉద్యోగాలు కూడా పీకేసి తమ ఇష్టానుసారంగా వ్యవహరించే తీరు రాబోతున్నదని ఆయన గుర్తు చేశారు . ఆర్థిక సమస్యలు తలెత్తి నిరుద్యోగ సమస్య పెరిగి ప్రభుత్వ పరమైన అనేక ఇబ్బందులను ప్రజలు ఎదుర్కోక తప్పదని ఆయన అన్నారు. 100 సంవత్సరాలు చరిత్ర కలిగిన సింగరేణి ఒక్క కలం పోటుతో బొగ్గు బ్లాక్లను ప్రైవేటుపరం చేస్తే ప్రజలు చూస్తూ ఊరుకోరని కచ్చితంగా ఐక్య పోరాటాలు కొనసాగుతాయని ఆయన అన్నారు. సభ అనంతరం కేంద్ర ప్రభుత్వానికి బొగ్గు గని కార్మిక శాఖ మంత్రి కిషన్ రెడ్డి గారికి సంతకాల సేకరణ చేయడం జరిగింది. తద్వారా ప్రజలు తమ నిరసనను తెలియజేయాలని బొగ్గు బ్లాక్ లకు సింగరేణి కేటాయించాలని, కోరుతూ జరుగుతున్న ఈ పోరాటంలో ప్రజల అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ , సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి మంద నరసింహారావు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్, పట్టణ కమిటీ సభ్యులు డి వీరన్న, జునుమాల నగేష్, ఎమ్మెస్ ప్రకాష్, వై వెంకటేశ్వర్లు, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు రామ్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# బిట్స్ లో పిల్లల చట్టాలపై అవగాహన కల్పించిన భరోసా టీం

ప్రజా గొంతుక న్యూస్ స్టాప్ రిపోర్టర్: కె అనిల్ కుమార్, ములుగు.




ములుగు,సెప్టెంబర్ 10: ములుగు జిల్లా కేంద్రంలోని, బిట్స్ స్కూల్లో ప్రిన్సిపాల్ కె.రజనీకాంత్ ఆధ్వర్యంలో విద్యార్థులకు లైంగిక నేరాల%ళి%ఫోక్సో%రి% చట్టం 2012 లైంగిక వేధింపులు,అశ్లీల చిత్రాల నుండి పిల్లల రక్షణ గురించి భరోస కేంద్రం కౌన్సిలర్, కో ఆర్డినేటర్ అనూష, తిరుమల లు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ముఖ్యంగా బాలికలు ఎవరైనా అసభ్యకరంగా తాకాగానే వారిని వారించాలనీ, వెంటనే పాఠశాల ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు తెలుపాలని అన్నారు. ఈ సందర్భంగా గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కమీషనరేట్ లో 4656 గణేష్ విగ్రహాల ఏర్పాటు.

ప్రజా గొంతుక న్యూస్/రామగుండం
గణేశ్ మండపాలకు జియో ట్యాగింగ్ ద్వారా భద్రత: పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్.





రామగుండము పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి మంచిర్యాల జోన్ పరిదిలో గణేశ్ ఉత్సవాలను, నిమజ్జన శోభ యాత్ర ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా నిర్వహించేందుకు ముందస్తు పటిష్ట చర్యలలో భాగంగా ఆధునిక శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ అన్ని వినాయక మండపాల ప్రతిమలకు జియో ట్యాగింగ్ అనుసంధానం చేయడం జరుగుతుందని పోలీసు కమిషనరేట్ పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా 2405 , మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా 2251 మొత్తం రామగుండం పోలీస్ కమిషనర్ వ్యాప్తంగా 4656 విగ్రహాలకు ఈ సంవత్సరం పోలీస్ వారి నిబందనల ప్రకారం ఆన్లైన్ లో అనుమతి తీసుకొన్నారని రామగుండము పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఒక ప్రకటన లో తెలిపారు. ఇందుకోసం పోలీస్ స్టేషన్ పరిధిలో పెట్రోలింగ్ నిర్వహించే బ్లూకోర్ట్స్ సిబ్బంది గణేశ్ మండపాలను క్షేత్రస్థాయిలో సందర్శించి పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లో నెలకొల్పిన వినాయక మండపాల వివరాలను పోలీసులు ఆఫ్లైన్ తో పాటు ఆన్లైన్లో తెలుసుకొని ట్యాబ్ల ద్వారా సంబంధిత గణేశ్ మండపాల ఫోటోలను తీసుకోవటంతో పాటు నిర్వాహకులకు సంబంధించి పూర్తి సమాచారాన్ని వెబ్ అప్లికేషన్ ద్వారా క్షేత్రస్థాయిలో జియో ట్యాగింగ్కు అనుసంధానం చేయడం జరుగుతుందని,ఇందులో నిర్వాహకులు పాటించాల్సిన నియమాలు, మండపం ఏర్పాటు, నిమజ్జనం ఏరోజు, ఎక్కడ చేస్తారనే వివరాలు, నిమజ్జన సమయం, రూట్ తో పాటు భద్రతా చర్యలపై పర్యవేక్షణ ఉంటుందని అన్నారు. మండపాలకు సంబంధిత పోలీస్ స్టేషన్ లో ఉన్న బ్లూ కోల్ట్స్, ప్యాట్రో కార్ డేటాను పోలీస్ యాప్ తో కనెక్ట్ చేశారు. ఎక్కడ ఎలాంటి సమస్యలు తలెత్తినా, సమస్యాత్మక ప్రాంతాలతో పాటు మండపాల వద్ద ఎలాంటి సెక్యూరిటీ సమస్య తలెత్తినా సమాచారం అందిన వెంటనే అప్లికేషన్ లోని లోకేషన్ ఆప్షన్ను నొక్కగానే వెంటనే మండపం ఏర్పాటు చేసిన ప్రాంతం తెలుస్తుంది క్షణాల్లో చేరుకునేందుకు అవకాశం ఉంటుంది అని సిపి తెలిపారు. పోలీస్ అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటూ, ప్యాట్రో కార్, బ్లూ క్లోట్స్ సిబ్బంది, అధికారులు, 24ఐ7 పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. భక్తికి సంబంధించిన పాటలే ఉండాలి తప్ప ఇతర మతాల వారిని, ఇతర వ్యక్తులను ఇబ్బంది పెట్టే విధంగా, కించపరిచే విధంగా, లా అండ్ ఆర్డర్ సమస్య తలెత్తే విధంగా ఎలాంటి గొడవలు జరిగిన చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఏమైనా అనుకోని సంఘటనలు జరిగితే తక్షణమే పోలీసు వారికి సమాచారం అందించాలని సూచించారు. నిమజ్జనం రోజు తీసుకోవాల్సిన నిబంధనలు, ఆంక్షలు పాటించాలని, ఏలాంటి గొడవలు, అవాంఛనీయ సంఘటనలు, ప్రమాదాలు జరగకుండా శాంతియుత వాతావరణంలో శోభయాత్ర సాగేలా పోలీసులకు సహకరించాలని కోరారు.

# ఉపాధ్యాయులు విధినిర్వహణలో సెల్ ఫోన్ వాడకం నిషేధం



ఎమ్మెల్యే జారె
ప్రజా గొంతుక సెప్టెంబర్ 10 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి

అశ్వరావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలం గండుగులపల్లి గ్రామంలో గండుగులపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను సందర్శించిన అశ్వరావుపేట నియోజకవర్గం ఎమ్మెల్యే జారే ఆదినారాయణ. ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో సమీక్షాసమావేశం నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ. నేను చిన్నతనంలో ఈ పాఠశాలలోనే చదువుకున్నానని తను ఈ స్థాయిలో ఉన్నానంటే ఆ రోజుల్లో చదువుచెప్పిన గురువుల ప్రోత్సహం చాలా విలువైనదని తన బాల్యాన్ని గుర్తుచేసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులకు పాటలు భోదించే సమయంలో పాఠశాల విధినిర్వహణలో ఉన్నప్పుడు ఎట్టిపరిస్థితులలో కూడా సెల్ ఫోన్ ఉపయోగించవద్దని అందువల్ల విద్యార్థులకు తీరని నష్టం జరుగుతుందని అశ్వారావుపేట నియోజకవర్గంలో ప్రతి ప్రభుత్వ పాఠశాలలకు,కళాశాలలకు నేటి నుండి ఇది వర్తిస్తుందని అత్యవసరం అయితే తప్ప మిగిలిన సమయంలో సెల్ ఫోన్ ఉపయోగించవద్దని ముందుగా గండుగులపల్లి అన్ని ప్రభుత్వ పాఠశాలలనుంచే ఈ కార్యక్రమం మొదలు పెట్టానని తెలిపి ఉపాధ్యాయులతో సెల్ ఫోన్ వాడాభోమని తీర్మానం చేపించారు. నియోజకవర్గంలో ప్రతి ఉపాధ్యాయుడు అంకిత భావంతో పని చేసి ఉత్తమ ఫలితాలు సాధించి నియోజకవర్గాన్ని విధ్యారంగంలో ముందుంచాలని విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తే క్షమించేది లేదని తెలియజేసారు. ఆ తర్వాత విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేయడం జరిగింది.

# పాఠశాలల్లో నాసిరకంగా మరమ్మత్తు పనుల నిర్వహణ

విచారించి చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కు వినతి
ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :



ఓదెల మండలంలోని పలు పాఠశాలల్లో ప్రభుత్వ నిధులతో చేపడుతున్న మరమ్మత్తు పనులలో నాణ్యతా ప్రమాణాలు లోపించి నాసిరకంగా ఉన్నాయని జీలకుంట గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త రాగిడి మంగ జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. నూతన ప్రభుత్వం మంచి ఆశయంతో విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలనే లక్ష్యంతో పాఠశాలల్లో నూతనంగా ఏర్పర్చిన అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో మరమ్మత్తులు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వం మండలంలోని 36 పాఠశాలలకు పాఠశాల మరమ్మత్తుల నిర్వహణకు సుమారు కోటి 52 లక్షల రూపాయల నిధులు మంజూరు చేసింది. పాఠశాల ఆదర్శ కమిటీలు ఈ నిధులను ఉపయోగించి తమ పాఠశాలల్లో త్రాగునీరు, ఉపయోగంలో లేని టాయిలెట్ల నిర్వహణ, తరగతి గదులకు మరమ్మత్తులు మరియు విద్యుత్ సౌకర్యాల కల్పన లాంటి వసతులను ఏర్పాటు చేయవలసి ఉంది. అయితే మండలంలోని అనేక పాఠశాలలో అధికారుల అవినీతి , కమిటీల బాధ్యత రాహిత్యం కారణంగా చేపట్టిన మరమ్మతు పనులు నాసిరకంగా ఉన్నాయి. ఈ విషయమై జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని పాఠశాలలో జరుగుతున్న పనులపై విచారణ జరిపి అవినీతికి పాల్పడిన అధికారులపై చర్యలు చేపట్టాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు మంగ ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కాంట్రాక్టర్ల వ్యవస్థ లేకుండా తమ పాఠశాలలో మెరుగైన వసతులు కల్పించుకోవాలనే సదుద్దేశంతో ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు పాఠశాల మరమ్మత్తుల నిర్వహణ బాధ్యతలు అప్పగించిందని అయితే వారిలో అవగాహన రాహిత్యం మరియు అధికారుల అవినీతి కారణంగా పనులు నాసిరకంగా ఉన్నాయని విమర్శించారు. భావితరాలను తీర్చిదిద్దే పాఠశాలల్లో జరిగే అవకతవకల పట్ల విచారణ జరిపి విద్యార్థులను ఆదుకోవాలని ఆమె కోరారు. ఇప్పటికైనా అధికారులు మరియు ఆదర్శ పాఠశాల కమిటీలు ప్రభుత్వ లక్ష్యాన్ని నీరుగార్చకుండా తమకు లభించిన అతికొద్ది నిధులతో నాణ్యమైన పనులు చేపట్టి ప్రజల మెప్పు పొందాలని ఆమె కోరారు.

## రామారెడ్డి గంగమ్మ వాగు పనులను పరిశీలించిన.

# రామారెడ్డి కాంగ్రెస్ నాయకులు

ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్. 10.24.
కామారెడ్డి /రామారెడ్డి. (కరుణాకర్ )



రామారెడ్డి గంగమగు స్లాబ్ నిర్మాణం పనుల వివరాలు తెలుసుకొని ఇట్టి స్లాబ్ కార్యక్రమం తొందరగా చేపట్టాలని సంబంధిత కాంట్రాక్టర్ రమేష్ రెడ్డి తో ఫోన్ ద్వారా రామారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అంబాయి ప్రసాద్ గారు బండి ప్రవీణ్ మాట్లాడడం జరిగింది రమేష్ రెడ్డి కాంట్రాక్టర్ స్పందించి ఒక 20 రోజుల వరకు స్లాబ్ నిర్మాణం పూర్తి చేసి ఇస్తానని చెప్పడం జరిగింది. అలాగే ఫోన్ ద్వారా పక్కనున్న గత రెండు రోజుల క్రితం గ్రామ ప్రజల సహకారంతో తాత్కాలిక రోడ్డు నిర్మాణం చేసుకున్న విషయం కూడా చరవాణి ద్వారా కాంట్రాక్టర్కు మరియు సంబంధిత డీఈ శ్రీనివాస్. తెలియపరుస్తూ వీడియో కాల్ ద్వారా చూపించడం జరిగింది. కాబట్టి తొందరగా ఈ స్లాబ్ నిర్మాణం కూడా పూర్తి చేయాలని కాంగ్రెస్ పార్టీ తరఫున మేము వారికి చెప్పడం జరిగింది అలాగే ప్రజల రాకపోగాలకు అంతరాయం కలగకుండా తాత్కాలిక గా నిర్మించుకున్న వంతెన పైనుండి బస్సులు గాని సిమెంట్ లారీలు కానీ డీసీఎం కానీ పోవద్దని హెచ్చరిస్తూ అక్కడ ఉన్న లేబర్ కు సూచన చేయడం జరిగింది

# వీరనారి చాకలి ఐలమ్మ స్ఫూర్తితో పోరాటాలకు సిద్ధం కావాలి.

సిపిఎం మండల కార్యదర్శి ఎండి గఫూర్ పాషా.
ప్రజా గొంతుక న్యూస్, ములుగు స్టాఫ్ రిపోర్టర్: కె అనిల్ కుమార్.



ములుగు సెప్టెంబర్ 10: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ 39వ వర్ధంతి కార్య క్రమాన్ని ములుగు జిల్లా కేంద్రంలోని, అంబేద్కర్ సెంటర్లో గుండెబోయిన రవి గౌడ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పార్టీ మండల కార్యదర్శి ఎండి గఫూర్ పాషా ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ,, ప్రపంచంలోనే ప్రసిద్ధిగాంచిన మహోత్తర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో భూ స్వాములకు, పెత్తందారులకు, నాటి నైజం నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా, భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం చాకలి కులంలో పుట్టి, పోరాటం చేసిన మహా యోధురాలు ఐలమ్మ అని కొనియాడారు, ఆంధ్ర మహాసభ, కమ్యూనిస్టు పార్టీ అండదండలతో తాను పండించిన పంటను గ్రామంలో ని భూస్వాములు, పెత్తందారు లు కాజేయాలని చూడగా, పార్టీ అండదండలతో ఒక సైన్యాన్ని నిర్మించుకొని తన పంటను తాను పోరాటాల ద్వారా తన ఇంటి వద్దకు చేర్చుకొని, సాయుధ పోరాటం చేసిన వీర వనిత ఐలమ్మ గారని,సమాజంలో దోపిడి వ్యవస్థను అంతమొందించి శ్రామిక ప్రజల హక్కుల కోసం, ఆర్థిక, సామాజిక అంతరాలు లేని సమసమాజ స్థాపన కోసం చివరి వరకు పోరాడిన ఐలమ్మ గారిని స్ఫూర్తిగా తీసుకొని రాబోవు కాలంలో సామాజిక, ఆర్థిక అంతరాలు లేని సమ సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని పిలుపు నిచ్చారు, ఈ కార్యక్రమంలో సాంబరాజు పద్మ, పార్టీ మండల మండల కమిటీ సభ్యులు కోర్ర రాజు, రత్నం ప్రవీణ్, జన్ను దేవేందర్, కదిరి వీరస్వామి, కుమారు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక అవసరాలు గల పిల్లల విద్య పై ప్రత్యేక శ్రద్ధ...

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి:



ప్రత్యేక అవసరాలు గల పిల్లల చదువులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.

మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సంభందిత అధికారులతో భవిత సెంటర్ల నిర్వహణ పై సమీక్షించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల విజయ పై ప్రత్యేక శ్రద్ధ వహించి వారు భవిత కేంద్రాలకు వచ్చే విధంగా చూడాలని కలెక్టర్ సూచించారు. ప్రతి మండల కేంద్రంలోని ఐ.ఈ.ఆర్.పి లను మండలాల వారీగా సమీక్షించి వారి కేంద్రం పరిధిలో గల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు బోధనా పరికరాలు లేక బోధన కుంటు పడుతుందని గమనించిన కలెక్టర్ తన సొంత నిధుల నుంచి జిల్లాలోని 3 భవిత సెంటర్ల కు, 14 ఈ.ఆర్.సి లకు ఒక్కొక్క దానికి 30 వేల రూపాయలు ప్రత్యేక నిధుల నుంచి మంజూరు చేశారు.ఈ కేంద్రాలకు వచ్చే పిల్లలందరికీ సదరం సర్టిఫికెట్లు జారీ చేయాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి ప్రాజెక్టు అధికారిని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో సహిత విద్యా సమన్వయకర్త అజీమ్ దుబీర్, ఏదో డి.శ్రీనివాస్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ప్రతి మాసం సివిల్స్ రైట్స్ డే నిర్వహించాలి.

ఎస్సి. ఎస్టీ. కమిషన్ చైర్మన్. బక్కి వెంకటయ్య.పిలుపు
ప్రజాగొంతుక కామారెడ్డి ప్రతినిధి. (కరుణాకర్ )సెప్టెంబర్ 10.24.



జిల్లాలోని అన్ని గ్రామాలలో సివిల్ రైట్స్ డే ప్రతీ మాసం నిర్వహించాలని రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. మంగళవారం రోజున %×ఙూజ% లోని సమావేశ మందిరంలో లాండ్ సర్వీసెస్, అట్రాసిటీ పైన కమిటీ సభ్యులతో కలిసి సమీక్ష సమావేశం జిల్లా కలెక్టర్, ఎస్పీ, జిల్లా అధికారులతో నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, గ్రామాల్లోని ప్రజలకు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం పై ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రతీ మాసం చివరి రోజున సివిల్ రైట్స్ డే తప్పని సరిగా నిర్వహించాలని అన్నారు. జిల్లాలో జరిగిన ఎస్సీ,ఎస్టీ లపై జరుగుతున్న అట్రాసిటీ కేసులు, భూ సంబంధ కేసులు, సర్వీస్ మాటర్స్ లకు సంబంధించిన వాటిపై ఒక నెల లోపు పూర్తిచేసి నివేదికలు సమర్పించాలని తెలిపారు. రాష్ట్రం లోని అన్ని జిల్లాలకు కమిషన్ పర్యటిస్తున్నదని చెప్పారు. జిల్లా స్థాయి సమావేశ వివరాలను కమిషన్ కు తెలియపరచాలని పేర్కొన్నారు. కేసుల పూర్వాపరాలను పోలీసు అధికారులు పరిశీలించాలని, పోలీస్ స్టేషన్ కు వచ్చే అర్జీ దారులను గౌరవించి సమస్యలను తెలుసుకోవాలని సూచించారు. గురుకులాలను అధికారులు పర్యవేక్షించాలని, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను పర్యవేక్షించాలని చెప్పారు. షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగలకు సంబంధించిన వసతి గృహాలను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ ల రక్షణ కోసం కమిటీ పనిచేస్తున్నారని ఆయన వివరించారు. జిల్లాలో అంబేద్కర్ భవన నిర్మాణం కోసం చర్యలు చేపట్టాలని కలెక్టర్ కు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదైన వారికి నిబంధనల ప్రకారం పరిహారం అందిస్తున్నామని తెలిపారు. భూములకు సంబంధించిన కేసులు పరిశీలిస్తున్నామని చెప్పారు. ఎస్పీ సింధు శర్మ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు పోలీస్ శాఖ ద్వారా నమోదైన కేసుల వివరాలను వివరించారు. ఈ సందర్భంగా జిల్లాలో జరిగిన పలు కేసులకు సంబంధించి పలువురు జిల్లా స్థాయి కమిటీ సభ్యులు, వివిధ సంఘాల ప్రతినిధులు కమిషన్ దృష్టికి పలు సమస్యలు విన్నవించారు. కమీషన్ సభ్యురాలు నీలాబాయి మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు చదువు కోవడం ద్వారా చట్టాలు తెలుసుకోవచ్చని అన్నారు. కమిషన్ సభ్యుడు లక్ష్మి నారాయణ మాట్లాడుతూ, నిజమైన అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని, సివిల్ రైట్స్ డే ప్రతీ మాసం నిర్వహించాలని అన్నారు. రాంబాబు నాయక్ మాట్లాడుతూ, షెడ్యూల్ కులాలు, తెగల సంక్షేమం కోసం కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని, న్యాయం కల్పించడమే ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఎస్సీ సంక్షేమ అధికారిని రజిత, ఆర్డీవోలు రంగనాథరావు, ప్రభాకర్, డీఎస్పీలు శ్రీనివాసులు, సత్యనారాయణ, నాగేశ్వరరావు, వివిధ సంఘాల నాయకులు, కమిటీ సభ్యులు, పలువురు సమావేశంలో పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద ఘన నివాళులు

### ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం



బచ్చన్నపేట మండలం, నాగిరెడ్డిపల్లె గ్రామంలో చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రజాకర్ల అరాచకాలను అరికట్టి, పోరుబాట పట్టి ప్రాణాలకు తెగించి కొట్లాడి గెలిచిన వీర వనిత చాకలి ఐలమ్మ.వారు చేసిన ఉద్యమం మరువలేనిది.ఇట్టి కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భవాని శశిధర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ బూడిద శ్రీనివాస్ గౌడ్, కారోబార్ గొల్లపల్లిబాబు గౌడ్ ,రజక సంఘం పెద్దమనిషి మామిడాల బుచ్చయ్య, మామిడాల పోచయ్య, మామిడాల నరసయ్య, మామిడాల నరేష్,ఇప్ప కాయల శ్రీధర్,పెరుమాళ్ళబెన్నీ, కంసానిఎల్లారెడ్డి, గొల్లపల్లి తిరుపతి,కుక్కల బాలకిషన్, మంతపురి సురేష్,తేలు బిక్షపతి,కొలనుకొండ పరశు రాములు, మామిడాల రాజు, బద్దిపడిగే కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలింపూర్ గ్రామంలో ఉచిత వైద్య శిబిరం

### ప్రజా గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.



బచ్చన్నపేట మండలం ,అలింపూర్ గ్రామంలో తాజా మాజీ ఎంపీటీసీ మహమ్మద్ మసూద్ ఆధ్వర్యంలో ఆర్ వి ఎం హాస్పిటల్ వారు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు వివిధ విభాగాల వైద్యులు గ్రామంలోని ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా పంపిణీ చేశారు అలాగే అవసరమైన వారికి శస్త్ర చికిత్స నిమిత్తం వారి వాహనంలో తీసుకెళ్లి ఉచితంగా శస్త్ర చికిత్స చేస్తామని తెలిపారు మసూద్ మాట్లాడుతూ ఈ ప్రాంత వాసులకు ఆర్ వి ఎం హాస్పిటల్ పేదలకు సంజీవనిగా సేవలందిస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జ్యోతిభాస్కర్, మైనార్టీ నాయకులు ఎండి నజీర్, పెదపాటి కర్ణాకర్ మరియు నిర్వాహకుడు గణేష్ రెడ్డి వైద్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రధానోపాధ్యాయుల సంఘ రాష్ట్ర కార్యదర్శిగా బుర్ర రమేష్

### ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం



జనగామ జిల్లా కేంద్రంలో జరిగిన ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమావేశంలో, ప్రధానోపాధ్యాయుల సంఘ రాష్ట్ర కార్యదర్శిగా బుర్ర రమేష్ ను ఎన్నుకున్నట్లు హెడ్మాస్టర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మురళీధర్ గౌడ్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా బుర్ర రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర కార్యదర్శిగా ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల శ్రేయస్సుకు మరియు పాఠశాలల బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని చెప్పారు. పిఎస్ హెడ్మాస్టర్లకు గెజిటెడ్ హోదా కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులను మండల పరిషత్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ గా మరియు మండల నోడల్ ఆఫీసర్ గా పదోన్నతులు కల్పించి,పాఠశాలల తనిఖీ చేసే అధికారాన్ని కల్పించాలని కోరారు. పాఠశాల సముదాయ కేంద్రాల (స్కూల్ కాంప్లెక్స్)కు బదులు, గతంలో మాదిరి టి.సి. సెంటర్లను పునరుద్ధరించి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆయా టి.సి.కేంద్రాల పరిధిలోని ఉపాధ్యాయుల మరియు సిబ్బంది జీతభత్యాలు చేసే విధంగా డిడిఓ బాధ్యతలు అప్పగించాలని డిమాండ్ చేశారు. ఇందుకు సంబంధించిన మెమొరండాన్ని త్వరలో రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి మరియు రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ కు అందజేయనున్నట్లు తెలియచేశారు.

# మహేష్ కుమార్ గౌడ్ కు

# శుభాకాంక్షలు తెల్పిన గొల్ల జాన్

కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక



టీపిసిసి నూతన అధ్యక్షుడిగా బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ నియామకమయిన సందర్భముగా, తెలంగాణ రాష్ట్ర ఎన్ఎస్యుఐ ప్రధాన కార్యదర్శి గొల్ల జాన్ మంగళవారం ఎమ్మెల్యే క్వార్టర్స్ లోని అయిన కార్యాలయంలో కలిసి పుష్పగుచ్చం అందజేసి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా గొల్ల జాన్ మాట్లాడుతూ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ నిజామాబాద్ గిరిరాజ్ కళాశాలలో డిగ్రీ చదువుతున్న సమయంలో విద్యార్థి దశలో ఎన్ఎస్యూఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, 1986లో నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడిగా, జాతీయ యువజన కాంగ్రెస్ కార్యదర్శిగా పని చేశాడని, ఆయన ఆ తరువాత 1994లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో డిచ్పల్లి నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా చిన్న వయస్సులోనే పోటీ చేసి ఓటమిపాలయ్యాడని,మహేష్ కుమార్ 2013 నుండి 2014 వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్గా పని చేశాడని, విద్యార్థి నాయకుడి నుండి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఇన్ ఛార్జ్ ఆర్గనైజేషన్ గా పార్టీ కోసం నిరంతరం పని చేస్తు ఎమ్మెల్సీ గా ఎన్నికైన ఇప్పుడు పార్టీ రథసారధి కావడం సంతోషంగా ఉందన్నారు. మహేష్ కుమార్ గౌడ్ పీసీసీ అధ్యక్షుడిగా రాష్ట్రంలో పార్టీ నీ మరింత బలోపేతం చేస్తారని ఆశిస్తున్నానన్నారు. ఆయన నేతృత్వంలో తెలంగాణ లో కాంగ్రెస్ పార్టీ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలు, కార్యకర్తల ద్వారా ప్రజల్లోకి తీసుకుపోవడమే కాకుండా పార్టీ పటిష్ఠతకు కృషి చేస్తారని ఆశిస్తూ,కాంగ్రెస్ పార్టీలో కష్టపడితే సాధారణ కార్యకర్తను సైతం రాష్ట్ర అధ్యక్షులుగా ఎదిగే అవకాశం ఉంటుందని మరోసారి నిరూపితమయ్యిందన్నారు. టీపిసిసి అధ్యక్షుల సారధ్యంలో తెలంగాణాలో రానున్న స్థానిక సంస్థల, జిహెచ్ఎంసీ, మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయ దుందుభి సాధిస్తుందని ఆకాంక్షిస్తున్నామన్నారు.

# సాంఘిక సంక్షేమ గురుకులలో

ఎస్సీ బాల బాలికలతో స్పాట్ అడ్మిషన్స్...
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి:

తెలంగాణా సా%శీ%ఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ అధ్వర్యంలో 2024-25 విద్యా సంవత్సరానికి గాను, 5వ తరగతి నుండి 9వ తరగతి వరకు, హెడ్ ఆఫీస్ వారి ఆదేశాలనుసారం, మిగిలి ఉన్న ఖాళీలను ఎస్సీ బాల బాలికలతో స్పాట్ అడ్మిషన్స్ ద్వారా నింపుటకు కౌన్సిలింగ్ నిర్వహించబడును. వి టి జి సి ఈ టి 2024 మరియు బి ఎల్ బి సి ఈ టి 2024 పరీక్ష రాసి సీటు వచ్చి జాయిన్ కాలేని ఎస్సీ బాల బాలికలకు, పరీక్ష రాసి సీటు రాలేని ఎస్సీ బాల బాలికలకు, ఎస్సీ ఆరఫాన్ , ఎస్సీ సెమీ. ఆరఫాన్ మరియు ఎస్సీ వికలాంగులకు ప్రాధాన్యత ఇచ్చి ఆ తరువాత మిగిలి ఉన్న సీట్లుకు స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించబడును. కావున విద్యార్థులు సీటు వచ్చిన కాపీ, హాల్ టికెట్స్, ఆధర్ కార్డు, స్టడీ సర్టిఫికేట్ మరియు ఇతర సంబంధిత పత్రాలతో ఈనెల 12 వ తేదిన చింతకుంట గురుకుల పాఠశాలకు ఉదయం 10. గం.లకు సంబంధిత పత్రాలతో హాజారు కాగలరు గమనిక- కేవలం ఎస్సి బాలబాలికలు మాత్రమే హాజారు కావలెను. వీ టి జి సి ఈ టి 2024 మరియు బ్లవసెట్ 20234 రాసి సీటు వచ్చి జాయిన్ కాలేని విద్యార్థులు, సీటు వచ్చిన ఆధారాలతో హాజారు కాగలరు, మరియు పరీక్ష రాసిన విద్యార్థులు హాల్ టికెట్ తో హాజారు కాగలరు. ఎస్సీ ఆరఫాన్ , ఎస్సీ సెమీ ఆరఫాన్ విద్యార్థులు వారి యొక్క తల్లి తండ్రుల మరణ ధృవీకర పత్రాలను మరియు ఎస్సీ వికలాంగులు సంబంధిత సర్టిఫికేట్లతో హాజారు కావలెను.

## మంత్రి ధనసరి సీతక్క, జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ గార్ల పై అసత్య ప్రచారాలు చేస్తున్న యూట్యూబ్ ఛానల్ పై విరుచుకుపడ్డ పట్టణ కాంగ్రెస్ నాయకులు.

ములుగు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింత నిప్పుల బిక్షపతి.
ప్రజా గొంతుక న్యూస్, ములుగు స్టాఫ్ రిపోర్టర్: కె అనిల్ కుమార్.



ములుగు సెప్టెంబర్ 10: ములుగు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింత నిప్పుల బిక్షపతి మాట్లాడుతూ, గ్రామీణ యువతకు నైపుణ్యం కల్పించడం కోసం దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన (డి డి యు-జీ కే వై) స్కీం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహిస్తాయి. ఇందులో కేంద్ర ప్రభుత్వ వాటా 60 శాతంగా కాగా, రాష్ట్ర ప్రభుత్వ వాటా 40 శాతం అయితే, ఈ స్కీంలో అవకతవకలు జరిగాయ న్నట్లుగా ఒక యూట్యూబ్ ఛానెల్, మంత్రి వర్యులు ధనసరి సీతక్క, జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ పై కుట్ర పూరితమైన కథనాన్ని ప్రసారం చేసింది. ఇది పూర్తిగా అవాస్తవమని, కనీసం కేంద్ర, రాష్ట్రాల నిధుల వాటా మీద, స్కీం అమలు, నిధుల విడుదల విధానం పట్ల ఏ మాత్రం అవగాహన లేకుండా, కేవలం విషం చిమ్మడమే పనిగా కథనం నడిపారు తప్ప, అందులో ఏలాంటి వాస్తవం లేదనీ అన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా అత్యంత పారదర్శంగా నిధుల కేటాయింపు, విడుదల జరుగుతోందనీ, కేంద్ర నిబంధనలకు అనుగుణంగానే విడతల వారిగా నిధులు విడుదల అవుతాయని 2019 నుంచి, 2025 వరకు తెలంగాణలో 90 వేల మందికి నైపుణ్య శిక్షణ ఇచ్చేందుకు కేంద్రం 817 కోట్లు మంజూరు చేసింది. బీఆర్ఎస్ హయంలో 185 కోట్లు ఖర్చు అయ్యాయనీ, ఆ తర్వాత అప్పటి రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజురు చేయకపోవడం, నిబంధనలు పాటించకపోవడంతో కేంద్రం ఏడాది పాటు ఈ స్కీంను మన రాష్ట్రంలో నిలిపివేసిందనీ, అందుకే నిధుల విడుదల విషయంలో మా ప్రభుత్వం ఆచి తూచి అడుగులు వేస్తుందని, బిఆర్ఎస్ పార్టీ నే ప్రజలు నమ్మక, యూట్యూబ్ ఛానల్ ద్వారా తప్పుడు కథనాలు ప్రచారం చేస్తున్నారనీ ఉన్నారు. మా మంత్రి వర్యులు ధనసరి అనసూయ సీతక్క పై, జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ పై ఎటువంటి అసత్య ప్రచారాలు చేసిన సహించేది లేని తీవ్ర స్థాయిలో మండి పడ్డారు. సిగ్నల్ టీవీ తెలుగు యూట్యూబ్ ఛానల్ శివారెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# గురుకుల మరియు రెసిడెన్షియల్ పాఠశాల లో మరమ్మతులు గుర్తించాలి.

కామారెడ్డి కలెక్టర్ అధికారులకు సూచన.
ప్రజాగొంతుక కామారెడ్డి ప్రతినిధి. (కరుణాకర్ ). సెప్టెంబర్ 10.24.



జిల్లాలోని మైనార్టీ, సోషల్ వెల్ఫేర్, జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలు, వసతి గృహాలలో మైనర్, మేజర్ మరమ్మత్తులుంటే గుర్తించి ప్రతిపాదనలు తయారు చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. కామారెడ్డి కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో రెసిడెన్షియల్, మైనారిటీ, జ్యోతిబాపూలే వసతి గృహాల ప్రిన్సిపాల్ లతో, వివిధ శాఖల ఇంజనీరింగ్ అధికారులతో మంగళవారం సమీక్ష నిర్వహించారు. జిల్లా వసతి గృహాల సంక్షేమ అధికారులు క్షేత్రస్థాయిలో వసతి గృహాలను సందర్శించి కావలసిన మరమత్తులను గుర్తించాలన్నారు. స్లాబ్ రిపేర్, పైప్ లైన్ లీకేజీ, మరుగుదొడ్ల మరమ్మత్తులు వంటి వాటిని గుర్తించి ప్రతిపాదనలను ఉన్నతాధికారులకు పంపాలని సూచించారు. వసతి గృహాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని,. పిచ్చి మొక్కలను తొలగించాలని అన్నారు. ప్రతి వసతి గృహంలో వైద్య పరీక్షలు చేయించాలని చెప్పారు. వైరల్ జ్వరాలు ఉంటే రక్త పరీక్షలు చేయించాలని పేర్కొన్నారు. అధికారులు క్షేత్ర స్థాయి పర్యటనలు నిర్వహించాలని, విద్యార్థుల ఆరోగ్య విషయాలను పరిశీలించాలని ఆదేశించారు. విద్యార్థులకు అనారోగ్య సమస్యలు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో డి ఈ వో రాజు, జిల్లా షెడ్యూల్ కులాల సంక్షేమ అధికారిని రజిత, ఇంచార్జ్ జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి దయానంద్, వివిధ గురుకుల పాఠశాలల ఆర్ సి ఓ లు, ప్రిన్సిపల్స్ పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ తోటలకు దరఖాస్తు లు స్వీకారణ

ఉద్యాన మరియు పట్టుపరిశ్రమ శాఖ %-% కామారెడ్డి జిల్లా ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి. (కరుణాకర్ )సెప్టెంబర్. 10.24.





రాష్ట్ర ప్రభుత్వం ఉద్యాన పంటల సాగుకు ప్రోత్సాహం అందిస్తోంది. జిల్లాలో ఆయిల్ పామ్, పండ్లు, పూలు, కూరగాయల సాగుపెంచాలని భావిస్తోంది. ఈ ఆర్థిక సంవత్సరానికి గాను 2000 ఎకరాల్లో ఆయిల్ పామ్, 102 ఎకరాల్లో పండ్ల తోటలు సాగు చేయాలని లక్ష్యంగా నిర్దేశించింది. సబ్సిడీ పై మొక్కలు అందించనున్నారు. ఆసక్తి గల రైతులు ధరఖాస్తు చేసుకోవాలని ఉద్యాన అధికారులు కోరుతున్నారు. ఆయిల్ పామ్ : ఆయిల్ పామ్ సాగులో బాగంగా ప్రభుత్వం డ్రిప్ ఇరిగేషన్ కు సంబందించి యస్సీ, యస్టీ, రైతులకు 100 శాతం రాయితీ, బీసీ, చిన్న, సన్నకారు రైతులకు 90 శాతం రాయితీ , పెద్ద రైతులకు 80 శాతం రాయితీ పై బిందు సేద్యం పరికరాలు సరఫరా చేస్తోంది. ఈ సంవత్సరం జిల్లాకు 2000 ఎకరాలు లక్ష్యంగా నిర్దేశించారు. ఆయిల్ పామ్ మొక్కలు పెంచి రైతులకు సరఫరా చేసే భాద్యతను ఓ ప్రైవేట్ కంపెనీకి అప్పగించారు. ప్రభుత్వ ఒప్పందం ప్రకారము సంబదిత కంపెనీ నిర్దేశించిన ధరకు పంటలను కొనుగోలు చేస్తుంది. ఈ ఏడాది ఇప్పటి వరకు 207 ఎకరాల్లో ఆయిల్ పామ్ మొక్కలు నాటారు. ఏకరాకు 50 మొక్కలు : ఆయిల్ పామ్ తోటల సాగును ప్రోత్సహించడానికి ఏకరాకు 9 మీటర్ల దూరంలో చతురస్రాకార పద్దతిలో 50 మొక్కలు నాటాల్సి ఉంటుంది. వీటికి రైతులు ఒక మొక్కకు రూ.20/- చెల్లిస్తే కంపెనీ నుంచి సరఫరా చేస్తారు. దీనికి సంబంచిన సబ్సిడీ మొత్తము మొక్కకు రూ.193/- ప్రభుత్వము కంపెనీకి చెల్లిస్తుంది. అదేవిదంగా మొదటి నాలుగేళ్లలో తోటల యజమాన్యం కోసం, అంతర పంటల సాగుకు ఏకరకు రూ.4200/- చొప్పున నాలుగేళ్ల వరకు నిధులు ఇవ్వనుంది. దిగుబడి ఆయిల్ పామ్ సాగు చేస్తే నాలుగేళ్ల తర్వాత నుంచి పంట చేతికి రానుంది. 7 ఏళ్ల నుంచి 8 ఏళ్ల ఆయిల్ పామ్ ఎకరా తోట నుంచి 8 నుంచి 10 టన్నుల దిగుబడితో ఏడాదికి రూ.80 వేల నుంచి రూ.లక్ష వరకు నికరాదాయం పొందవచ్చని ఉద్యాన అధికారులు పేర్కొంటున్నారు.సూక్ష్మ సేద్యం (బిందు / తుంపర) (%ు+వీÑూ%) పథకము : ఈ పథకంలో భాగంగా ఈ ఏడాది ఉద్యాన పంటలైనా పండ్లు, కూరగాయలు, సుగంధ ద్రవ్యాలు, పూల సాగుకు అవకాశము కల్పించింది. మొదటి విడతలో భాగంగా 1156 హెక్టార్లలో డ్రిప్ ఇరిగేషన్, 80 హెక్టార్లకు స్ప్రింక్లర్ల కోసం రైతులు మీసేవ సెంటర్లలో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంది.

సమీకృత ఉద్యాన అభివృద్ధి (%వీ×ణఎ%) పథకం : ఈ పథకంలో భాగంగా ఈ ఏడాదికి భౌతిక లక్ష్యం 102 ఎకరాలలో పండ్ల తోటలు సాగు లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇందులో భాగంగా మామిడి, బత్తాయి, జామ, డ్రాగన్ ఫ్రూట్, బొప్పాయి, సీతాఫలం తోటలలో సాగుకు 40 నుంచి 50 శాతం రాయితీపై మొక్కలు అందజేయనున్నారు. పూల సాగుకు ఏకరకు రూ.6400 సబ్సిడీ లభించనుంది.

సంప్రదించవల్సిన ఉద్యాన అధికారుల ఫోన్ నంబర్లు :

| | | |
|---|---|---|
| కామారెడ్డి డివిజన్ | : జి. రామాకృష్ణ | - 8977714026 |
| %యెల్లారెడ్డి డివిజన్ | : యస్. హర్షవర్దన్ రెడ్డి | - 8977714022 |
| %బాన్స్ వాడ డివిజన్ | : బి. సంతోషి రాణి | - 8977714030 |
| %జుక్కల్ డివిజన్ | : పి. సుమన్ | - 8977714029 |

## మహిళా సంఘాల చే యూనిట్ల గ్రౌండింగ్ చర్యలు....

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :



ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద జిల్లాలోని మహిళా సంఘాలచే పాడి పశువుల యూనిట్ లు, పౌల్ట్రీ ఫార్మ్ మొదలగు యూనిట్ల గ్రౌండింగ్ కు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సంభందిత అధికారులతో పశు సంవర్ధక శాఖ పరిధిలో యూనిట్ల గ్రౌండింగ్ పై సమీక్షించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,, పశుసంవర్ధక శాఖ సహకారంతో ఏర్పాటు చేయాల్సిన వాణిజ్య యూనిట్ల గ్రౌండింగ్ కు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పాడి పశువుల యూనిట్ లు, పౌల్ట్రీ ఫార్మ్ మొదలగు యూనిట్లను సంఘాల ద్వారా ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. మహిళా సంఘాలచే బల్క్ కూలింగ్ యూనిట్ల నిర్వహణకు గల అవకాశాలను పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు అదేవిధంగా పశుసంవర్ధక శాఖ పరిధిలో జిల్లాలోని పశువులకు అందించాల్సిన చికిత్స సేవలు పూర్తిస్థాయిలో అందేలా చూడాలని, కృత్రిమ గర్భధారణ, అవసరమైన పశుగ్రాసం పెంపకం మొదలగు అంశాలు లక్ష్యాల మేరకు పూర్తి చేయాలని, జిల్లాలోని పశు ఆసుపత్రిలో పూర్తిస్థాయిలో తెరిచి ఉంచాలని కలెక్టర్ పేర్కొన్నారు ఈ సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీధర్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బి శంకర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బునాదిగాని,భీమాలింగం కాల్వ పూర్తి చేసి గోదావరి నీళ్లు అందించాలి

ఎండీ జాహంగీర్ సిపిఎం జిల్లా కార్యదర్శి
ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూర్ (ఎం)



ఆత్మకూరు మండల కేంద్రంలోపాలకులు నిధులు కేటాంచి, బునాదిగాని కాల్వ వెంటనే పూర్తి చెయ్యాలని, భీమాలింగం కాల్వని గోదావరి నీళ్లు అందించాలి అని లేని పక్షంలో, ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాలు ముట్టడిస్తామని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎండీ జాహంగీర్ గారు ప్రభుత్వాన్ని హెచ్చరించ్చారు. బునాది గాని కాల్వ పూర్తి చెయ్యాలని, సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన బైకు ర్యాలీ మోత్కూర్ కూరెళ్ల, పల్లెర్ల,ఆత్మకూరు చేరుకున్న సందర్భంగా చాకలి ఐలమ్మ 39 వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, గత పద్దేనిమిదెండ్లుగా బునాదిగాని కాల్వ పూర్తి చేస్తామని, హామీలు ఇచ్చి, గెలచిన ఎమ్మెల్యే లు పూర్తి చేయడంలో పూర్తిగా విఫలమైనారని విమర్శించ్చారు. నిధులు కేటాంచకుండా, సమీక్షా సమావేశాలతో, సమస్య పరిష్కారం కాదని నిధులు కేటాయించి, స్థానిక ఎమ్మెల్యే ఎప్పటికి పూర్తి చేస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన గడువు లోపు పూర్తి చేయక పోతే, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహా, కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, దాసరి పాండు, జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి, మండల కార్యదర్శి వేముల బిక్షం,గుండు వెంకటనర్సు, రైతు సంఘం నాయకులు పైళ్ల యాదిరెడ్డి, టౌన్ కార్యదర్శి రాచమల్ల సత్తయ్య ,రచ్చ గోవర్ధన్, తుమ్మల సత్య నారాయణ రెడ్డి, వి.గోపాల్ రెడ్డి, గునవైన స్వామి, బాషా బోయిన రాములు,, ట్. యాదయ్య వలిగొండ, భువనగిరి, గుండాల, అడ్డగూడూర్ మండలాల కార్యదర్శిలు, సిరిపాంగి స్వామి, దయ్యాల నర్సింహా, మద్దెపురం రాజు, బుర్ర అనిల్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లోవడియా రాజు, డివైఎఫ్ఐ నాయకులు గడ్డం వెంకటేష్, ప్రజా సంఘం జిల్లా కార్యదర్శి ముత్యాలు, వనం ఉపేందర్, మద్దెల రాజయ్య,దడిపల్లి ప్రభాకర్, మెతుకు అంజయ్య, తదితరులు పాల్గొన్నారు

# కల్లూరి హరికృష్ణ ఆధ్వర్యంలో గణేష్ మండపం వద్ద అన్నదాన కార్యక్రమం.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 10 :





మెదక్ జిల్లా. తూప్రాన్ పట్టణ కేంద్రంలో శ్రీ సూర్య చంద్ర ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనాథుని వద్ద జిల్లా ఎంపీపీల ఫోరం మాజీ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ తనయుడు కల్లూరి తనిష్ రావు జన్మదినం సందర్భంగా గణనాథుడికి ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమాన్ని కల్లూరి హరికృష్ణ వైభవపీతంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ సూర్య చంద్ర ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, హరికృష్ణ అభిమానులు, పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై అన్న ప్రసాదాన్ని స్వీకరించడం జరిగింది.

# మేడారం జాతర శాశ్వత అభివృద్ధి పనుల ప్రతి పాదనలను సిద్ధం చేయాలి ::

## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



ప్రజా గొంతుక న్యూస్, ములుగు స్టాప్ రిపోర్టర్: కె అనిల్ కుమార్.

ములుగు సెప్టెంబర్ 10: మేడారం జాతర శాశ్వత అభివృద్ధి పనుల ప్రతి పాదనలను సిద్ధం చేయాలని, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ తన ఛాంబర్ లో అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి , దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సునీత లతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ మాట్లాడుతూ మేడారం జాతర అభివృద్ధి పనుల ప్రతిపాదనలను త్వరితగతిన సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. భక్తుల కోసం ఏర్పాటు చేసే క్యూ లైన్ లలో త్రాగు నీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని , అదే విధంగా క్యూ లైన్ లో ఉండే భక్తులకు నిడ సౌకర్యం కూడా ఏర్పాటు చేయాలని, గద్దెల ప్రాంగణంలో నీరు నిల్వ ఉండకుండా, పారిశుద్ధ్య పనులు నిర్వహించాలని, ప్రభుత్వ సెలవులలో జాతరకు వచ్చే భక్తులకు అని సౌకర్యాలు కల్పించాలని అన్నారు. అధికారులు ప్రణాళిక బద్ధంగా సమయపాలన పాటిస్తూ పనులు పూర్తి చేయాలని సూచించారు. అనంతరం మేడారం పూజారులు జిల్లా కలెక్టర్ ను, అదనపు కలెక్టర్ లను శాలువా తో సత్కరించి అమ్మవార్ల బంగారం అందించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ కార్యనిర్వహణ అధికారి రాజేందర్ , తాడ్వాయి మండల తహసిల్దార్ రవీందర్ , మేడారం పూజరులు , తదితరులు పాల్గొన్నారు.

# నిర్దిష్ట గడువు లోగా సీఎంఆర్ రైస్ డెలివరీకి పక్కా పర్యవేక్షణ

అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి:





జిల్లాలో ఖరీఫ్ 2023-24, రబీ 2023-24 సీజన్ కు సంబంధించి పెండింగ్ సీఎంఆర్ రైస్ డెలివరీని నిర్దిష్ట గడువులోగా పూర్తి చేసేలా పక్కా పర్యవేక్షణ ఉండాలని అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సంభందిత అధికారులతో పెండింగ్ లో ఉన్న సి.ఎం.ఆర్. రైస్ డెలివరీపై సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ,, ఖరీఫ్ సీజన్ 2023-24, రబీ సీజన్ 2023-24 సంబంధించి బాకీ ఉన్న సిఎంఆర్ రైస్ డెలివరీ సెప్టెంబర్ లోగా పూర్తి చేయాలని అన్నారు. సి.ఎం.ఆర్. రైస్ డెలివరీ గడువు పెంపు ఉండదని, నిర్దేశిత సమయంలోగా మిల్లుల వారీగా తమకు కేటాయించిన లక్ష్యం పూర్తి చేయాలని అన్నారు. సీ.ఎం.ఆర్.రైస్ బాకీ ఉన్న రైస్ మిల్లర్లు సకాలంలో మిల్లింగ్ చేసి సిఎంఆర్ రైస్ అప్పగించకపోతే మిల్లర్లపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు. జిల్లాలోని పౌరసరఫరాల శాఖ అధికారులు, డిప్యూటీ తహసిల్దారులు, ప్రతిరోజు సీఎంఆర్ రైస్ డెలివరీ పక్కగా పర్యవేక్షించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని రేషన్ షాపులను రెగ్యులర్గా తనిఖీలు నిర్వహిస్తూ రేషన్ స్టాక్ వివరాలు పరిశీలించాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి, జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయునికి పూలమాలతో సత్కరించిన...

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :



సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా కేంద్ర విద్యాశాఖ విజ్ఞాన్ భవన్ డిల్లీలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలలో పెద్దపల్లి మండలానికి చెందిన జాతీయ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నిక కాబడిన టి.సంపత్ కుమార్ స్కూల్ అసిస్టెంట్ భౌతిక శాస్త్రం ను కలెక్టర్ చాంబర్లో కలెక్టర్ కోయ శ్రీహర్ష ఘనంగా మంగళవారం సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా విద్యాశాఖాధికారి డి.మాధవి, అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ డాక్టర్ పి ఎం షేక్,జిల్లా సైన్స్ అధికారి బి.రవినందన్ రావు,డి.సి.ఇ.బి సహాయ కార్యదర్శి ఎం.నరేష్,రాజ్ కుమార్ లు పాల్గొని అవార్డు పొందిన ఉపాధ్యాయున్ని అభినందించారు.

# గిరిజనులు అభివృద్ధి పథంలో నడవాలి

భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్
ప్రజా గొంతుక ప్రతినిధి /దుమ్ముగూడెం :



నిరుద్యోగులైన గిరిజన యువతి యువకులు, గిరిజన రైతులు సంక్షేమ పథకాల సద్వినియోగంతో మార్గదర్శకులుగా నిలవాలని భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. మంగళవారం ఎంఎస్ఎంఈ యూనిట్ ద్వారా దుమ్ముగూడెం మండలంలోని సమ్మక్క- సారక్క చిల్లి యూనిట్ నిర్మించుకుంటున్న స్థలాన్ని పరిశీలించారు. చిల్లి యూనిట్ ఏర్పాటుకు 40 లక్షల రూపాయలు యూనిట్ కాస్ట్ కాగా 24 లక్షల రూపాయలు సబ్సిడీ నాలుగు లక్షల రూపాయలు కంట్రీ భూషణ్ 11 లక్షల 79 వేలు బ్యాంకు రుణం మంజూరుతో ఈ యూనిట్ను ఏర్పాటు చేసుకున్నారని, అలాగే దుర్గ భవాని సెంట్రింగ్ యూనిట్ 25 లక్షలు కాస్ట్ కాగా 15 లక్షలు సబ్సిడీ, రూ. 2,50, 000/- కంట్రిబ్యూషన్, రూ. 7, 50, 000/- బ్యాంకు రుణం మంజూరు అయిందని, లచ్చిగూడెంలోని శ్రీ సీతారామ కాంక్రీట్ మిషన్ యూనిట్ కాస్ట్ 12 లక్షలు, రూ. 7, 20, 000/- కంట్రిబ్యూషన్, బ్యాంకు లోను రూ. 3, 60, 000/- మంజూర అయిందని, ఆర్లగూడెంలోని శ్రీరామ్ డైరీ యూనిట్ రూ. 10, 33, 000/- కాస్ట్ కాగా రూ. 1, 3000/- కంట్రిబ్యూషన్, 3 లక్షల పదివేలు బ్యాంకు లోను, రూ. 6, 20, 000/- సబ్సిడీ మంజూర అయిందని, అలాగే లక్ష్మీ నగరంలోని చిల్లి యూనిట్ 40 లక్షలు కాస్ట్ కాగా 24 లక్షలు సబ్సిడీ 12 లక్షలు బ్యాంకు రుణము 4 లక్షలు కాంట్రిబ్యూషన్తో నెలకొల్పుకున్నారని అన్నారు. ప్రస్తుతం ఈ యూనిట్ కొన్ని కారణాల వలన ఆగిపోవడం జరిగిందని, ఎంస్ఏంఇ పథకము ద్వారా రుణాలు మంజూరైన యూనిట్ దారులు పక్కా ప్రణాళికతో పరిశ్రమలు నడిపించి మార్కెట్ సౌకర్యం కల్పించుకొని మీ కుటుంబాలను పోషించుకోవడమే కాక పదిమంది కుటుంబాలకు జీవనోపాధి కల్పించాలని, పక్కనే చతిస్గడ్ రాష్ట్రం లోని గ్రామాలు అందుబాటులో ఉన్నందున మీరు తయారు చేస్తున్న వస్తువులను మార్కెటింగ్ చేసుకునే విధంగా వెసులుబాటు కల్పించుకోని తక్కువ పెట్టుబడి తో అధిక లాభాలు పొందాలని అన్నారు. ఆర్లగూడెంలోని డైరీ ఫార్మ్ పెట్టుకుంటున్న రైతుకు పశువుల ద్వారా వచ్చే మూత్రమును నిలువ చేసుకొని సేంద్రియ ఎరువు తయారు చేసుకోవచ్చు అని దాని ద్వారా పంటలు పండిస్తే ఎటువంటి రోగాలు దరిచేరవని అన్నారు. రైతు తన పొలంలో డ్రాగన్'కి సంబంధించిన పండ్లతోటను స్వయంగా మోటార్ సైకిల్ పై వెళ్లి పరిశీలించి డ్రాగన్ తోటతో పాటు సీజనల్'కు సంబంధించిన పండ్లతోటలు, మునగ చెట్లు పెంపకం చేసుకొని జీవనోపాధి పొందాలని రైతుకు సూచించారు. అనంతరం చిన్ననల్లబల్లిలోని అంగన్వాడి సెంటర్, ఆర్లగూడెంలోని జిపిఎస్ పాఠశాలను తనిఖీ చేసి చిన్నారులకు తప్పనిసరిగా న్యూట్రిషన్ ఫుడ్ అందించాలని రికార్డులు సక్రమంగా నిర్వహించాలన్నారు. అలాగే జిపిఎస్ పాఠశాలలోని నాలుగో తరగతి పిల్లల చేత గుణకారాలు బాగాహారాలు బోర్డు పైన రాయించి సంతృప్తి వ్యక్తం చేస్తూ పాఠశాల చుట్టూ పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం హేమంత్ని, జేడీఎం హరికృష్ణ, డిఈ హరీష్, ఏఈ వెంకటేశ్వర్లు, రామ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ స్టేడియంలో అథ్లెటిక్స్ పోటీలు.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 10 :



మెదక్ ఇంద్ర గాంధీ స్టేడియంలో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ గురుకుల ప్రిన్సిపాల్ సువర్ణలత అథ్లెటిక్స్ పోటీలను ప్రారంభించారు. జిల్లా నలుమూలల నుంచి 400 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన 30 మంది క్రీడాకారులను ఈనెల 19,20వ తేదీలల్లో రంగారెడ్డి జిల్లాలోని ఉస్మానియా యూనివర్సిటీ స్టేడియంలో మెదక్ జిల్లా నుంచి పాల్గొంటారని మెదక్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి మధుసూదన్ తెలిపారు.

# భారీ వర్షాలకు నేల కూలిన ఇల్లు బాధితులను పరామర్శించిన, ములుగు బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, మాజీ జెడ్పి చైర్మన్ బడే నాగజ్యోతి

ప్రజా గొంతుక న్యూస్, ములుగు స్టాప్ రిపోర్టర్, కె అనిల్ కుమార్.



ములుగు సెప్టెంబర్ 10:ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా తాడ్వాయి మండలం, కాటాపూర్ గ్రామానికి చెందిన షేక్ అక్బర్ పెంకుటిల్లు పూర్తిగా నెలమట్టం అవడంతో నిలువ నీడలేని పరిస్థితుల్లో ఉన్నారు. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న ములుగు నియోజకవర్గం ఇంచార్జ్ , మాజీ జడ్పీ ఛైర్పర్సన్ బడే నాగజ్యోతి బాధిత కుటుంబం వద్దకు వెళ్లి, ఆ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించి, బాధితులకు భరోసా ఇచ్చారు. అదే విధంగా కాటాపూర్ గ్రామంలో ఇటీవల మరణించిన గుండు సీతమ్మ కుటుంబాన్ని పరామర్శించి, వారికి కూడా ఆర్థిక సహాయం అందించి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నిరుపేదా కుటుంబం ఇల్లు కూలి పోవడంతో ఉండడానికి గూడు లేక నిరశ్రాయులు అయ్యారని, ప్రభుత్వం వెంటనే స్పందించి వారికీ తక్షణ సహాయం అందించాలని బిఆర్ఎస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాం అన్నారు ప్రభుత్వం ఎలక్షన్ లో మాట ఇచ్చినట్టుగా వెంటనే ఇందిరమ్మ ఇల్లు కేటాయించి 5లక్షల రూ. లు అందించి బాధితులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో పిఎసిఎస్ వైస్ చైర్మన్ ఇందారపు లాలయ్య, మాజీ మండల అధ్యక్షులు నూశెట్టి రమేష్, మాజీ జడ్పీటీసీ రామ సహాయం శ్రీనివాస్ రెడ్డి, మండల బీసీ సెల్ అధ్యక్షులు గండు బిక్షపతి, గ్రామాకమిటి అధ్యక్షులు రంగు సత్య నారాయణ, సీనియర్ నాయకులు ఎట్టి జగదీష్ మండలం యూత్ అధ్యక్షులు కోట సురేష్ సీనియర్ నాయకులు లచ్చినర్సు ముత్తి రామారావు, మాజీ సర్పంచ్ వట్టం సావిత్రి బాలరాజు, ఎలాబోయిన నాగేశ్వర్రావు, బందెల సారయ్య, అట్టం ముత్తయ్య,లంజపెల్లి వెంకటేష్, అర్రెమ్ కృష్ణ, పాయం సమ్మయ్య, ఈర్ప విజయ, బైరి శ్రీలక్ష్మి, మర్రి మానస, మర్రి సడవలి సాయిరి దేవి సాయనపెల్లి బాబు, బొబ్బిలి లక్ష్మి, సోషల్ మీడియా ఇంచార్జ్ బందెల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# డ్రైవింగ్ చేసేటప్పుడు జాగ్రత్త వహించండి...ఆటో డ్రైవర్లకు అవగాహన...

పోత్కపల్లి ఎస్సై అశోక్ రెడ్డి
ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి:



ఓదెల మండలంలోని పోత్కపల్లి గ్రామంలో ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించినారు ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లతో పోత్కపల్లి ఎస్సై జి అశోక్ రెడ్డి మాట్లాడుతూ, ఆటోలకు సంబంధిత పేపర్స్ ఉండాలని ఆటోలకు బండి కాగితాలతో పాటు ఇన్సూరెన్స్ మొదలగు పేపర్లతో పాటు డ్రైవర్లకు డ్రైవింగ్ లైసెన్సు ఇన్సూరెన్స్ ఉండాలని ఆటోలకు సీరియల్ నెంబర్లు ఉండాలని అదేవిధంగా కుటుంబ సభ్యులకు కూడా ఇన్సూరెన్స్ చేయించుకోవాలని డ్రైవింగ్ చేసేటప్పుడు రోడ్డు టర్నింగ్ వద్ద వేగంగా పోవడం వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని డ్రైవర్లు డ్రైవింగ్ చేసేటప్పుడు జాగ్రత్త వహించాలని డ్రైవర్లకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ఎస్సై అశోక్ రెడ్డి తో పాటు ఏఎస్ఐ ఎస్. సుధాకర్ మరియు ఆటో డ్రైవర్స్. తదితరులు పాల్గొన్నారు.

# విఘ్నాలు తొలగించే సిద్ధి వినాయకుడు



ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూర్ ( ఎం)

ఆత్మకూరు మండల కేంద్రంలో ఈరోజు రాంనగర్ కాలనీ మహిళలు భక్తిశ్రద్ధలతో వినాయకునికి పూజలు నిర్వహించారు పంటలు బాగా పండి ప్రజలంతా మంచిగా ఉండాలని మొక్కుకున్నారు ఈ కార్యక్రమంలో సోలిపురం అరుణ ,పూజ ,జ్యోతి, సంగీత, లావణ్య పావని ,రజిత, వాణి, ధనమ్మ, విజయ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# సికేఎం గవర్నమెంట్ కళాశాలలో ఎన్సిసి విద్యార్థుల ఎంపిక.

**ప్రజా గొంతుక. వరంగల్ జిల్లా :-**



సికేఎం గవర్నమెంట్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు పదవ బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కర్నాల్ రామదురై ఆదేశాల మేరకు ఎన్సిసి ప్రవేశాల ఎంపిక నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి. శశిధర్ రావు హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్సిసి లో సీటు సంపాదించడం ద్వారా ముఖ్యంగా మానసిక దృఢత్వం, శారీరక దృఢత్వం మెరుగుపడి చదువు మీద ధ్యాస పెరుగుతుందని అలాగే బి, సి సర్టిఫికెట్ ఎన్సిసి ద్వారా పొందడం వలన మీరు పోలీస్ వ్యవస్థకు సంబంధించిన బిఎస్ఎఫ్, సిఆర్పిఎఫ్, సిఐఎస్ఎఫ్, ఏఆర్, ఎన్ఎస్జి, ఎస్ఎస్బి వివిధ కాంపిటీటివ్ ఎగ్జామ్స్ లో ప్రత్యేక రిజర్వేషన్లు ఉంటాయని ఆర్మీలో అయితే రాత పరీక్ష లేకుండానే ఉద్యోగాలు పొందవచ్చని కావున మీ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని కళాశాలకు విధిగా వచ్చి ఎన్సిసి లో జరిగే కార్యక్రమాలకు హాజరు కావాలని విద్యార్థులకు తెలియజేసారు. ఈ ఎన్సిసి ఎంపిక ప్రక్రియలో 100 మంది విద్యార్థులు హాజరు కాగా అందులో 42 మందిని సెలెక్ట్ చేయడం జరిగింది. వీరికి రన్నింగ్ , ఫిజికల్ టెస్ట్, రాత పరీక్ష ద్వారా స్క్రీనింగ్ చేసి ఎంపిక చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ధర్మారెడ్డి, లైబ్రరీ అనిల్, కెప్టెన్ డాక్టర్ పి.సతీష్ కుమార్, సూపరిండెంట్ శ్రీనివాస్, పదవ బెటాలియన్ బిహెచ్ఎం ప్రదీప్ మానే, హవల్దార్ భాష, హవల్దార్ డీజీ కుమార్, సీనియర్ క్యాడేట్స్ సూర్య, ఉదయ్, నిహిత్, సాయి, భాను తదితరులు పాల్గొన్నారు.



# ఏసిపి నేతృత్వంలో ఆకస్మిక కార్డన్ సెర్చ్

**ప్రజా గొంతుక న్యూస్// నర్మేట్ట :**

మంగళవారం రోజున నర్మెట పోలీస్ పోలీస్ ఆధ్వర్యంలో మండలంలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. నర్మేట్ట,బచ్చన్నపేట, తరిగొప్పుల మండలాల సీఐ సాయి రమణ,జనగామ ఏసీపీ పార్థసారథి నేతృత్వంలో కార్డన్ సెర్చ్ నిర్వహించగా 6400 రూపాయలు విలువచేసే మధ్యాన్ని, 6800 విలువ గల గుట్కా పాన్ పరక్, 21 ద్విచక్ర వాహనాలు, 2 ఆటోలను పట్టుకున్నారు. ముగ్గురి పై కేసు నమోదు చేసారని ఎస్సై నాగేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ యువత మద్యానికి, గంజాయికి బానిస కాకూడదని, గ్రామాలల్లో ఎవరైనా అనుమాస్పదంగా కనపడితే పోలీస్ లకు సమాచారం అందించి సహకరించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై లు ఏ శ్వేత, డి నరేష్, కే సతీష్, ఎం శ్వేత, భరత్ మండల పోలీస్ లు సిబ్బంది పాల్గొన్నారు.



# పిసిసి అధ్యక్షుడిని కలిసిన నాగపురి

**ప్రజా గొంతుక/హైదరాబాద్/ బచ్చన్నపేట**



తెలంగాణ నూతన పీసీసీ అధ్యక్షుడిగా నియమితులైన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని మర్యాద పూర్వకముగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే ఎమ్మెల్సీ నాగపురి రాజలింగం గౌడ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నాగపురి కిరణ్ కుమార్ గౌడ్. ఈ సందర్భముగా వారిని నాగపురి కిరణ్ కుమార్ గతములో కోరిన విధముగా కొమురవెల్లి మల్లికార్జున స్వామి దర్శనానికి ఆహ్వానించగా, స్వామి ఆశీస్సులతో పీసీసీ వచ్చినందున త్వరలో తప్పక దర్శించుకుంటానని హామీ ఇచ్చారు.

# విస్నూర్ దొర గుండెల్లో దడ పుట్టించిన వీరవనిత ఐలమ్మ

**ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం**

మంగళవారం రోజున స్థానిక బచ్చన్నపేట సిపిఎం కార్యాలయం ముందు వీరనారి చాకలి ఐలమ్మ 39 వర్ధంతి సందర్భంగా చిట్యాల ఐలమ్మ చిత్రపటానికి సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పు కనిక వీరవనిత చాకలి ఐలమ్మ అని అన్నారు ఆనాడే తన హక్కుల సాధన కోసం న్యాయస్థానాల్లో చట్టపరమైన పోరాటం చేసిన ప్రజాసామిక వాది మహిళలకే కాదు సబ్బండ వర్గాల ఆత్మగౌరవ ప్రతీక చిట్యాల ఐలమ్మ నేటి మహిళా మణులు ఐలమ్మ ధైర్యం ధీరత్వాన్ని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలి అని అన్నారు

